నవతెలంగాణ 9వ వార్షికోత్సవం
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సూర్యాపేట జిల్లా
సమగ్ర తెలుగు దినపత్రిక
ADVT Feature
పేజీలు : 8 | శనివారం 24, ఆగష్టు 2024 | ప్రత్యేక అనుబంధం

- విశ్వసనీయత, నిబద్ధతతో కూడిన జర్నలిజం
- ప్రజలతో ఉన్న అనుబంధం
- సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర

నవతెలంగాణ ... ప్రజల గుండెకు ప్రతిధ్వని





నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజా సమస్యలపై ప్రజల గుండెకు ప్రతిధ్వనిగా ప్రతి అక్షరంలో నిబద్ధత పాటిస్తూ నవతెలంగాణ దిన పత్రిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ యాత్రను కొనసాగిస్తోంది.ఇందులో భాగంగా తెలంగాణ ఉద్యమం నుంచి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వరకూ ఎంతో మంది పోరాట యోధుల త్యాగాలు, కృషి ఫలితంగా ఈ కొత్త రాష్ట్రం సాధ్యమైంది. ఈ క్రమంలో సమాజంలో అవగాహన కలిగించడం, ప్రజల కష్టసుఖాలు తెలియజేయడం, వారికి మనుగడ కల్పించడం అనే లక్ష్యంతోనే నవ తెలంగాణ దిన పత్రిక 2015లో ప్రారంభమైంది.ఆరోజు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా హైదరాబాద్ లో పత్రిక ఆవిష్కృతమైంది. అదే రోజున ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేటలో ఆనాటి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆవిర్భావ పత్రికను ప్రాంభించారు.ఇక ఆనాటి నుండి నేటి వరకు కూడా నవ తెలంగాణ దిన పత్రిక ఒక ప్రజా వేదికగా మారింది. ప్రజా సమస్యలను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లడం, సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం అవ్వడం పత్రిక ప్రధాన ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పల్లె ప్రాంతాల్లోనూ జనాభాలో అవగాహన పెంచుతూ ప్రజల మనసు గెలుచుకుంది.ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా పత్రికల పాత్ర ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అదే విధంగా నవ తెలంగాణ తన పాత్రను నిబద్ధతతో నిర్వహించింది. ఈ పత్రిక ద్వారా రాజకీయ, సామాజిక, ఆర్థిక అంశాలపై వాస్తవాలను ప్రజలకు తెలియజేసింది.

విజ్ఞానం, మార్గదర్శకత్వం....

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మీడియా సంస్థల బాధ్యతలు మరింతగా పెరిగాయి. కొత్త రాష్ట్రం అవతరణతో పాటు ప్రజల ఆకాంక్షలు, అభిరుచులు, ఆశలు కూడా మారాయి. ఈ మార్పులకు ప్రతినిధిగా నిలబడిన పత్రికలలో "నవ తెలంగాణ" ఒకటి. పత్రిక తన అస్తిత్వం కోసం చేసిన ప్రయత్నాలు, ప్రజల సమస్యలు, సమాజంలో జరుగుతున్న మార్పుల గురించి విస్తృతంగా కథనాలను ప్రచురిస్తూ వస్తుంది. ఇందులో రాజకీయ విశ్లేషణలు, సామాజిక అంశాలు, విద్య, ఉద్యోగాలు, రైతుల సమస్యలు వంటి విభిన్న అంశాలను కవర్ చేస్తూ ముందుకు సాగుతోంది.

తాజా మార్గదర్శనం...

నేటి సమాజంలో మీడియా పాత్ర మార్పులకు దోహదం చేస్తుంది. సమాచార సాంకేతికత అభివృద్ధితో, సత్వర సమాచార ప్రసారం, తక్షణ స్పందన వల్ల పత్రికలు తమ పాత్రను మరింత విస్తృతంగా నిర్వర్తించవలసిన అవసరం ఏర్పడింది. ఈ దిశగా నవ తెలంగాణ పత్రిక తన కృషిని కొనసాగిస్తుంది.

ప్రజల గొంతుక, సమాజ మార్గదర్శి....

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత స్థానిక సమస్యలపై మరింత దృష్టి సారిస్తూ, ప్రజల

మిగతా 8లో





పర్యాటక కొండ... ఉండ్రుగొండ

అబ్బురపరిచే పురాతన కట్టడాలు
ఆధ్యాత్మిక నిలయం ఉండ్రుగొండ ఆలయం
గుట్టలపై పొడవైన కోట గోడలు, చారిత్రక ఆనవాళ్లు, అద్భుత కట్టడాలు
ఫొటో షుటట్‌లు, షార్ట్ ఫిల్మ్‌లు, ప్రీ వెడ్డింగ్ వీడియోల చిత్రీకరణ

ఎటుచూసినా కొండలు.. అల్లుకున్న పచ్చదనం

ఎత్తైన నల్లని కొండలు.. విస్తారంగా పరుచుకున్న పచ్చని దట్టమైన అడవి, బలిష్టమైన దుర్గా ప్రాకారాలు, ఈత కొలనులు.. చారిత్రక కట్టడాలు, పొడవైన కోట గోడలు, రమణీయ వాతావరణంతో ఉండ్రుగొండ గుట్టలు కనువిందు చేస్తున్నాయి. గిరి దుర్గంలో కొలువై ఉన్న లక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఆధ్యాత్మిక నిలయంగా పేరొందింది. స్వామివారిని దర్శించుకున్నవారు ప్రకృతి అందాలను తిలకించకుండా ఇక్కడి నుంచి వెళ్లరు. ప్రకృతి అందాలను తిలకించేందుకు కుటుంబ సభ్యులతో కలిసి, యువకులు, ప్రకృతి ప్రేమికులు, పర్యాటకులు అధికంగా వస్తుంటారు. ఇక్కడ తరచూ ఫొటో షూట్‌లు, షార్ట్‌ఫిల్మ్‌ల చిత్రీకరణ జరుగుతుంటాయి.

ఉండ్రుగొండ గిరిదుర్గం చరిత్ర..

ఉండ్రుగొండ గిరి దుర్గం సుమారు 6వేల ఏండ్ల పురాతనమైందని పురావస్తు శాఖ ధ్రువీకరించింది. ఆరో శతాబ్దంలో చాణిక్యులు, 8, 9వ శతాబ్దంలో కళ్యాణ చాణిక్యులు, విష్ణు కుండీనులు, 400ఏండ్ల తర్వాత రేచర్ల పద్మ నాయకులు, రెడ్డి నాయకులు ఉండ్రుగొండను కేంద్రంగా చేసుకుని పరిపాలన సాగించినట్లు చరిత్ర చెబుతుంది. కాకతీయుల కాలంలో రాణి రుద్రమదేవి, శ్రీకృష్ణ దేవరాయలు, కుతుబ్ షాహీ, అసబ్ షాహీ (గోల్కొండ నవాబులు) ఈ ప్రాంతాన్ని సామంత రాజుల సహాయంతో ఏలినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. (బ్రిటీష్ ఆర్కియాలజిస్ట్ రాబర్ట్ స్టీవెల్ 1882 వాల్యూ నెంబర్ -1, పేజీ 46లో ఉండ్రుగొండ గురించి రాసినట్టు ఇండోలాజికల్ బుక్ హౌజ్ ఢిల్లీ వారి ప్రచురణలో పేర్కొనబడింది). ఉండ్రుగొండ గిరి దుర్గం ఎనిమిది కొండలు కలుపుతూ ఉంటుంది.

15 అడుగుల ఎత్తయిన రాతి ప్రాకారము, 10 అడుగుల వెడల్పు, రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం సుమారు 14 కిలోమీటర్ల పొడవైన కోట గోడ, 14 వందల ఎకరాల విస్తీర్ణం ఉండడం గమనార్హం. కోట గోడకు 18 దర్వాజలు వివిధ రూపాల్లో వివిధ అవసరాలకు నిర్మింపబడి ఉన్నాయి. శిలా శాసనాలు, రాగి పలకలపై ఉన్న శాసనాలు, తాంత్రిక ముగ్గులు, వివిధ దేవతా ప్రతి రూపాలు, రేఖా చిత్రాలు నాటి కాలమానాన్ని కొంతవరకు దార్శనికం చేస్తాయి. ఇక్కడ కనిపించే రాక్షస గూళ్లు ఆదిమ జాతి మానవుడి మనుగడను సూచిస్తాయి. ఈక్షాకులు క్రీస్తు పూర్వం 1వ శతాబ్దం నుంచి క్రీస్తు శకం రెండో శతాబ్దం వరకు పాలించినట్లుగా ఇప్పుడున్న గంగ మల్లికార్జునస్వామి దేవాలయంపై ఉన్న తాంత్రిక ముగ్గులు, క్రీస్తు శకం ప్రారంభంలో ఉన్న కాలయ వనుల కాలంనాటి గుర్తులు, రుషుల మఠాలు దర్శనమిస్తున్నాయి. విష్ణు కుండీనుల పాలనకు గుర్తుగా ఉన్న వివిధ వైష్ణవ ఆలయాలు, మండపాలు శిథిలమై ఉన్నాయి. అష్టదిక్కుల్లో ఎనిమిది కాలభైరవ ప్రతిమలు, కోట చుట్టూ ఆంజనేయస్వామి విగ్రహాలు ఉన్నాయి.



సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఉండ్రుగొండ గుట్టల్లో ఉన్న లక్ష్మీనర్సింహస్వామి ఆలయం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. ఈ ఆలయం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65పై సూర్యాపేట జిల్లా కేంద్రానికి 12కిలోమీటర్ల దూరంలో ఉన్నది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇక్కడ ఫొటో షుటట్‌లు, షార్ట్ ఫిల్మ్‌లు, ప్రీ వెడ్డింగ్ షుటింగ్‌లు నిత్యం జరుగుతున్నాయి.

అలరిస్తున్న హ్యాంగింగ్ స్టోన్స్

లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి ఆనుకొని తూర్పు గుట్టకు ఆలయం పైన ఉన్న హ్యాంగింగ్ స్టోన్స్ (వేలాడుతున్న రాళ్లు) అత్యంత అద్భుత దృష్యాల్లో ఒకటిగా చెప్పొచ్చు. స్వామివారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తుడూ వీటిని చూస్తూ అలా ఉండి పోతుంటారు. వాటిని చూస్తుంటే మీద వడుతాయేంవెూనన్న సందేహం కలుగుతుంది. నిటారుగా ఉన్న కొండకు రాళ్లను ప్రత్యేకంగా అతికించినట్టుగా వేలాడుతూ ఉండడం మరో ప్రత్యేకత.

షార్ట్ ఫిల్మ్‌లు, ప్రీ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ షూటింగ్

ఎంతో ప్రసిద్ధి చెందిన ఉండ్రుగొండ గుట్టల్లో షార్ట్ ఫిల్మ్, ప్రీ వెడ్డింగ్, ఫొటో షుటింగ్ కోసం జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి నిత్యం ఇక్కడకు వస్తుంటారు. అక్కడున్న ప్రతి లోకేషన్ అద్భుతంగా ఉండటమే కాకుండా షుటింగ్‌లకు అనుకూలంగా ఉండటంతో యువకులు అధికంగా వస్తున్నారు. ఈ గుట్టను ఒక్కసారి సందర్శిస్తే మరోసారి స్నేహితులతో లేదా కుటుంబ సభ్యులతో సందర్శించాలనుకుంటారు.

అద్భుతంగా రాతి మంటపం

కోట పైభాగంలో వంపు ప్రదేశంలో నిర్మితమైన రాతి మంటపాన్ని అత్యంత అద్భుతంగా నిర్మించారు. మంటప నిర్మాణంలో ఉపయోగించిన స్తంభాలు అతికించడానికి ఎటువంటి మిశ్రమం వాడకుండా ఏక స్తంభంపై మరో స్తంభం నిలబెట్టిన విధానం అబ్బురపరుస్తుంది. ఎత్తయిన కొండల మీద శిలలను తొలిచి అందమైన రాతి శిల్పాలుగా మలుచడానికి వారు పడిన శ్రమ మంత్ర ముగ్ధుల్ని చేస్తుంది.

గుట్ట చుట్టూ అనేక శిల్పాకృతులు

ఆలయం ముందున్న కోనేరులో గజేంద్ర మోక్షం తలపించు కరి-మకరుల ఆకృతులు, ఆలయం వెనుక భాగాన ఆదిశేష అవతారం, కోనేరు ఒడ్డున కూర్మావతారం, ఆలయానికి వచ్చే దారిలో ఎస్సారెస్పీ కాల్వ (జాతీయ రహదారి 65) దగ్గర నుంచి చూస్తే హిరణ్యకశపుని సంహారం తర్వాత విశ్రాంతి తీసుకుంటున్నట్టుగా ఉన్న శయన నరసింహస్వామి, సహజ శిల్పాకృతులు ఉన్నాయి. గుహలు, ఆంజనేయస్వామి, కాలభైరవ విగ్రహాలు, కోట గోడలు, గుట్ట పైనుంచి దేవాలయం వెనుక భాగం ఆనుకొని ఉన్న గుట్ట మీద వేలాడుతున్నట్టుగా ఉండే గుండ్లు (హ్యాంగింగ్ స్టోన్స్), చారిత్రక శిథిలాలు ఉన్నాయి. మంత్రి బావి, చాకలిదాని పడిగ, సింగరేణి కుంట, కోనేర్లు ఇప్పటికీ నీటితో కళకళ లాడుతున్నాయి. బోగందాని గద్దె, పందెం బావి, కేపిరాయిని కుంట, నాయినివారి బావి, ఏనుగుల దర్వాజ, పీనుగుల దర్వాజ, నాగులపహాడ్ దర్వాజ, మల్లయ్యస్వామి గుడి, రుషుల మఠం, పహారా, గోపాలస్వామి గుడి, గుట్ట చుట్టూ 18 ఆంజనేయస్వామి విగ్రహాలు రామాలయ స్థలం, శంఖం, చక్రం, మూల దర్వాజ, జాలు దర్వాజలు ఉన్నాయి. భారతదేశంలో ఏ గుట్టపైనా లేని విధంగా ఇక్కడ గుట్టపైన నీరు నిల్వ ఉండడం ఉండ్రుగొండకున్న ప్రత్యేకత. ఎన్నో విశిష్టతలు కలిగిన ఈ గుట్ట 2002లో వెలుగులోకి వచ్చింది.

ఉమ్మడి రాష్ట్రంలో 2002 సంవత్సరంలోనే ఇది వెలుగులోకి వచ్చినప్పటికీ అప్పటి పాలకులు పట్టించుకోకపోవడంతో ఏ మాత్రమూ అభివృద్ధి జరుగలేదు. స్వరాష్ట్రంలో ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు నిర్వహించడంతోపాటు నిత్య పూజలు జరుగుతున్నాయి. ఆలయం వద్దకు వెళ్లేందుకు ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తయింది. భక్తుల కోసం ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. ఆలయం వద్ద మినీ ఫంక్షన్ హాల్, ఆలయం ఎదుట ఉన్న కోనేరుకు మెట్లు ఏర్పాటు చేశారు.

నాటి ప్రాభవం.. అతిపెద్ద బౌద్ధక్షేత్రం 'ఫణిగిరి'



అతిపెద్ద బౌద్ధక్షేత్రంగా ప్రసిద్ధి

అతి పెద్ద బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లిన ప్రాంతం 400 బౌద్ధగదులు, 40 ధాన్యమందిరాలు మహాస్థూపం, చైత్య గృహాలు, ఉద్దేశిక స్థూపాలు, విహారాలు, శిలామండపాలు, బుద్ధ పాదాలు, ప్రతిమలు, బౌద్ధ చిహ్నాలు, జాతక కలలు, సిద్ధార్థ గౌతముడి జీవిత ఘట్టాలు, అపురూప శిల్పాలు, శాతవాహన, ఇక్ష్వాకుల మహావతరణ నాణేలు, మట్టి సున్నపు బొమ్మలు ఇలా ఎన్నో.. ఇక్కడ బయట పడ్డాయి.

చరిత్రను తెలిపే ఆధారాలు..

శ్రీపర్వత విజయపురి (నాగార్జునకొండ) నుంచి పరిపాలించిన ఇక్ష్వాకరాజు ఎహుబలశాంతమూ%యి%లిని 18 సంవత్సరాల పాలనాకాలానికి సంబంధించిన శాసనం దొరకడం ఇక్కడి ప్రత్యేకత. ఆ రాజు 11సంవత్సరాలు మాత్రమే పాలించిన ఆధారాలు ఇప్పటి వరకు దొరకగా 18 సంవత్సరాలు పాలించాడని తెలిపే శాసనం ఇక్కడ లభించింది. ఇదే శాసనంలో శ్రీకృష్ణుని ప్రస్తావన కూడ ఉంది. ఇలా శ్రీకృష్ణుణ్ణి పేర్కొన్న తొలిశాసనం దొరకడం ఇక్కడి మరో ప్రత్యేకత. ఫణిగిరిలో 2001 నుంచి 2007 వరకు వరకు 42 శాసనాలు, క్రీ.పూ 5 వ శతాబ్దికి చెందిన నాణేలు దొరికాయి. అంతే కాకుండా 400 బౌద్ధ గదులు, 40 ధ్యానమందిరాలు వెలుగుచూశాయి. శాతవాహనుల కన్నా బౌద్ధమతం ముందే ఇక్కడ ప్రవేశించిందనడానికి ఎన్నో ఆధారాలు లభించాయి. 1944లో నిజాం ప్రభుత్వం ఈ బౌద్ధ క్షేత్రాన్ని గుర్తించగా, ఇప్పటి వరకు బయటపడిన బౌద్ధ క్షేత్రాలలో ఫణిగిరి అతిపెద్దదని నాటి ప్రభుత్వం ప్రకటించింది అప్పటి నుంచి ఇప్పటి వరకుఅతిపెద్దదని నాటి ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు రకరకాల ఆధారాలు లభిస్తూనే ఉన్నాయి. గతవైభవాన్ని తెలిపే అద్భుతమైన శిల్పకళ నాటి సంస్కృతిని నేటికీ కళ్లకు కడుతూనే ఉంది.

తవ్వకాలలో బంగారునాణెం

సాధారణంగా బౌద్ధరామాల్లో బంగారానికి సంబంధించిన వస్తువులు లభించవు. కాని ఇక్కడ 7వ రోమన్ చక్రవర్తి నెర్వ (క్రీ.శ. 96- 98) విడుదల చేసిన 7.3 గ్రాముల బరువుగల బంగారునాణెం బయటపడింది. అంటే ఇక్కడ నుంచి బౌద్ధులు రోమ్కు వ్యాపారలావాదేవీలు జరిపారనేది తెలుస్తోంది. తవ్వకాలలో బంగారునాణెం సాధారణంగా బౌద్ధరామాల్లో బంగారానికి సంబంధించిన వస్తువులు లభించవు. కాని ఇక్కడ 7వ రోమన్ చక్రవర్తి నెర్వ (క్రీ.శ. 96- 98) విడుదల చేసిన 7.3 గ్రాముల బరువుగల బంగారునాణెం బయటపడింది. అంటే ఇక్కడ నుంచి బౌద్ధులు రోమ్కు వ్యాపారలావాదేవీలు జరిపారనేది తెలుస్తోంది.

కొండ పక్కనే చెరువు

ఫణిగిరి కొండపైన బౌద్ధారామం కింద కోదండరామ స్వామి అలయం పక్కనే పెద్ద చెరువు రాతిగుట్టల మధ్య ఉండడం గొప్ప వి విశేషం. నిజానికి ఇది మూడు చెరువుల కలయిక. ఒక చెరువు పై నుండి ఎస్సారెస్పి కాలువ వెలుతుండడంతో ప్రతి యేటా ఈ చెరువు నీటితో కళకళలాడుతుంది. ఈ చెరువును అభివృద్ధి చేస్తే పర్యాటకులు ఇందులో బోటింగ్ చేసే అవకాశం లభిస్తుంది. 2

పర్యాటక కేంద్రం

ఈ బౌద్ధారామాన్ని సందర్శించడానికి చైనా, భూపాల్, భూటాన్, శ్రీలంక, బ్రిటన్ తదితర దేశాలనుండి బుద్ధుని చరిత్ర పై పరిశోధనలు చేయడానికి వేలాదిమంది విద్యార్థులు, పరిశోధకులు, బౌద్ధ సన్యాసులు, పర్యాటకులు ఇక్కడ వస్తుంటారు.

రక్షణలేని సంపద

కొండ పై జరిగిన తవ్వకాలలో బయల్పడిన బౌద్ధ శిల్పాలు, సీసపు నాణేలు లాంటి ఎన్నో విలువైన వస్తుసంపదకు ప్రత్యేక మ్యూజియం లేకపోవడంతో వీటి కి రక్షణ లేకుండా పోయింది. ఇక్కడ దొరికిన విగ్రహాలను కొన్నింటిని పానగల్లు మ్యూజియంలో మరికొన్నింటిని హైదరాబాద్ లోని మ్యూజియంకు తరలించారు. మిగిలిన వాటిని గ్రామంలోని ఓ పాత భవనంలో వుంచారు. ఘనమైన చరిత్ర వున్నా అటు ఆర్కియాలజీ శాఖ కాని, ఇటు దేవదాయ శాఖ, పర్యాటక శాఖగాని పట్టించుకోకపోవడంతో భావితరాలకు నాటి సంస్కృతి అందకుండా శిథిలమైపోతున్నదని స్థానికులు ఆందోళన చెందుతున్నారుకొమ్మిడి సుధీర్రెడ్డి, సాక్షి, తిరుమలగిరి



ఇలా చేరుకోవచ్చు

హైదరాబాద్ నుంచి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫణిగిరికి రోడ్డుమార్గాన చేరుకోవచ్చు. సూర్యాపేట నుంచి 40 కిలోమీటర్ల దూరం, వరంగల్ నుంచి 82 కిలోమీటర్లు, నల్గొండ నుంచి 84 కిలోమీటర్లు దూరం ఉంది. సమీప రైల్వే స్టేషన్

అరవపల్లి

నల్గొండ జిల్లా తిరుమలగిరి మండలం అరవపల్లిలోని కోట లోపల 2001లో పురావస్తు శాఖ మరియు మ్యూజియం జరిపిన త్రవ్వకాల్లో ఇటుకలతో నిర్మించిన స్థూపం, చైత్యం మరియు విహారాల బయటపడ్డాయి. అవశేషాలు ఇటుకలు శాతవాహనుల కాలానికి చెందిన (క్రీ.శ. 1వ శతాబ్దం) ఈ బౌద్ధ ప్రదేశం ఫణిగిరి మరియు వర్ధమానకోటకు చాలా దగ్గరగా ఉంది (పాక్షికంగా త్రవ్వకాలు, తదుపరి త్రవ్వకాలలో ఉన్నాయి).

తుమ్మలగూడెం

19745 నల్గొండ జిల్లాలోని భోంగీర్-చిట్యాల్ రహదారిపై ఉన్న తుమ్మలగూడెం గ్రామం బౌద్ధ క్షేత్రం. తుమ్మలగూడెంను విష్ణుకుండినుల కాలంలో ఇంద్రపాలనగర అని కూడా పిలిచేవారని, అక్కడ నుండి గోవిందవర్మ-1 మరియు విక్రమేంద్రవర్మ-ఎఎ యొక్క ఫలక శాసనాలు కనుగొనబడ్డాయి. రెండు సెట్లు బౌద్ధమతానికి విస్తరించిన విష్ణుకుండింకింగ్ల ప్రోత్సాహం, విహారాల నిర్మాణం మరియు నిర్వహణ కోసం కొన్ని గ్రామాలను విరాళంగా ఇవ్వడం (త్రవ్వకాలు జరపడం) గురించి విలువైన అందిస్తాయి.

కాకతీయుల కళా సంపద పిల్లలమర్రి దేవాలయాలు

- చెక్కు చెదరని అందమైన రాతి శిల్పకళ
- 12వ శాతబ్దం నుంచి పూజలందుకుంటున్న దేవదేవుడు
- దేవాలయాలకు నానాటికీ పెరుగుతున్న భక్తుల రద్దీ



నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

కాకతీయుల కళా సంపదకు సజీవ సాక్ష్యంగా పిల్లలమర్రి దేవాలయాలు నిలిచాయి. అప్పటి రాజుల అభిరుచికి తగ్గట్టుగా నల్లని ఏకరాతి శిల్పాలతో ఎంతో శ్రమించి దేవాలయాలను నిర్మించారు. నాటి నుంచి నేటి వరకు భక్తుల కోరికలను తీరుస్తూ దేవాలయాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి. దేవాలయ నిర్మాణాల పురాణ గాథ.. పురాతనమైన పిల్లలమర్రి గ్రామంలో దేవాలయాల నిర్మాణానికి సంబంధించి ఒక కథ ప్రాచుర్యంలో ఉంది. 12వ శతాబ్దంలో కాకతీయుల రాజుల ఏలుబడిలో ఆమనగల్ ప్రాంతాన్ని బేతిరెడ్డి అనే సామంత రాజు పరిపాలన సాగిస్తుండేవారు. ఒక రోజు ఆ రాజు వేటకు వెళ్లి అడవిలో ఉన్న పెద్ద మర్రి వర వృక్షం కింద సేద తీరి ఉండగా చెట్టు మీద రెండు 'రామచిలుకలు కొద్ది సేపటిలో పెద్ద గాలి వాన వచ్చి మర్రి చెట్టు కూకటి వేళ్లతో కూలిపోవునని, చెట్టు కింద ఏడు కొప్పెర్ల నిధి దొరుకునని సంభాషించుకున్నాయి'. ఆ సంభాషన విని అర్థమైన ఎరుకలి వాడు పక్కున నవ్వాడు. ఇదంతా గమణిస్తున్న రాజు ఎరుకల వాడిని ఎందుకు నవ్వావని ప్రశ్నించగా చెప్పబోతున్న సందర్భంలో ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని చెప్పినట్టైతే తల పగిలి చస్తావని శపించి రామచిలుకలు ఎగిరి పోయాయి. రాజు ఎరుకల వాడిని గద్దించి చెప్పక పోతే తల తీస్తానని బెదిరించాడు. అప్పుడు ఆ ఎరుకలి వాడు చెప్పినా.. చెప్పక పోయినా.. చావు తప్పదని గ్రహించి రాజును తన పేరుమీద గ్రామాన్ని నిర్మించాలని కోరి ఆ పక్షుల సంభాషణను రాజుకు చెప్పాడు. వెంటనే ఎరుకలి వాడు పక్షులు శపించిన విధంగా తల పగిలి చనిపోయాడు. వెంటనే పరిస్థితిని అంచనా వేసి రాజు అక్కడ నుంచి విశ్రమించాడు. గాలి వానకు మర్రి చెట్టు కూలిపోయి ఏడు కొప్పెర్ల ధనం లభించడంతో దేవాలయాలు నిర్మించారనే కథ ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది. ఎరుకలి వాని పేరు మీద నిర్మించి ఎరుక వరం(యర్కారం) పిల్లలమర్రి గ్రామానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉంది.






దేవాలయాల నిర్మాణం..

రెండవ ప్రోలరాజు కాకతీయ రాజ్యమును క్రీస్తుశకం 0001 నుంచి క్రీస్తు శకం 1158 వరకు పాలించాడు. ఆయన దగ్గర కామిరెడ్డి సైన్యాధిపతిగా పనిచేసేవాడు. ఆయనకు కాట్రెడ్డి, బేతిరెడ్డి మరియు నామిరెడ్డి ముగ్గురు సంతానం. బేతిరెడ్డి కాకతీయ రుద్ర రాజుకు సమకాలికుడై అనేక యుద్ధాలలో విజయం చేకూర్చారని ప్రసిద్ధి. క్రీస్తు శకం 1195లో త్రికుటాలయం, క్రీస్తుశకం 1202లో శ్రీ పార్వతీమహదేవ నామేశ్వర స్వామి ఆలయాలను నామిరెడ్డి తల్లి,తండ్రి, తన పేరున మరియు క్రీస్తు శకం 1208లో బేతిరెడ్డి ఆయన భార్య ఎరకసానమ్మ పేరుమీద ఎరకేశ్వర ఆలయంను నిర్మించినట్లు శాసనాల ఆధారంగా తెలుస్తుంది.

కళా సంపదకు సజీవ సాక్ష్యం..

కాకతీయుల నాటి కళా సంపదకు పిల్లలమర్రి దేవాలయాలు సాక్ష్యంగా నిలిచాయి. దేవాలయాలు పైన గోపురాలు, నునుపటి నల్ల రాతితో కూడిన ముఖమండప స్థంబాల తో నిర్మించారు. దేవాలయాల నిర్మాణానికి 72 నియోఘాల వారితో నిర్మించినట్లు పురానకారులు చెప్తున్నారు. దేవాలయాల ద్వారములపై అందమైన నగీసి పనులు, లతలు, పుష్పములు, వివిధ భంగిమలలో నృత్యం చేయు కళాకారులు, గాయకులు, వాద్యకాంఢ్రు సూక్ష్మాతి సూక్ష్మ వివరాలతో చెక్కబడి ఉన్నాయి. దేవాలయం లోపల అందమైన బండలపై అద్దంలో నీ డ కనిపించే విధంగా చెక్కినట్లు చరిత్ర కారులు చెప్తున్నారు. ఆ తదనంతరం ఢిల్లీ సుల్తానుల పరిపాలనలో అప్పటి రాజు ఔరంగ జేబు హిందూ దేవాలయాలపై చేసిన దాడులలో దేవాలయ శిల్ప సౌందర్యం పాక్షికంగా దెబ్బతింది.

శివాలయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: శివాలయ కమిటీ చైర్మెన్ కోట్ల సైదులు

శివాలయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శివాలయ కమిటీ చైర్మెన్ కోట్ల సైదులు అన్నారు. కాకతీయుల నాటి కళా సంపదకు పిల్లలమర్రి దేవాలయాలు సాక్ష్యంగా నిలిచాయన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాకతీయుల నాటి దేవాలయాలైన పిల్లలమర్రి శివాలయాలకు చరిత్ర కలిగి ఉందన్నారు. భక్తుల రద్దీ నానాటికి పెరుగుతుందన్నారు. ప్రతి ఏటా మహాశివరాత్రిని పురస్కరించుకొని దేవాలయ కమిటీనీ ఏర్పాటు చేసుకుని, కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో విద్యుత్ దీప కాంతులతో దేవాలయాన్ని అందంగా ముస్తాబు చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక జరగబోయే ఉత్సవాలలో,భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్, పోలీస్ అధికారులు దేవాలయాల పరిసరాలను పరిశీలించి ఏర్పాట్లు సిద్ధం చేస్తామన్నారు.కాకతీయుల కాలం నాటి చరిత్ర కలిగిన శివాలయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కోరారు.

ప్రజా దినపత్రిక.. నవతెలంగాణ

ఇన్‌చార్జి తహసీల్దార్ లాలు నాయక్



నవతెలంగాణ-పెన్‌పహాడ్

నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలపై వార్తలు రాస్తున్న ప్రజా దినపత్రిక 'నవతెలంగాణ'కు తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు. నేటి వరకు ప్రజల పక్షాన తమ గొంతుకను ఎలా వినిపిస్తుందో రానున్న రోజుల్లో కూడా నూతన ఉత్తేజంతో ప్రజా సమస్యలపై వార్తలు, కథనాలతో ప్రజల గుండె చప్పుడు వినిపిస్తూ ముందుకు వెళ్లాలని మనసారా కోరుకుంటున్నాం.

పత్రికారంగంలో తనదైన ముద్ర

ఎంపీడీఓ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

పత్రికా రంగంలో తనదైన ముద్ర వేసుకుంటూ అనుదినం జనస్వరంతో ముందుకు వెళ్తున్న 'నవతెలంగాణ' దినపత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరుల బృందానికి, పాఠకులకు, ప్రకటన కర్తలకు తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు. వామపక్ష వాదంతో ముందుకు వెళ్తూ ప్రజల సమస్యలే ఎజెండాగా ముందుకు వెళు న్న నవతెలంగాణ రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సమస్యలకు గొంతుకవ్వాలి. అధికారులకు, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలి.

ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక

మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్



నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక నవ తెలంగాణ అనుదినం.. జనం స్వరం నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రిక నవతెలంగాణ అని బీఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి నాయకులు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశక్తి నుండి నవ తెలంగాణగా అవతరించి అనుదినం జనం స్వరంగా నిలుస్తూ నిజాన్ని నిర్భయంగా చాటి చెప్పే ప్రజల గొంతుక నవతెలంగాణ దినపత్రిక అన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ముందుకు సాగుతున్న పత్రిక నవతెలంగాణ అన్నారు. రాబోయే రోజుల్లో నవ తెలంగాణ దినపత్రిక అంచలంచలుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వార్షికోత్సవ సందర్భంగా తిరుమలగిరి మండల నవతెలంగాణ రిపోర్టర్ నెల్లుట్ల రాజుకు నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

శ్రామిక వర్గాన్ని చైతన్యవంతం చేసే పత్రిక

తహసీల్దార్ షేక్ జాన్ మహమ్మద్



నవతెలంగాణ-తిరుమలగిరి

నవతెలంగాణ దినపత్రిక ప్రధానంగా సమాజంలోని కార్మికులు, రైతులు, యువకులు, అట్టడుగు వర్గాల మహిళల గొంతుకగా పని చేస్తూ పాలకవర్గాల విధానాల మూలంగా ఉత్పన్నమవుతున్న సమస్యలను పసిగట్టి శ్రామిక ప్రజానీకానికి అందించి చైతన్య పరుస్తున్నది. కార్పొరేట్ అనుకూల విధానాలకు ప్రత్యామ్నాయంగా ప్రజల అనుకూల విధానాలను వార్తల రూపంలో ప్రచారంలో పెడుతుంది నవ తెలంగాణ. నవతెలంగాణ దినపత్రిక రాబోయే రోజుల్లో మరింత పదునుగా పని చేయాలని ఆకాంక్షిస్తు నవతెలంగాణ దినపత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

జన గొంతుక నవ తెలంగాణ



● మాజీ మంత్రి,ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్న జన గొంతుక నవతెలంగాణ దిన పత్రిక అని మాజీ మంత్రి , ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నవ తెలంగాణ దిన పత్రిక ఆవిర్భావించి తొమిదో సంవత్సరం అవుతున్న సందర్భంగా ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ అని పేర్కొన్నారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలన్నారు. ప్రధానంగా నవ తెలంగాణ దిన పత్రికను గత 9 ఏండ్ల కింద హైదరాబాద్‌లో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేయగా అదే సమయానికి సూర్యాపేటలోని ప్రెస్ క్లబ్ లో తన చేతుల మీదుగా అవిష్కరింప జేశారని గుర్తు చేశారు.దిన దినాభివృద్ధి చెందుతూ పత్రిక ప్రజల ఆదరాభిమానాలు పొందుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఏ పత్రిక తీయని విధంగా ప్రతి సంవత్సరం తన జన్మ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సంచిక వేయడం అభినందనీయమన్నారు. నీతి నిజాయితీకి మారుపేరుగా పత్రిక ముందుకు దూసుకు పోవడం హర్షణీయమని పేర్కొన్నారు. ఇదేవిధంగా ప్రజల అభిమానాన్ని పొందుతూ పత్రిక అభివృద్ధి లోకి రావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి ఉద్యోగులు, జర్నలిస్టులు, సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ




● మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ దినపత్రిక అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ కొనియాడారు. పత్రిక తొమ్మిదవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పత్రిక నిలవాలని, నిజాలను రాస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొనాలని ఆమె ఆకాక్షించారు. ఇప్పటికే పత్రిక ప్రజల ఆశల మేరకు ప్రతి రోజు నిజాలను అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పత్రిక పరంగా నిలదిస్తూ సమస్యల సాధనలో ముందజలో ఉందన్నారు. చైర్ పర్సన్ పదవి కాలంలో మంచి-చెడులను పత్రిక ద్వారా తన దృష్టికి తెస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయిందని కొనియాడారు. ప్రజల హృదయాలను, అభిమానాన్ని పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు.ఈ సందర్భంగా పత్రిక ఎడిటర్‌తో పాటు పత్రిక సిబ్బంది, రీపోర్టర్ల కు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి నవతెలంగాణ



● మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారానికి నవతెలంగాణ దిన పత్రిక వారధిగా తనవంతుగా కృషి చేస్తుందని మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ దినపత్రిక ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకొని 9వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని రుగ్మతలను పారద్రోలేందుకు దినపత్రిక కృషి చేయాలన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నిజాలను నిర్భయంగా రాస్తూ "ప్రజల గొంతుక"గా నిలవాలని స్పష్టం చేశారు. సమస్యలను వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషి, అభివృద్ధిని కూడా పత్రిక ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని కొనియాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని సాహసం చేసిందని పేర్కొన్నారు. పత్రిక పరంగా ప్రభుత్వానికి బాసటగా నిలవాలని కోరారు. అదేవిధంగా ప్రజల ఆదరణ పొందుతూ దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జర్నలిజం వృత్తి కత్తిమీద సాములాంటిదని జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం ప్రభుత్వం పాటు పడుతుందని తెలిపారు. పత్రిక తో తనకు ఎనలేని ఆత్మీయత ఏర్పడిందన్నారు. మునుముందు పత్రిక మరింత గా అభివృద్ధి చెందాలని ఆకాక్షింస్తూ పత్రిక యాజమాన్యానికి జర్నలిస్టులకు సిబ్బందికి 9 వ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

సద్దుల చెరువులో సరదా సాయంత్రాలు

● సూర్యాపేటలో పర్యాటకానికి కేరాఫ్‌గా మినీ ట్యాంక్‌బండ్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు మినీ ట్యాంక్‌బండ్ సాగర సోయగాలను తలపిస్తున్నది. చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయగా.. పట్టణ ప్రజలు బోటు షికారు చేస్తూ చెరువు అందాలను ఆస్వాదిస్తున్నారు.చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన లైటింగ్ కొత్త అందాన్ని తీసుకొచ్చింది. ఉదయం, సాయంత్రం వేళల్లో బోటు షికారుకు వచ్చే ప్రజలతో చెరువు ప్రాంతం కిటకిటలాడుతున్నది. రోజుకు 400నుంచి 500 మంది వరకు బోటింగ్ చేస్తున్నారు.



వామపక్షాల అభిప్రాయాలకు, ఉద్యమాలకు గొంతుక నవతెలంగాణ

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రజాశక్తి పత్రిక 'నవ తెలంగాణ'గా మారిన తర్వాత, సీపీఐ(ఎం) అభిప్రాయాలకు, ఉద్యమాలకు పత్రిక గొంతుకగా మారి మరింత గౌరవంతో ఉంటుందని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.నవతెలంగాణ దిన పత్రిక 9 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రజాశక్తి పత్రిక ఉన్నపుడు వామపక్షాల అభిప్రాయాలకు, ఉద్యమాలకు ఒక గొంతుకగా నిలిచిందని గుర్తు చేశారు.'నవ తెలంగాణ' గా మారిన తర్వాత కూడా పత్రిక అదే ఉత్సాహంతో ప్రజా సమస్యలను, శ్రామిక వర్గాల సమస్యలను, సామాజిక న్యాయం కోసం జరుగుతున్న పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు.పత్రిక పేరు మార్పు, ఒక కొత్త దశకు పునాది వేయడమే కాకుండా, కొత్త ఉత్సాహంతో ప్రజలకు సేవ చేయాలని సంకల్పించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిణామాలను ప్రజలకు చేరవేసే విధంగా పత్రిక మార్పు జరిగిందని చెప్పారు. గత తొమ్మిదేళ్లుగా పత్రిక సమాజంలో అణగారిన వర్గాల సమస్యలను, కార్మిక వర్గాల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తూ ధైర్యంగా ముందుకు సాగిందని కొనియాడారు. నిజాయితీ, నిబద్ధత, ప్రజా ప్రయోజనాలను కాపాడడం ఈ పత్రిక కీర్తిని మరింత పెంచిందని స్పష్టం చేశారు.వాస్తవ వార్తలను ప్రజలకు చేరవేయడంలో "నవ తెలంగాణ" కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. వర్గ పోరాటాలను, ప్రజా ఉద్యమాలను, ,సామాజిక న్యాయ పోరాటాలను ముందుకు తీసుకెళ్లడంలో పత్రిక ఎల్లప్పుడూ మద్దతు ఇచ్చిందని కొనియాడారు. ముఖ్యంగా, నిర్బంధం, దౌర్జన్యం, వివక్ష వంటి అంశాలను రిపోర్టింగ్ ద్వారా ప్రజల దృష్టికి తెచ్చి సామాజిక చైతన్యం పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.పత్రిక ప్రజా సమస్యలను సాహసోపేతంగా వెలుగులోకి తీసుకురావడం ద్వారా మీడియా ప్రపంచంలో తన ప్రత్యేకతను నిలుపుకుందన్నారు. వాస్తవ సంఘటనలను నిష్పక్షపాతంగా ప్రజల ముందు ఉంచడం, సామాజిక సమస్యలపై విశ్లేషణాత్మక సమాచారం అందించడం వంటి కీలక పాత్రను 'నవతెలంగాణ' పోషిస్తోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో వామపక్షాల అభిప్రాయాలను, ప్రజాస్వామ్యవాద ధోరణులను,శ్రామిక హక్కులను, సామాజిక న్యాయాన్ని సమర్థించే ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లడంలో పత్రిక సహకారం మరువలేనిదని కొనియాడారు. వర్గపోరాటం, కుల, మత వివక్షలను తొలగించడంలో జరిపే పోరాటాలకు 'నవ తెలంగాణ' ద్వారా ప్రోత్సాహం అందుతోందని ధీమా వ్యక్తంచేశారు. పత్రిక భవిష్యత్తులో మరింత సమాజప్రగతికి తోడ్పడుతూ, వాస్తవాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందు ఉంచుతూ, వామపక్ష ఉద్యమాలను, ప్రజా సంక్షేమాన్ని సమర్థించడంలో ముందంజలో ఉండాలని ఆకాంక్షిస్తున్నాం.పత్రిక భవిష్యత్‌లో మరింత ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ, ఆలోచనాపరమైన జర్నలిజానికి మార్గదర్శకంగా నిలవాలని కోరారు.సమాజ మార్పు కోసం సాగే మీ ఈ ప్రయాణం విజయవంతం కావాలని పేర్కొన్నారు.సీపీఐ(ఎం) తరఫున, 'నవ తెలంగాణ' పత్రిక ప్రజాస్వామ్య ధోరణులను, వర్గ పోరాటాలను, సమాజంలో సమానత్వం కోసం చేసే ఉద్యమాలను మద్దతు ఇస్తూ, కొత్తమార్గాల్లో ముందుకు సాగాలని అభిలషిస్తున్నాం. పత్రిక ప్రజల ఆశయాలను ప్రతిబింబిస్తూ, వాస్తవాలను సజీవంగా నిలిపి, సమాజంలో మార్పు కోసం పాటుపడాలని ఆకాంక్షిస్తున్నాం.ఈ మార్పు, కొత్త ఆశయాలను తీసుకురావాలని, తెలంగాణ ప్రజలకు ఆవశ్యకమైన సమాచారాన్ని అందించడంలో పత్రిక ముందంజలో ఉండాలని సీపీఐ(ఎం) పార్టీ కోరుకుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్టు బృందానికి అభినందనలు తెలియజేస్తూ, 'నవతెలంగాణ'ప్రయాణం మరింత విజయవంతం కావాలని కోరుకుంటూ....సీపీఐ(ఎం) పార్టీ తరఫున 'నవతెలంగాణ'దిన పత్రిక 9వ వార్షికోత్సవాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాం.

నవతెలంగాణ పత్రిక ద్వారా ప్రజాసమస్యలు వెలుగులోకి

• రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ శాఖ చైర్మెన్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

'నవతెలంగాణ' పత్రిక ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, రాష్ట్రంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో, పర్యాటక రంగంలో తెలంగాణ ప్రత్యేకతలను ప్రపంచానికి పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ శాఖ చైర్మెన్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు.పత్రిక 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన అభినందనలు తెలియజేస్తూ నవతెలంగాణతో మాట్లాడారు. 'నవ తెలంగాణ' పత్రిక గత సంవత్సరాలుగా ప్రజా మద్దతుతో కొనసాగుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, అభివృద్ధిని ప్రతిబింబిస్తోందని అభిప్రాయపడ్డారు. పత్రిక తెలంగాణ టూరిజం గురించి ప్రత్యేక కథనాలు రాయడం ద్వారా, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రజలకు వివరించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని కొనియాడారు.అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, 'నవ తెలంగాణ' తన ప్రయాణంలో ప్రజల విశ్వాసాన్ని నిలుపుకుని, సాంస్కృతిక, ఆర్థిక, పర్యాటక రంగాల్లో రాష్ట్రం సాధించిన పురోగతిని ప్రజలకు చేరవేయడంలో కృషి చేస్తోందని కొనియాడారు. పత్రిక భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో ముందుకు సాగాలని, తెలంగాణ పర్యాటక రంగం అభివృద్ధిలో సహకరించాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధి కోసం, ముఖ్యంగా పర్యాటక రంగంలో చేసిన కృషి విశేషంగా అభినందనీయమని తెలిపారు. రాష్ట్రంలో అనేక సుందరమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, వాటిని ప్రపంచానికి పరిచయం చేయడంలో పత్రిక ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. పత్రిక నిరంతరం రాష్ట్ర సంస్కృతి, పర్యాటకక్షేత్రాలు, ప్రజల జీవనవిధానాలను ప్రతిబింబిస్తూ, పర్యాటక రంగ అభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని అభినందించారు.టూరిజం శాఖ తరఫున, పత్రికకు మరిన్ని విజయాలు సాధించాలని, రాష్ట్రప్రజలకు ,పర్యాటకులకు మరింత ప్రయోజనం చేకూర్చే విధంగా పత్రిక తన ప్రయాణాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. 'నవతెలంగాణ' మరింత ప్రతిభ,నిబద్ధతతో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని, ముఖ్యంగా పర్యాటక రంగాన్ని కొత్తస్థాయికి తీసుకెళ్లే విధంగా మరిన్ని కథనాలను, విశ్లేషణలను ప్రజలకు అందించాలని ఆశించారు.



ప్రజాపత్రికకు శుభాకాంక్షలు



• సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ రఘువీర్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రజా పత్రిక నవతెలంగాణకు నా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.అంకితభావంతో పనిచేస్తున్న విలేకర్లు, సిబ్బంది ఈ పత్రికకు ఆయువు పట్టు. సమాజం పట్ల గౌరవంతో ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న పత్రిక నవతెలంగాణ.ప్రజాకోణంలో వార్తలు, విశ్లేషణలు అందిస్తూ ఎప్పటికప్పుడు నూతన ఉత్తేజంతో నవ తెలంగాణ పాఠకులకు చేరువవుతుంది. 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పత్రికా ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికి అభినందనలు.భవిష్యత్‌లో ఇది మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా.

ప్రజాసమస్యలను వెలుగులోకి తెస్తున్న నవతెలంగాణ

• నాగారం మండల వైద్యాధికారి బి.హర్ష

నవతెలంగాణ-నాగారం

ప్రతి ఉదయం ప్రతి హృదయాన్ని అనుదినం జనస్వరం నినాదంతో ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న నవతెలంగాణ దినపత్రిక.అటువంటిపత్రిక యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి, పాఠకులకు, నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



వాస్తవాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుంచుతున్న నవతెలంగాణ

• టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్

నవతెలంగాణ-సూర్యాపేట

'నవ తెలంగాణ' పత్రిక తన 9 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది, ఇది పత్రికా రంగంలో ఒక ప్రత్యేకమైన అధ్యాయం. ఈ 9ఏండ్ల కాలంలో, పత్రిక ప్రజాసమస్యలను, సామాజికఆర్థిక విషయాలను, వాస్తవాలను నిష్పక్షపాతంగా ప్రజల ముందు ఉంచే ప్రయత్నంలో మునుపటికి మించిన నిబద్ధతను పత్రిక చూపించింది.ప్రారంభంలో 'ప్రజాశక్తి' గా పేరొందిన పత్రిక, వామపక్ష భావజాలం, సామాజిక న్యాయం కోసం నిలబడి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అణగారిన వర్గాలకు, కార్మిక వర్గాల సమస్యలకు గొంతుకగా నిలిచింది. 9 ఏళ్ల కిందట, 'నవతెలంగాణ'గా పేరు మార్చుకుని కొత్త ఆవిష్కరణలను ప్రారంభించింది.పత్రిక వామపక్ష ఉద్యమాలను, ప్రజా ఉద్యమాలను ప్రోత్సహిస్తూ, సమాజంలో సమానత్వం, న్యాయం, ప్రజాహక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసింది.సాహిత్యం, సంస్కృతి, రాజకీయాలు, సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులను వివరించి, ప్రజల ఆలోచనలకు పదును పెట్టే విధంగా వ్యవహరించింది.ప్రజా సమస్యలను నిర్భయంగా ప్రస్తావించడం ద్వారా పత్రిక అనేక సవాళ్లను ఎదుర్కొంది. కానీ ప్రజలు నమ్మిన పత్రికగా నిలిచి, రాష్ట్రంలోని అనేక సామాజిక సమస్యలను, అసమానతలను వెలుగులోకి తీసుకురావడంలో విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మారుతున్న పరిస్థితుల్లో ప్రజలకు ఆవశ్యకమైన సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించింది.ఈ 9 ఏళ్ల ప్రయాణం ఒక ప్రేరణగా నిలిచింది. భవిష్యత్తులో పత్రిక మరింత ప్రజల కోసం, ప్రజాఉద్యమాలకు మార్గదర్శకంగా నిలుస్తూ, సమాజం కోసం కొత్త లక్ష్యాలను సాధించాలని ఆశిస్తున్నాను.'నవ తెలంగాణ' జర్నలిజంలో ఆత్మవిశ్వాసంతో కొనసాగుతూ, రాష్ట్రంలో ప్రజల గొంతుకగా నిలవాలని, ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా వ్యవహరించాలని విజ్ఞప్తి.టీజేయస్ తరఫున, 'నవతెలంగాణ' పత్రిక ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజలహక్కులను కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తున్నాం.



అనుదినం..జనస్వరంగా పని చేస్తున్న నవతెలంగాణ

• నాగారం తహసీల్దార్ బ్రహ్మయ్య

నవతెలంగాణ-నాగారం

ప్రతి ఉదయం ప్రతి హృదయాన్ని ఉషోదయంతో నింపుతూ అనుదినం జనస్వరం అను నిదాన నినాదంతో ప్రజల ముందుకు వెళుతున్న నవతెలంగాణ దినపత్రిక. అటువంటి పత్రిక యాజమాన్యానికి, జర్నలిస్టులకు, సిబ్బందికి,పాఠకులకు, నవతెలంగాణ తొమ్మిదవ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



జీవితబీమా కుటుంబానికి ధీమా

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సూర్యాపేట బ్రాంచి మేనేజర్-ఆర్.భరత్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజల పక్షాన ఉంటూ ప్రశ్నించే గళం వినిపించే నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి,విలేకర్లకు,సిబ్బందికి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీరామ్ గ్రూప్ అనేది ఏమిటి,ఎప్పుడు ప్రారంభమైంది?

శ్రీరామ్ గ్రూప్ అనేది ఏప్రిల్ 5 1974న,రామమూర్తి త్యాగరాజన్,ఏవీఎస్ రాజా,టి.జయరామన్ లచే స్థాపించబడిన ఆర్థిక సేవల సంస్థ.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రధాన కార్యాలయం తమిళనాడులోని చెన్నైలో ఉంది.

జీవిత బీమా అంటే ఏమిటి అది ఎలా ఉపయోగపడుతుంది?

జీవిత బీమా అనేక ప్రయోజనాలను అందిస్తుంది.అందుకే ఇది ఒక వ్యక్తికి అత్యంత ముఖ్యమైన ఆర్థికసాధనాల్లో ఒకటిగా పరిగణింపబడుతుంది.ఇది సంపదను నిర్మించుకునే అవకాశాన్ని ఇస్తుంది,ఇంటి యజమాని లేనప్పుడు కుటుంబానికి ఆర్థికభద్రతను అందిస్తుంది,జీవితబీమా పదవీవిరమణ అవసరాలను చూసుకుంటూ పెట్టుబడి పెట్టడానికి వివిధ అవకాశాలను కూడా అందిస్తుంది.

జీవిత బీమా పథకాలు ప్రజల అవసరాలకు ఎలా సరిపోతాయి?

జీవిత బీమా ప్రజల జీవితాల్లో ఉన్న ఆర్థిక అంతరాలను పూరిస్తుంది.ఆల్‌రౌండర్ ఉత్పత్తిగా, జీవితబీమా జీవితంలోని వివిధదశలలో ప్రజల విభిన్న ఆర్థిక అవసరాలను తీర్చగలదు.దీని కోసం చేయాల్సింది అవసరాన్ని గుర్తించడం దానికోసం తగిన జీవితబీమా పథకంలో చేరడం.



శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ ఏమిటి?

చైల్డ్‌లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్,టర్మ్‌లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్,పెన్షన్‌లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్,ఇన్వెస్ట్మెంట్ లింక్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్,కాంబి లైఫ్‌ఇన్సూరెన్స్ ప్లాన్,ఎండోమెంట్ లైఫ్‌ఇన్సూరెన్స్ ప్లాన్,గ్రూప్‌లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్,మైక్రోలైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్,పొదుపు పథకాలు,మహిళల జీవితబీమా పథకం లాంటి ఎన్నో ప్లాన్లు ప్రజల అవసరాల కోసం చేయడం జరుగుతుంది.

మిగతా కంపెనీలతో పోలిస్తే మీ కంపెనీ ఇచ్చే అధిక బెనిఫిట్ ఏమిటి?

భారతదేశంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన 24 ఇన్సూరెన్స్ కంపెనీలు ఉన్నాయి.వీటిలో ఏ కంపెనీలో లేని విధంగా నామినీకి పెన్షన్ మా కంపెనీలో ఇవ్వడం జరుగుతుంది.

ఇటీవల మీ కంపెనీ నుండి ఎవరికైనా క్లైమ్ అయిన బీమా చెక్కులు అందజేశారా?

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో పాలసీదారుడు చనిపోయిన ప్రతి ఒక్కరికి వారి నామినీకి చెక్కులు అందజేశాం.ఇటీవల జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామానికి చెందిన మంగ రవి ప్రమాదవశాత్తు చనిపోగా అతని భార్య మంగ శైలజకు రూ.7,14,000 చెక్కును ఎమ్మెల్యే మందుల సామేల్ చేతుల మీదుగా ఇప్పించాం.మిర్యాలగూడ మండలం




వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ధరావత్ రవీందర్‌నాయక్ చనిపోగా అతని భార్య ధరావత్ సక్కుబాయికి రూ.61,20,000 చెక్కును మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిచేతుల మీదుగా ఇప్పించాం.ఎం రజితకు మంత్రి సీతక్కచే రూ.8,67,675 చెక్కును ఇప్పించాం.అదేవిధంగా చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన ఐతగాని సైదులు మరణించగా అతని భార్య ఐతగాని మాధవికి రూ.7,82,643 చెక్కును ఇప్పించాం.వీరికి చెక్కులతో పాటు వీరు కట్టిన పాలసీలో వన్‌పర్సెంట్ చొప్పున ప్రతినెలా పెన్షన్ వస్తుంది.

చివరగా ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటి?

లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం వల్ల కుటుంబాలకు భరోసాగా ఉంటుంది.సంప్రదాయ సౌకర్యవంతమైన పద్ధతిలో పొదుపు చేయడం అనేది చాలామంది భారతీయ కష్టమర్ల ఆర్థిక ప్రణాళికలో అంతర్భాగం. దీనిని ప్రోత్సహించడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రత్యేకంగా పొదుపు,బీమాప్లాన్ ల కోసం ఉత్పత్తులను రూపొందించింది.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అనేది మిమ్మల్ని ధనవంతులు చేయడానికి కాదు,ఒకవేళ మీకేమైనా అయితే మీ కుటుంబం వీధిపాలు కాకుండా చూస్తుందనే విషయం గుర్తుంచుకోండి. మనదేశంలో ప్రతి వస్తువుకు ఇన్సూరెన్స్ ఉంది కనీసం చెప్పులతో సహా,కానీ ఎంతో విలువైన మన జీవితానికి మాత్రం అక్కర్లేదా!ఏదో జరుగుతుందని ఇన్సూరెన్స్ చేయకండి,ఏం జరిగినా నా ఫ్యామిలీ సేఫ్ అనే ధైర్యం కోసం చేయండి.ప్రతిఒక్కరు ఇన్సూరెన్స్ చేయించుకుని,మనల్ని నమ్ముకున్న మన ఫ్యామిలీకి,మంచి భరోసా ఇవ్వాలని కోరుకుంటూ మీ శ్రేయోభిలాషి శ్రీరామ్ లైఫ్‌ఇన్సూరెన్స్ సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ భరత్‌కుమార్.



తెలంగాణ రాష్ట్రంలో జరిగే రెండవ పెద్ద జాతర పెద్దగట్టు



ఇక్కడికి భక్తులు రెండు తెలుగు రాష్ట్రాలలోనుండే కాక పొరుగున వున్న చత్తీస్ గడ్, ఒడిశా రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తుంటారు. సుమారు 15 లక్షల మంది భక్తులు వచ్చే ఈ జాతర రెండేళ్లకొకసారి అత్యంత వైభవోపేతంగా జరుగుతుంది. ఈ జాతరకు సుమారు 200 ఏళ్ల చరిత్ర ఉంది. రాష్ట్ర కూట వంశానికి చెందిన ధ్రువుడు అనే రాజు తన పేరిట ఇక్కడ గ్రామాన్ని నిర్మించాడని.. ఆయన పేరిటే ఈ గ్రామం దురాజ్‌పల్లిగా పేరొందినట్లు భక్తుల నమ్మిక. దురజ్‌పల్లికి సమీపంలో ఉండ్రుగొండ గ్రామం ఉంది. దీని శివారులో ఏడెనిమిది కొండగుట్టలున్న అటవీప్రాంతం ఉంది. ఇక్కడ శైవ, వైష్ణవ మతాలు వర్ధిల్లినట్లు తెలిపే ఆనవాళ్లు, రాతి కట్టడాల మధ్యన కోనేరు నిర్మితమై ఉంది. గతంలో ఉండ్రుగొండకు సమీపంలోని పెద్దగుట్టపై ఈ జాతర జరిగేదట.



దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర రాష్ట్రంలో రెండో పెద్ద జాతర. లింగమంతులస్వామి యాదవుల ఆరాధ్యదైవం. జాతరకు ఒకరోజు ముందే ఎడ్లబండ్లు, ఆటోలు, ట్రాక్టర్లపై ఇక్కడికి భక్తులు చేరుకుంటారు. మగవాళ్లు ఎరుపు రంగు బనియన్, గజ్జెల కుట్టిన లాగులు ధరించి కాళ్లకు గజ్జెలు, చేతిలో అవుసరాలు పట్టుకుని డిల్లెం బల్లెం శబ్దాల నడుమ లయబద్ధంగా నడుస్తూ ఒలింగా... ఓ లింగా ... అంటూ హోరెత్తిస్తారు. మహిళలు తడి బట్టలతో పసుపు, కుంకుమ, పూలదండలు, అగరొత్తులతో అలంకరించిన మంద గంపను నెత్తిన పెట్టుకుని నడుస్తుంటారు. సంతానంలేని మహిళలు బోనం కుండ ఎత్తుకుంటారు. దేవుడికి బలిచ్చే గొర్రెపొటేల్‌ను తీసుకొస్తారు . ఇక్కడికి రావడానికి ముందుగానే గొర్రె-పొటేల్‌కు స్నానం చేయిస్తారు. పూలదండ వేసి, పసుపు, కుంకుమ బొట్లుపెట్టి దేవుడు ఉన్న దిక్కువైపు వదిలేస్తారు. గొర్రె జల్తి ఇవ్వగానే మొక్కు తీర్చుకుంటారు. లింగ మంతుడు సహా చౌడేశ్వరి (సౌడమ్మ, చాముండేశ్వరి), గంగాభవాని, యలమంచమ్మ, అకుమంచమ్మ, మాణిక్యాలదేవులకు పూజచేస్తారు. లింగమంతుడు శాకాహారి కావడంతో ఆయనకు నైవేద్యం (శాకాహారం) సమర్పిస్తారు. మిగిలిన దేవత లకు జంతుబలితో మొక్కు చెల్లిస్తారు. రెండేళ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా.. భక్తజన లింగనాదాల మధ్య ప్రారంభమవుతాయి. రాష్ట్రం నలుదిక్కుల నుంచే కాక.. ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి కూడా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. సుమారు 15 లక్షలకు పైగా భక్తులు ఈ జాతరకు వస్తుంటారు.

జాతర జరిగే తీరుమార్చు

జాతర జరిగే తొలిరోజు భక్తులు రాత్రి తమ ఇళ్లలో గంపలు వెళ్లదీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సంప్రదాయ ఆయుధాలు తీసుకుని రాత్రికి లోపే ఇక్కడకు చేరుకున్నారు. రెండోరోజు. యాదవ పూజారులు పోలు ముంతలు.. బొట్లు.. కంకణ అలంకరణలు చేయగా.. మహిళలు తెల్లవారుజామునే బోనం వండుకుని లింగమంతులస్వామికి నైవేద్యం సమర్పిస్తారు. మిగతా దేవతలకు జంతుబలులు సమర్పిస్తారు. మూడో రోజున చంద్రపట్నం వేస్తారు. బియ్యం పిండి, పసుపు కలిపిన పదార్థంతో ఆలయాల ఎదుట ముగ్గు వేసి నాలుగువైపులా ముంత గురుగులు పెట్టి దీపాలు వెలిగిస్తారు. నాలుగో రోజు నెలవారం. దిష్టిపూజ రోజు పెట్టిన దేవరపెట్టెను తొలగించి గట్టు సమీపంలోని కేసారం గ్రామానికి తీసుకెళ్లి అక్కడ నిలుపుతారు. దానిని తర్వాత వచ్చే జాతరకు తీసుకొస్తారు. ఐదో రోజు... మూల విరాట్ అలంకరణకు ఉపయోగించే మకరతోరణం తొలగి స్తారు. ఇలా ఐదు రోజుల పాటు ఈ జాతర మహా వైభోగంగా జరుగుతుంది.



పెద్దగట్టుకు రావాలంటే...

పెద్దగట్టు... హైదరాబాద్ - విజయవాడ జాతీయరహదారి (65వ నెంబర్) పై దురాజ్‌పల్లిలో ఉంది. సూర్యాపేట నుంచి 5 కిలోమీటర్ల దూరం.



ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రజల మన్ననలను పొందుతున్న నవతెలంగాణ

- **కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్**

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నవ తెలంగాణ దినపత్రిక పని చేస్తూ, ప్రజల సమస్యలను వెలికితీస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న పత్రిక నవతెలంగాణ అని కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు శు భాకాంక్షలు తెలుపుతూ ఆ పత్రిక ప్రతినిధితో మాట్లాడారు. 9ఏళ్ల పాటు నవ తెలంగాణ పత్రిక అనేక ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చింది అన్నారు. సమాజంలో అనునిత్యం జరుగుతున్న మార్పులను వెలిగెత్తి చాటుతూ సమాజాభివృద్ధిలో కీలకపాత్రను పోషించడంలో నవతెలంగాణ దినపత్రిక నైతిక విలువలతో కట్టుబడి ఉందన్నారు. అనుక్షణం ప్రజల పక్షాన ఉంటూనే ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్య అయినా వాస్తవాలను ఉన్నది ఉన్నట్లుగా పత్రికల్లో ప్రచురించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో పత్రిక మరింత అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రింట్ మీడియాలో తనదైన ముద్ర వేసుకున్న నవతెలంగాణ

- **తిరుమలగిరి ఎస్సై వుక్కుర్తి సురేష్**

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రింట్ మీడియాలో తనదైన ముద్ర వేసుకున్న నవతెలంగాణ దినపత్రిక 9 వ వార్షికోత్సవం సందర్భంగా యజమాన్యానికి సిబ్బందికి, క్షేత్రస్థాయి ప్రతినిధులకు, శుభాభినందనలు. ప్రజా సమస్యలు వెలికి తీయడంలో నవతెలంగాణ పత్రికకు ప్రత్యేక గుర్తింపు సంతరించుకుంది. సమాజానికి ఒక దిశ నిర్దేశం ఇస్తూ పాఠకుల్లో ప్రత్యేక స్థానం పొందిన నవతెలంగాణ దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.న్యాయం, ధర్మం వైపు ఉంటూ ప్రజల పక్షాన నిలిచి సమాజాభివృద్ధిలో నవతెలంగాణ దినపత్రిక కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తున్నాను.

సర్కిల్ పరిధిలో ..

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

- **సీఐ శ్రీనునాయక్**

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ,నిజాన్ని నిర్భయంగా,నిష్పక్షపాతంగా చాటుతున్న నవ తెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి,విలేకరులకు,సిబ్బందికి 9 వ వార్షికోత్సవం శు భాకాంక్షలు.నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా సీఐ శ్రీనునాయక్‌తో ముఖాముఖి.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ,శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ,సర్కిల్ పరిధిలో క్రైమ్ రేట్ తగ్గించడమే తన కర్తవ్యం.

సర్కిల్ పరిధిలో ఎన్ని స్టేషన్లు ఉన్నాయి,సిబ్బంది కొరత ఏమైనా ఉన్నదా?

సర్కిల్ పరిధిలో సిబ్బంది కొరత ఉన్న మాట వాస్తవమే.తుంగతుర్తి సర్కిల్ పరిధిలో మూడు పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి.ముగ్గురు ఎస్సైలు ఉన్నారు.తుంగతుర్తి ఎస్సై ఏడుకొండలు,మద్దిరాల ఎస్సై వీరన్న గౌడ్,నూతనకల్ ఎస్సై మహేంద్రనాథ్.సర్కిల్ పరిధిలో ఆరుగురు ఏఎస్ఐలకుగాను ముగ్గురు ఉన్నారు,హెడ్‌కానిస్టేబుల్స్ 12 మందికి 12 మంది ఉన్నారు.కానిస్టేబుల్స్ 63 మందికి గాను 17 మంది మాత్రమే ఉన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా త్వరలో సర్దుబాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఉన్న సిబ్బందితోనే శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తున్నాం.



దొంగతనాల నివారణ కోసం ఏ విధంగా కృషి చేస్తున్నారు?

గతంలో ఒకటి రెండు దొంగతనాలు జరిగాయి.ఇప్పుడు మాత్రం అలాంటిదేమీ లేదు.దొంగతనాల నివారణ కోసం సర్కిల్ పరిధిలో పెట్రోలింగ్,బైకుకు సైరన్ ఏర్పాటుచేసి రాత్రి సమయాలలో పోలీసులతో గస్తీ నిర్వహించడం జరుగుతుంది,బీట్ నిర్వహించడం జరుగుతుంది.

కేతిరెడ్డి వాగు, జాజిరెడ్డిగూడెం నుండి ఇసుక అక్రమ రవాణా పై ఏమైనా కేసులు నమోదు చేశారా?

ఇసుక అక్రమ రవాణా జరగడం లేదు,ప్రభుత్వాస్పత్రిలో అభివృద్ధి పనుల కోసం మాత్రమే ఉపయోగించడం జరుగుతుంది.

ఆన్‌లైన్ మోసాలు, అసాంఘీక కార్యకలాపాల నివారణకు ఏం చేస్తున్నారు?

ఆన్‌లైన్ మోసాలు,అసాంఘీక కార్యకలాపాల నివారణకు సర్కిల్ పరిధిలోని ప్రతి పాఠశాలలో, కళాశాలలో,గురుకులాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం.ఎస్పీ ఆదేశానుసారం కళాకారుల బృందం అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.షీ టీం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాం.

మహిళల భద్రత కోసం ఏ విధమైన కార్యక్రమాలు చేపడుతున్నారు?

మహిళల భద్రత కోసం షీ టీం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేస్తున్నాం.

యువత మత్తు పదార్థాలకు ఎలా బానిసలవుతున్నారు? సర్కిల్ పరిధిలో డ్రగ్స్ కేసులు ఏమైనా ఉన్నాయా?

యువత చెడుస్నేహాల ద్వారా, అవగాహనాలోపంతో మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల కేంద్రనాడీ వ్యవస్థపై పనిచేసి శరీర అవయవాలతో పాటు మెదడుపై ప్రభావం చూపిస్తాయి.తుంగతుర్తి సర్కిల్ పరిధిలో ఎలాంటి డ్రగ్స్ కేసులు నమోదు కాలేదు.ప్రభుత్వ నిషేధిత గుట్కా గంజాయి పై నాకాబంది నిర్వహిస్తున్నాం.ముఖ్యంగా మత్తు పదార్థాలు తీసుకునే వారి కంటే అమ్మే వారికే కఠిన శిక్షలు ఉంటాయి.

స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో ఎలా మెలుగుతున్నారు? ఫ్రెండ్లీ పోలీస్ అమలు అవుతున్నదా ?

గ్రామాల నుంచి వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని కేసులకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం జరుగుతుంది.పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన ప్రతి వ్యక్తికి న్యాయం చేసే విధంగా కృషి చేయడం తన కర్తవ్యం.పోలీసులు ప్రజలతో మమేకమై శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర వహించేలా చేయడం జరుగుతుంది.

నవతెలంగాణ... ప్రజల గుండెకు ప్రతిధ్వని

మొదటిపేజీ తరువాయి..

అవసరాలకనుగుణంగా సమాచారాన్ని అందించడం అత్యంత ప్రాధాన్యత గాంచింది. ఈ నేపథ్యం లోనే 'నవ తెలంగాణ' పత్రిక ఆవిర్భవించింది. ప్రతి సంఘటనకు పత్రిక ఒక సజీవ సాక్షిగా నిలుస్తుంది. తెలంగాణలో రాజకీయ మార్పులు, సామాజిక పరిస్థితులు, ప్రజల జీవన విధానం వంటివి ప్రతి రోజు మారుతూ ఉంటాయి. ఈ మార్పులకు సజీవంగా ప్రతిబింబిస్తూ, వాస్తవాలను వెలుగులోకి తేవడం ద్వారా నవ తెలంగాణ తన విలువను నిలబెట్టుకుంది.

విశ్వసనీయత, నిబద్ధతతో కూడిన జర్నలిజం

ఈ పత్రిక ప్రారంభం నుంచి నిజాయితీ, నిబద్ధతకు పెద్దపీట వేసింది. సాంఘిక ,రాజకీయ అంశాలపై వ్యాసాలు, కథనాలు ప్రచురిస్తూ, ప్రభుత్వ విధానాలు, ప్రజల సమస్యలు రెండింటినీ సమతూకంగా ప్రతిబింబిస్తుంది. ప్రజా క్షేత్రంలో పత్రికల విశ్వసనీయత తప్పనిసరి. ఈ దిశగా నవ తెలంగాణ తన పాత్రను సమర్థంగా నిర్వహిస్తోంది.సమాజంలో సామరస్యాన్ని పెంపొందించే పాత్ర పోషిస్తూ అందరి అభిమానాన్ని పొందుతుంది.రాష్ట్రంలో విభిన్న సామాజిక, ఆర్థిక తరగతుల ప్రజలు ఉన్నారు. వారందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం ఒక సవాలే. ఈ సవాలను అధిగమించి సమాజంలో సామరస్యాన్ని పెంపొందించేలా కథనాలను ప్రచురించడం నవ తెలంగాణ విశిష్టత.

నూతన సాంకేతికతను స్వీకరించడం...

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో మీడియా కూడా మార్పును స్వీకరించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నవ తెలంగాణ పత్రిక సాంకేతికతను వినియోగించుకుంటూ ఆన్‌లైన్ మీడియాలో సత్వర సమాచార ప్రసారంతో ప్రజలకు చేరువగా ఉంటుంది.ప్రతి పత్రికకు ప్రజలతో అనుబంధం ఎంతో ముఖ్యమైనది. ప్రజల సమస్యలను, వారీ సంతోషాలను, కష్టాలను పత్రికలు ప్రతిబింబించడం ద్వారా ప్రజలతో పత్రికకు ఒక అనుబంధం ఏర్పడుతుంది. ఈ అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడం నవ తెలంగాణ పత్రిక సాధించింది.పత్రికలు సమాజంలో జరుగుతున్న మార్పులను ప్రతిబింబిస్తాయి. ప్రజల ఆవశ్యకతలను గుర్తించడం, రాజకీయాలలో పారదర్శకతను కల్పించడం వంటి అంశాలలో నవ తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. మార్పులను అంగీకరించి, ప్రజలకు ఉత్తమమైన సమాచారాన్ని అందించడం నవ తెలంగాణ లక్ష్యం.

సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర

ప్రజల సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం మీడియా పాత్రలో ఒక ప్రధానమైన అంశం. నవ తెలంగాణ దిన పత్రిక సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు నిరంతర కృషి చేస్తోంది. రైతుల ఆందోళనలు, ఉద్యోగుల సమస్యలు, విద్యారంగంలో సవాళ్లు వంటి అంశాలలో ఈ పత్రిక తీసుకున్న స్థానం ప్రజల మనసుకు చేరువయ్యింది.ప్రజాస్వామ్యంలో వివిధ రంగాలకు పత్రికలు ప్రాధాన్యత కల్పించాలి. నవ తెలంగాణ దిన పత్రిక రాజకీయాలను మాత్రమే కాకుండా, విద్య, ఆరోగ్యం, సామాజిక సంబంధాలు, సాంస్కృతిక అంశాలు వంటి విభిన్న రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రజలతో అనుబంధం పెంచుకుంది.

తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం....

తెలంగాణ సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలు పత్రికలు ప్రతిబింబించాలి. నవ తెలంగాణ పత్రిక ఈ దిశగా కూడా తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. తెలుగు భాషను, తెలంగాణ సంస్కృతిని సజీవంగా ఉంచడానికి ఈ పత్రిక చేస్తున్న కృషి ప్రశంసనీయం.ఒక పత్రిక ప్రాముఖ్యత కేవలం వార్తలను అందించడంలోనే కాదు, సమాజానికి స్ఫూర్తిని అందించడంలో కూడా ఉంటుంది. ప్రజాస్వామ్యంలో మీడియా ఒక కీలకపాత్రను నిర్వహిస్తుంది. ఆ బాధ్యతను అర్థం చేసుకుని సమాజానికి సేవ చేయడం, మార్పులకు పునాదులు వేయడం వంటి పనులు నవ తెలంగాణ పత్రిక విజయవంతంగా చేస్తూ వస్తోంది.నవ తెలంగాణ దిన పత్రిక తన కథనాల ద్వారా కొత్త ఆలోచనలకు ఆవకాశం కల్పిస్తుంది. ప్రజాస్వామ్యానికి పునాది వంటిదిగా నిలిచిన ఈ పత్రిక, సమాజంలో మార్పులకి దారిదీపం లాంటిది.

గంజాయిని నిర్మూలించాలని ప్రదర్శన

నవతెలంగాణ-నకిరేకల్



గంజాయిని నిర్మూలించాలని కోరుతూ మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు అనంతరం స్థానిక మెయిన్ సెంటర్ లో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్ కిరణ్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, సిడిపిఓ అంజు అస్త్రం, ఏపిఎం నరహరి, ఏపీవో రమణయ్య, మండల మహిళా సమాఖ్య, గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

నవతెలంగాణ-కేతపల్లి



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లై అధికారి డి. నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ లో మధ్యాహ్న భోజనశాల, బియ్యం నాణ్యత ను పరిశీలించారు. బియ్యం చెడిపోకుండా గాలి వెలుతురు మంచిగా ఉన్న స్థలం లో ఉంచాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి చదువు, భోజనం మంచిగా ఉన్నావా అని వాకబు చేయగా విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.. అంగన్వాడీ సెంటర్ 4,5 కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, టిటి సివిల్ సప్లై దీపక్, క్వాలిటీ కంట్రోల్ అధికారి నరేష్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై.. కసరత్తు..!

- మూడు నెలల్లో పరిష్కరించాలని ఆదేశం
- మొదలైన క్షేత్రస్థాయి పరిశీలన
- ఆదాయం సమకూర్చుకోవడమే లక్ష్యం



నాలుగేండ్లుగా ఎదురు చూస్తున్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మోక్షం కలిగింది. 2020 ఆగస్టులో లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం ను అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చింది. అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించేందుకు అధికార యంత్రాంగం ప్రారంభించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయి పరిశీలన ప్రారంభించారు. రానున్న మూడు నెలలు ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఆదేశించింది. పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడమే లక్ష్యంగా చర్యలు చేపట్టింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 18 మున్సిపాలిటీలతో పాటు 1780 గ్రామ పంచాయతీలలో సుమారు మూడు లక్షలకు పైగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రాగా వాటిని పరిశీలన జరిపి పరిష్కరించనుంది.

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ ,సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్రమంగా వెలిసిన అనధికారిక లేఔట్లకు క్రమబద్ధీకరించేందుకు గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ స్కీం ప్రకటించింది. 1000 రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని గత ప్రభుత్వం కోరడంతో లక్షలాదిమంది దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో 18 మున్సిపాలిటీలతో పాటు అనేక గ్రామ పంచాయతీలో కలుపుకొని సుమారు మూడు లక్షల పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 18 మున్సిపాలిటీలో 1,85,341 మంది 18.55 కోట్లు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు అందులో 258 మంది దరఖాస్తులు తిరస్కరించగా 250 మంది ఇప్పటికే క్రమబద్ధీకరణ కోసం అవసరమైన ఫీజు చెల్లించారు. మిగిలిన దరఖాస్తులు వివిధ దశలలో ఉన్నాయి. నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ మినహా మిగతా మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ కింద 72,646 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 163 మంది ఇప్పటికే ఫీజు చెల్లించారు. 469 మంది దరఖాస్తులను అప్పట్లోనే తిరస్కరించారు. మిగిలిన 72,014 మంది దరఖాస్తులు ప్రస్తుత వివిధ దశలో ఉన్నాయి గ్రామాల్లో చేసిన అవుట్లలో ప్లాట్‌ను కొనుగోలు చేసిన ప్రజలు 57,584 మంది కూడా రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే పరిశీలించిన వాటిలో సరిపడా డాక్యుమెంట్ లేనివి డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయాల్సినవి రెగ్యులరైజేషన్‌కు అన్ని అనుకూలంగా ఉండి ఫీజు చెల్లించాల్సినవి ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 58,650 దరఖాస్తులు రాగా 97 మంది రెగ్యులరైజేషన్ కోసం ఇప్పటికే ఫీజు చెల్లించారు. 179 మంది దరఖాస్తులు రిజక్ట్ కాగా 56,743 మంది దరఖాస్తులు వివిధ దశలో ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 54045 దరఖాస్తు రాగా 329 దరఖాస్తులను తిరస్కరించారు. ఈ రెండు జిల్లాలోనూ గ్రామాల్లో చేసిన లేఅవుట్లలో ప్లాటు కొన్న వారు మరో లక్ష మంది దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా సుమారు 3 లక్షల మంది ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం.

కొనసాగుతున్న క్షేత్రస్థాయి పరిశీలన

క్రమబద్ధీకరణ కోసం చాలామంది దరఖాస్తారులు చేసుకున్నారు సర్వీస్ ఛార్జ్ పేరిట 1000 రూపాయలు చెల్లించి అప్పట్లో దరఖాస్తు చేసుకున్నారు. వారిలో చాలామంది డాక్యుమెంట్స్ సకాలంలో అప్లోడ్ చేయలేదు. కొంతమంది మాత్రం డాక్యుమెంట్స్ అప్లోడ్ చేశారు. ప్రస్తుతం వారందరికీ ఎల్ఆర్ఎస్ వెబ్‌సైట్ ద్వారా డాక్యుమెంట్ సబ్మిట్ చేసేందుకు ప్రభుత్వ అవకాశం కల్పించడంతో డాక్యుమెంట్ అప్లోడ్ చేసే పనిలో ఉన్నారు. అన్ని సరిగ్గా ఉన్న తర్వాతనే ఆమోదం లభించే అవకాశముంది. అలాంటివారు నిర్దేశిత ఫీజు చెల్లిస్తే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి క్రమబద్ధీకరిస్తారు. ప్రస్తుతం అన్నీ మున్సిపాలిటీల్లోనూ గ్రామ పంచాయతీల్లోనూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై క్షేత్ర స్థాయి పరిశీలన జరుగుతుంది. సంబంధిత అధికారులు టీం గా ఏర్పడి నేరుగా సైట్ వద్దకు వెళ్లి క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తున్నారు. దరఖాస్తులన్నింటిని మూడు నెలల్లో పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నాం...
ఎండి యూసుఫ్ కమిషనర్ (మిర్యాలగూడ)

ఎల్ఆర్ఎస్ కింద వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నాం వచ్చిన దరఖాస్తులకు అన్ని డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించాం. అలా అప్లోడ్ చేసిన దరఖాస్తులను పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతున్నాం. అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటే క్రమబద్ధీకరిస్తాం.

భూసేకరణ ప్రతిపాదనలను వెంటనే పంపించాలి

- సోమవారం నుండి సంయుక్త తనిఖీలు ప్రారంభించాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఎత్తిపోతల పథకాలకు అవసరమైన భూముల కోసం వెంటనే భూసేకరణ ప్రతిపాదనలను పంపించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన లిఫ్ట్ ఇరిగేషన్ల భూసేకరణపై నీటిపారుదల, రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని డివిజన్ల పరిధిలో చేపట్టనున్న లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించి అవసరమయ్యే భూముల పూర్తి వివరాలతో ప్రతిపాదనలు పంపించాలని, ఎక్కడైనా ప్రభుత్వ భూములు, అసైన్ భూములు ఉన్నట్లయితే వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పట్టా భూములు ఉంటే సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపి నిబంధనల ప్రకారం అలాంటి భూములను సైతం సేకరిస్తామని, లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఎక్కడ భూములు అవసరమో వాటి వివరాలన్నింటిని తక్షణమే పంపించాలని ఆదేశించారు. మిర్యాలగూడ డివిజన్లో నెల్లికల్ స్టేజ్1 కు సంబంధించి 7.4 ఎకరాలకు వారంలోపు పిఎన్ జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నుండి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిండి కింద దేవరకొండ డివిజన్ పరిధిలో అంబాభవాని, కంబాలపల్లి, పొదిల్ల లిఫ్ట్ ఇరిగేషన్లకు సంబంధించిన భూసేకరణ పై ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులు సరైన విధంగా ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఆర్డీవోలు భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైతే తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లి ప్రాజెక్టుల భూ సేకరణ పనులకు హాజరుకావాలని ఆదేశించారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ పనులు చూసే విభాగం సైతం లిఫ్ట్ ఇరిగేషన్ల భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, ఆయా లిఫ్ట్ ఇరిగేషన్ల భూసేకరణ సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరాలను తెలియజేశారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యాన్ని నూకలుగా మార్చి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

- 200 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్
- డీఎస్పీ రాజశేఖర్‌రాజు




నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణాల్లో, గ్రామాల్లో పీడీఎస్ బియ్యాన్ని చిరు వ్యాపారుల నుంచి కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని పాలిష్ పట్టి నూకలుగా మార్చి విక్రయిస్తున్న 9 మంది వ్యక్తులను అరెస్ట్ చెయిన్ వారి నుంచి సుమారు 200 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 12న మిర్యాలగూడ మండలం జంకుతండాలోని శ్రీలక్ష్మీ మినీ ప్యాడి రైస్ మిల్లు వద్ద రెండు వాహనాల్లో పీడీఎస్ బియ్యం ఉన్నాయనే సమాచారంతో దాడులు నిర్వహించి మిల్లు యజమాని ధనావత్ నరేందర్‌ను అదుపులోకి తీసుకోని విచారించారు. వివిధ గ్రామాల్లో పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసే వ్యాపారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని పాలిష్ పట్టి నూకలుగా మార్చి వాటిని ట్రేడింగ్ పేపర్లుగా ఉపయోగించి హైద్రాబాద్‌లోని వివిధ కంపెనీల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. రెండు వాహనాల్లో 391 బస్తాల్లో ఉన్న సుమారు 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. కాగా ఈ బియ్యం దందాలో ధనావత్ నరేందర్‌తోపాటు రమావత్ శ్రీను, ధీరావత్ సోని, ఊట్ల వెంకటేశ్వర్‌రావు, పసుమర్తి నాగేశ్వర్‌రావు, బీర్ల వెంకటరెడ్డి, పోతుగంటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, రామయ్యలు ఉన్నారని, 9 మందిని అరెస్ట్ తేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ వీరబాబు, ఎస్ఐ నరేష్, కానిస్టేబుళ్లు నాగేశ్వర్‌రావు, దగ్రు, శ్రీనివాస్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, సైదయ్య, మహేష్, సైదానాయక్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

మిర్యాలగూడ డివిజన్ సబ్ కలెక్టర్‌గా నారాయణ్ అమిత్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయం 49ఏండ్లకు సబ్ కలెక్టర్ కార్యాలయంగా మారనుంది. రెండు నెలల క్రితం రాష్ట్రంలోని 15 రెవెన్యూ డివిజన్‌లకు నూతనంగా నియమితులై ప్రొబేషన్ పూర్తి చేసుకున్న ఐఎఎస్ అధికారులను సబ్ కలెక్టర్లుగా నియమించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వాటిలో నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, దేవరకొండ రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి.గురువారం రాత్రి 15 డివిజన్లకు గాను 7 డివిజన్లకు సబ్ కలెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అందులో మిర్యాలగూడ రెన్యూ డివిజన్ ఉంది, దేవరకొండ డివిజన్ లేదు. మిర్యాలగూడ డివిజన్ కు వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా పనిచేసిన ఐఎఎస్ అధికారి అమిత్ నారాయణ మాలేటి ను నియమించారు. రెండు, మూడు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది. 12 డిసెంబర్ 1973లో మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ ను ఏర్పాటు చేశారు. అప్పట్లో మిర్యాలగూడ, హుజుర్‌నగర్, దేవరకొండ పెద్ద తాలూకాలు, తాలూకాల అసెంబ్లీ నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణ అనంతరం 5 తాలూకాలు, 5 నియోజకవర్గాలు డివిజన్ పరిధిలో వుండేవి. ప్రజలకు పాలన చేరువ చేయాలన్న సంకల్పంతో టీడీపీ ప్రభుత్వం మండల వ్యవస్థను తీసుకు రాగా మిర్యాలగూడ డివిజన్ ఒక మునిసిపాలిటీ 24 మండలాలున్నాయి. జనవరి 31, 1987 నుండి 30.6.1987 అప్పటి ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారి బీపీ ఆచార్య సబ్ కలెక్టర్ గా పనిచేశారు. మళ్లీ రెవెన్యూ డివిజన్ల పునర్వ్యవస్థీకరణ జరగగా మిర్యాలగూడ డివిజన్లో కేవలం 12 మండలాలు, ఒక మునిసిపాలిటీ ఉంది. ఎంతో విశాలంగా ఉన్న మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ చిన్నగా మారింది. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో అన్ని అర్హతలున్న మిర్యాలగూడను జిల్లాగా చేయాలన్న ఆందోళన కూడా జరిగింది. మిర్యాలగూడను జిల్లాగా చేయాలన్న కోరిక నెరవేరలేదు. సబ్ కలెక్టర్ కార్యాలయ ఏర్పాటుతో మిర్యాలగూడను ఉప జిల్లాగా పేర్కొనవచ్చా అని సంబర పడిపోతున్నారు. మొత్తంమీద మిర్యాలగూడలో సబ్ కలెక్టర్ కార్యాలయ ఏర్పాటుతో కొంత మేర జిల్లా సాధన ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



డిండి ఎత్తిపోతల డీపీఆర్ ను ఆమోదించాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం


నవతెలంగాణ-చండూరు

డిండి ఎత్తిపోతల డీపీఆర్ ను వెంటనే ఆమోదించాలిలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షను ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడుతూ డీపీఆర్‌ను ఆమోదించి పర్యావరణ అనుమతుల నుంచి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి ప్రాజెక్ట్ పనులు పూర్తయ్యేంతవరకు దశల వారిగా పోరాటాలు ఉంటాయని అన్నారు. నేడు తాసిల్దార్ కార్యాలయం వినతిపత్రాలు, సెప్టెంబర్ 2న జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం డీపీఆర్ ఆమోదించేంతవరకు పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ దీక్షలకు బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, నాయకులు మాల్గా శ్రీశైలం, వాయిల్లా వెంకటేశం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం ,జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ ,నాయకులు విశ్వనాథ చారి, పెదగాని నరసింహం, కర్నాటి వెంకటేశం, వెల్తురు సైదులు, వల్లూరు శ్రీశైలం , యాదయ్య, బుచ్చిరెడ్డి ,నల్లవెల్లి బిక్షం ,కర్నాటి యాదయ్య ,పసుపుల చెన్నయ్య ,బొబ్బలి చంద్రయ్య, ఖమ్మం గాలయ్య, కర్నాటి పుల్లయ్య పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-చింతపల్లి

క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌అన్నారు. గురువారం మండలంలోని కుర్మ పల్లి గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన 68వ చింతపల్లి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొం దుతుందన్నారు. ఈ సందర్భంగా కొద్దిసేపు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, దొంతం సంజీవరెడ్డి, మాజీ జెడ్పిటిసి హరినాయక్, ముచ్చర్ల యాదగిరి,ఎరకలి వెంకటయ్య గౌడ్ , రవి శంకర్ రెడ్డి , మాజీ సర్పంచ్ బొడ్డు శీను వీరటి మల్లేష్,, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,, కాంగ్రెస్ కార్యకర్తలు ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆంక్షల్లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

ఆంక్షలు లేకుండా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చలకాని మల్లయ్య డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలు ఆరు గ్యారంటీ లలో కొన్ని అమలు చేసి మిగతా వాటినివదిలేసిందన్నారు.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు మక్కా బుచ్చి రాములు సైదుల శ్రీను తెలుకుంట్ల జగన్ బట్ట రామ చంద్రు యశబోయిన రామ పాల్గొన్నారు.



చెడు వ్యసనాలు వద్దు.. జీవితమే ముద్దు

- కామినేని విద్య ,వైద్య కళాశాలలో అవగాహనా సదస్సు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలు వద్దని జీవితమే ముద్దు అని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. నార్కట్ పల్లి పట్టణ శివారులో ఉన్న కామినేని విద్య వైద్య కళాశాలలో శుక్రవారం మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలన, ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా,యాంటీ ర్యాగింగ్ చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్ములనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణా పైన జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపడం తో పాటు అక్రమ గంజాయి నివారణ పైన నిరంతర నిఘా పెట్టినట్టు చెప్పారు. కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీ ఏర్పాటు చేసి మాదకద్రవ్యాలు నిర్మూలన ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల పైన ఉక్కు పాదం మోపుతూన్నమని ఎవరైనా క్రయవిక్రయాలు, సేవించిన టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 సమాచారం అందించాలన్నారు. ర్యాగింగ్ నేరమని ఎవరైనా తోటి విద్యార్థులపై ర్యాగింగ్ పాల్పడితే ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ 1997 నుండి అమల్లోకి ఉంది అని, ర్యాగింగ్ చట్టప్రకారం ఒకసారి కేసు నమోదైతే 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల నిర్మూలన వినియోగానికి వ్యతిరేకంగా సమాజ హితం కోరుతూ ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కవాలని ప్రతిజ్ఞ చేయించారు.

మత్తు పదార్థాల నిర్మూలన అవగాహనపై విద్యార్థులతో చిట్ చాట్

మత్తు పదార్థాల వినియోగం.. వినాశనంపై. విద్యార్థులతో నేరుగా ప్రశ్నల రూపంలో ఎస్పీ ముచ్చటించారు . మత్తు పదార్థాలు, వైద్యానికి ఉపయోగించే మందుల తేడాను విద్యార్థులతో చెప్పించారు. ఈ సందర్భంగా కళాశాల సీనియర్ అధ్యాపకులు వారి జీవితా అనుభవాలను విద్యార్థులకు వివరించారు.

మొక్కలే జీవనాధారం..

మానవ మనుగడకు. మొక్కలు జీవనాధారం అని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎస్పీ శరత్ చంద్ర పవర్ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, కామినేని వైద్య విద్య కళాశాల ప్రిన్సిపాల్ పోలీస్ సిబ్బందితో తో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, సైబర్ క్రైమ్ డి.ఎస్.పి లక్ష్మీనారాయణ షి టీమ్ ఇన్‌చార్జి సీఐ కరుణాకర్, సీఐ నార్కట్పల్లి నాగరాజు,నార్కట్ పల్లి ఎస్.ఐ క్రాంతి కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాబా సాహెబ్ కాడగి, డెంటల్ ప్రిన్సిపల్ డాక్టర్ మహేష్, అడ్మినిస్ట్రేటివ్ డాక్టర్ రంగారావు, అకాడమీక్ డాక్టర్ సుధీర్ బాబు, మెడికల్ సూపరింటెంట్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల పశు వైద్యశాల మూతపడినట్టేనా..?

- ఇకపై ఆ మూగ జీవాలకు వైద్యం ఖరీదైనదే
- తెరుచుకొని వైద్యశాల- ఇబ్బందుల్లో రైతులు

నవతెలంగాణ-నకిరేకల్


గ్రామీణ ప్రాంతాల్లోని పశుసంపదకు వైద్య సేవలు అందిస్తూ వాటిని రక్షించాలని ఏర్పాటుచేసిన పశు వైద్యశాలలు నామమాత్రంగా మారుతున్నాయి. గ్రామాలలో పశు వైద్యశాలలు ఉన్నా పోస్టులు ఖాళీగా ఉండటంతో రైతులు, పెంపకం దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సిన అధికారులు మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. 2019-20 పశుగణన లెక్కల ప్రకారం నకిరేకల్ మండలంలో 1,20,126 పశుసంపద ఉంది. వాటిలో ఆవులు, ఎద్దులు 3011, గేదేలు 99 39, గొర్రెలు, మేకలు 54 191, గుర్రాలు 4, పందులు 67, కుక్కలు 475 ఉన్నాయి. వీటి వైద్య సేవల కోసం మండలంలో మంగళపల్లి, నోముల గ్రామాలలో ప్రాథమిక పశు వైద్య కేంద్రాలు, చందుపట్ల, ఒగోడు గ్రామాలలో ఉప కేంద్రాలు, నకిరేకల్ పట్టణంలో ప్రాంతీయ పశు వైద్యశాల ఉన్నాయి. పశు వైద్య శాఖలో బదిలీల కారణంగా చందుపట్ల ఉప కేంద్రంలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ మామిడాల గ్రామానికి బదిలీ కాగా ఆ స్థానంలో మరొకరిని నియమించలేదు. అంతకుముందే అక్కడ ఎల్ ఎస్ ఏ పోస్టు ఖాళీగా ఉంది సుమారు ఆరేళ్ల నుండి ఆ పశు వైద్యశాల పరిధిలో ఉన్న గ్రామాలలో ఆఫీస్ సబార్డినేట్ వైద్య సేవలు అందించేవారు. ఖాళీగా ఉన్న ఎల్ ఎస్ ఏ పోస్టును భర్తీ చేయక ఉన్న ఆఫీస్ సబార్డినేట్ ను వేరే గ్రామానికి బదిలీ చేయడంతో చందుపట్ల పశువైద్యశాలకు దిక్కు లేకుండా పోయింది. చందుపట్ల ఉపకేంద్రం కింద చందుపట్ల, మండలాపురం, మర్రూరు



గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల పరిధిలో మొత్తం 7517 పశుసంపద ఉంది. వాటిలో ఆవులు, ఎద్దులు 495, గేదెలు 22 46, గొర్రెలు, మేకలు 9880, పందులు 35, కుక్కలు 32 ఉన్నాయి. ఇకపై ఈ పశుసంపదకు వైద్యం ఖరీదైనదిగా మారింది. ఒగోడు ఉపకేంద్రం కింద
ఓగోడు, పాలెం, వల్లభాపురం గ్రామాలు ఉన్నాయి. గతంలో ఇక్కడ ఎల్ ఎస్ ఐ గా పని చేసిన డాక్టర్ ప్రమోషన్ పై ఇతర ప్రాంతానికి బదిలీ అయ్యాడు. ఇక అప్పటినుండి ఔట్సోర్సింగ్ అటెండర్ విధులు నిర్వహిస్తున్నాడు. తనకు తెలిసిన వైద్యం చేస్తూ తెలియని వైద్యం కోసం నోముల ప్రాథమిక పశు వైద్యశాలకు వెళ్ళమని పంపిస్తున్నారు. బదిలీలలో ఈ వైద్యశాలకు ఎల్ ఎస్ ఏ గా ఎవరూ రాలేదు. నోముల ప్రాథమిక పశు వైద్యశాల లో ఎల్ ఎస్ ఏ పోస్టు ఖాళీగా ఉంది. ఇక్కడ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, ఆఫీస్ సబార్డినేట్ మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు.

అధికారులు పట్టించుకోవాలి

ఇమ్మడపాక వెంకన్న, చందుపట్ల.



చందుపట్ల పశు వైద్యశాల కు తాళం తీసే దిక్కు లేదు. గ్రామంలో ఉన్న వైద్యశాలను మూసి వేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు పట్టించుకోని ఆసుపత్రికి డాక్టర్ ను, కాంపౌండర్ ను ఏర్పాటు చేయాలి. పశువులకు ఏదైనా రోగం వస్తే గోపాల మిత్రులకు ఫోన్ చేస్తున్నాం. ఇక్కడ వైద్యం ఖరీదుగా మారింది.

ఎల్ ఎస్ ఏ ను నియమించండి : ఆవుల సురేష్, ఓగోడు



అయిదారేళ్ళుగా ఓగోడు పశు వైద్యశాలకు ఎల్ ఎస్ ఏ లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. ఏదైనా చికిత్స అవసరమైతే గోపాలమిత్రను ఆశ్రయిస్తున్నాం. పశు వైద్యశాలలో డాక్టర్ ఉంటే మాకు ఇబ్బందులు తప్పుతాయి. వైద్యశాలకు డాక్టర్ ను నియమించండి.



పాఠశాలకు వంట గ్యాస్ సిలిండర్ అందజేత

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక గ్యాస్ కనెక్షన్ సిలిండర్ ను అందజేసినట్లు దేవరకొండ, డిటిసి ఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఒక అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మోడల్ స్కూల్ గా ఎంపిక కావడం జరిగిందని. పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధి లో భాగంగా మధ్యాహ్న భోజన ఏర్పాటు కోసం గ్యాస్ సిలిండర్ను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదవురా డిటిసిఎస్ ముక్తార్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువుల పెంపకంపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వచ్చే ప్రతీ అవకాశాలను ఉపయోగించుకోవాలని డిఆర్డిఏ పిడి అప్పారావు పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగముగా శుక్రవారం చివ్వేంల క్లస్టర్ రైతు వేదికలో పాడి పశువుల పెంపకంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో పశు వైద్యులు శంతోష్, రాజశేఖర్ రావు పశువుల పెంపకంపై అవగాహన కల్పించారు. డీపీఎంలు గోవింద్, రత్తయ్య , ఆంజనేయులు, ఏపీఎం రాంబాబు, శ్రీ నిధి మేనేజర్ సతీశ్, సీసీలు ఉపేందర్, వెంకన్న, రమణ, శారద, సభ్యులు పాల్గొన్నారు.

30 నుంచి పాఠశాల స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ నేరేడుచర్ల



ఈ నెల 30, 31తేదీల్లో పాఠశాల స్థాయి అండర్ 14, 17, విభాగానికి చెందిన బాల బాలికలకు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన నేరేడుచర్ల పాలకవీడు మండలాల స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీల గురించి మరియు పోటీ నిర్వహించే తేదీలు మరియు నిర్వహించే ప్రదేశం గురించి చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలు మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల నందు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఇంజమూరి కాటయ్య, కొండా లింగయ్య, మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఏసుపాదం వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కర్, శ్రీనివాస్, సుభాషిణి, సునీత, వెంకటేశ్వర్లు, రవి పాల్గొన్నారు.

షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలి



మునగాలలో..

నవతెలంగాణ-మునగాల

షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు బుర్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు. ఇంకా 60శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని గుర్తు చేశారు. రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్య దర్శులు చందా చంద్రయ్య, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు మండవ వెంకటాద్రి, సుంకర పిచ్చయ్య, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం నాయ కులు గోపిరెడ్డి మల్లారెడ్డి, అనం తు కోటి,పాల్గొన్నారు.

హుజూర్ నగర్ టౌన్:



హుజూర్‌నగర్ టౌన్..

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నాగారపు పాండు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఈ నెల 15న రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయంలో రేషన్ కార్డు నిబంధనతో పాటు రూ.2 లక్షలకు పైన ఉంటే మాఫీ కాదని,పేర్లు తప్పులు ఉన్నాయని రకరకాల కారణాలతో వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాక,కొత్త రుణాలు ఇవ్వక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మం, ప్రజాసంఘాల నాయకులు వట్టెపు సైదులు, భూక్య పాండు నాయక్, మాలోత్ బాలునాయక్, రేపాకుల మురళి, పాశం వెంకటనారాయణ, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చిన్నం వీరమల్లు, రేపాకుల వెంకన్న, గణపవరపు శ్రీనివాస్, గుండు సైదులు, మాధవరావు, పంగా వెంకటి పాల్గొన్నారు.

- జిల్లా వ్యాప్తంగా నిరసనలు, అధికారులకు వినతులు

కోదాడరూరల్:

అప్పులు ఇచ్చేటప్పుడు లేని నిబంధనలు రుణమాఫీలో ఎందుకు అని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. రేషన్ కార్డు నిబంధనలు తొలగించి, పహణి నకల మీద రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు రోజుకో ప్రకటన చేస్తూ రైతులను మరింత గందరగోళం చేస్తున్నారన్నారు. అనంతరం ఇంచార్జ్ డీఏవో బి అనిల్ బాబుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జై బసవయ్య, దేవర వెంకటరెడ్డి, షేక్ సైదా, ఏనుగుల వీరాంజనేయులు,నాయకులు సిహెచ్ భీమయ్య వి రాములు, డి శ్రీనివాస్, సూర్యనారాయణ, నరసింహారావు, రాంబాబు, రహీం, పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎస్)..

ఆత్మకూరు ఎస్:

షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఆర్ఐ కి అందజేశారు. ఈ



కోదాడ రూరల్..

కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అవిరే అప్పయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి సోమిరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రేణిగుంట్ల రవి, గంపల ఎల్లయ్య, ఎరుకల నాగరాజు, యాతాకుల మల్లయ్య, పల్లెల లచ్చయ్య, ములకలపల్లి సైదులు, ఎస్కే జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడికి పాల్పడిన దుండగులను శిక్షించాలి

- శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి చెరకు ఏకలక్ష్మి



నవతెలంగాణ-సూర్యాపేట

కలకత్తాలో వైద్య విద్యార్థినిపై లైంగికదాడికి పాల్పడి, హత్య చేసిన దుండగులను శిక్షించాలని శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి చెరకు ఏకలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆమె మాట్లాడారు. దోషులకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి మమతాబెనర్జీని వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పోలీసులపై విచారణ జరిపి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయకుండా వేరే కాలేజీకి పంపడం దుర్మార్గపు చర్య అని ధ్వజమెత్తారు. ప్రిన్సిపాల్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు కుక్కడపు ప్రసాద్



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాదరూరల్

పేదల కోసం అనునిత్యం పోరాటాలు చేసే ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు కుక్కడపు ప్రసాద్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో పట్టణ కార్యదర్శి ముత్యాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కుక్కడపు ప్రసాద్ 4వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. ప్రసాద్ నడిగూడెం మండలం రామపురం గ్రామంలో పుట్టి విద్యార్థిదశ నుండి వామపక్ష ఉద్యమాలకు ఆకర్షితులై నాటి నుండి చని పోయేంతవరకు ఎర్రజెండా మార్క్సిస్ట్ నాయకుడు, నిస్వార్థంగా పనిచేశారని వారన్నారు. తన తండ్రి రంగయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎర్రజెండా ప్రజల కోసం ఉద్యమాలు చేశారన్నారు. ప్రసాద్ మృతి పార్టీకి కుటుంబానికి తీరనీ లోటన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యశాల సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్ సూర్యనారాయణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, దేవవరం వెంకటరెడ్డి, జె నరసింహారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, నాగటి రాములు, కౌల్దర్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా, రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, పట్టణ కమిటీ సభ్యులు కుక్కడపు నళిని, దాసరి శ్రీనివాస్, షేక్ రెహమాన్, జి మరియన్న, సిహెచ్ భీమయ్య, షేక్ బాలెమియా, ఎన్ పాపచారి, కుక్కడపు బాబు పాల్గొన్నారు.

26 నుంచి వ్యకాస రాజకీయ శిక్షణా తరగతులు

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఆగస్టు 26, 27, 28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించిన వ్యకాస మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి 9 నెలలు గడుస్తున్నా.. హామీ అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని వ్యవసాయ కార్మిక పేదలందరికీ ఇంటి స్థలము ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాడని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో ఇంటి స్థలములేని లక్షలాది మంది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే గుడిసెలు తొలగించి వారిపైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వెస్తున్నారని ఆ విధానాన్ని వెంటనే విడనాడి అర్హత కలిగిన పేదలందరికీ పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని అలాగే పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ కార్మిక రంగానికి సంబంధించిన నిధులు పెంచడంలో ఉపాధి హామీ చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు 15 శాతం కేటాయించాల్సి ఉండగా, నూటికి డెబ్బై శాతం ఉన్న ఆ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించటానికి వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్యకర్తలకు, మరింత అవగాహన పెంచడం కోసం ఈనెల 26, 27,28 తేదీలలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతుల్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వనం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



చెత్తాచెదారంతో గ్రామస్తుల ఇబ్బందులు

- చెత్తాచదారంతోనే వాహనదారులకు ఆహ్వానం
- జాతీయ రహదారి పక్కనే చెత్తాచెదారం

నవతెలంగాణ కోదాదరూరల్

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో ఉన్న చెత్తాచెదారం తో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని ద్వారకుంట గ్రామం జాతీయ రహదారి 65 పై ఉన్నది. ఇది ఆంధ్ర నుండి తెలంగాణ రాష్ట్రంలోకి బోర్డర్ నుండి జాతీయ రహదారిపై ఉన్న రెండవ గ్రామం. ఆంధ్ర రాష్ట్రం నుండి తెలంగాణలోకి వస్తున్న వాహనదారులకు ఈ గ్రామం పక్కన పోసిన చెత్త వాహనదారులకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా కనిపిస్తుంది. దీంతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు గ్రామంలో పనికిరాకుండా ఉన్నాయి. అసలు గ్రామంలో చెత్తను సేకరిస్తున్నారా అని ప్రశ్న తలెత్తుతుంది. దీంతో చెత్తాచెదారాన్ని గ్రామ శివారులలో పోస్తున్నారు. చెత్త చదరాన్ని గ్రేడింగ్ చేసి చెత్తను సేంద్రియ ఎరువుగా గ్రామానికి ఎంతో కొంత ఆదాయం కోసం కృషి చేయాలి కానీ ఆ విధంగా చేయడం లేదు అని గ్రామస్తులు తెలుపుతున్నారు. చెత్తాచెదారాన్ని గ్రామ శివారులో పోయడం వలన వాహనాలు వెళ్లే అతివేగం వల్ల వీచే గాలి వలన అవి రోడ్లపైకి గ్రామంలోకి చెత్తాచెదారం రావడంతో గ్రామస్తులు వాహనదారు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

కొంతమంది కావాలనే పోస్తున్నారు: జి వెంకటేశ్వర్లు కార్యదర్శి

గ్రామంలోని కొంతమంది కావాలనే చెత్త పోసి వెళుతున్నారు. చెత్తను ఇక్కడ డంపు కాకుండా తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాను.

తుంగతుర్తి ఏడీఏగా రమాదేవి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి సహాయ వ్యవసాయ సంచాలకులుగా డి రమాదేవి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల వ్యవసాయ సహాయ సంచాలకులుగా పనిచేస్తూ బదిలీలో భాగంగా తుంగతుర్తికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న జగ్గు నాయక్ మహబూబ్నగర్ జిల్లా జిల్లా కొల్లాపూర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ తుంగతుర్తి పరిధిలో గల రైతులకు అందుబాటులో ఉంటానన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలంలోని నెమ్మికల్ గ్రామ మాజీ సర్పంచ్ బొల్లపాక బుచ్చయ్య(80) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. 1998 నుండి 2004 వరకు నిమ్మికల్ సర్పంచ్‌గా పనిచేశారు. బుచ్చయ్య హయాంలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయం ఎండోమెంట్ కోసం ఎంపిక కాబడింది. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బుచ్చయ్య శుక్రవారం సూర్యాపేట లో మృతి చెందారు. బుచ్చయ్యకు భార్య ముగ్గురు కుమారులు ఒక కూతురు ఉన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా శశాంక్

నవతెలంగాణ-చింతలపాలెం

మండల వ్యవసాయ అధికారిగా శశాంక్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సంగారెడ్డి రైతు శిక్షణ కేంద్రంలో ఏడు సంవత్సరాలు పైగా పనిచేసిన అనుభవం అనంతరం చింతలపాలెం మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించారని అన్నారు. మండల రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, రైతులు వారికి సహకరించాలని కోరారు.

ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ అరెస్టు, రిమాండ్

నవతెలంగాణ-నూతనకల్

ఖాతాదారులను, రైతులను మోసం చేసి వారికి తెలియకుండా వారి పేరున అనేక రుణాలను తీసుకున్న ఎస్‌బిఐ మేనేజర్ సంగి హరిప్రసాద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహేంద్ నాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు నెలల క్రితం మండల పరిధిలోని తల్లాసింగారం ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్‌గా పని చేస్తు బ్యాంకులోని ఖాతాదారుల పేరు మీద వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే వ్యక్తిగత రుణాలను రూ.2 కోట్ల 5 లక్షల 35 వేయిల 350 తీసుకున్న ఆరోపణలపై ఎస్పీ డిఎస్పి పర్యవేక్షణలో జరిగిన విచారణలో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



- సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఓ ఎస్ డి ద్రోణాచార్యులు

నవతెలంగాణ-సూర్యాపేట

పాఠశాల విద్యార్థులకు సన్నబియ్యం ద్వారా వండిన ఆహారం మాత్రమే అందించాలని సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డి ద్రోణాచార్యులు అన్నారు. సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత (రెవిన్యూ)తో కలిసి ఆయన శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్, బాలుర ఉన్నత పాఠశాలలో తనిఖీ నిర్వహించి మాట్లాడారు. మధ్యాహ్నం భోజన పథకం, బియ్యం నాణ్యత సరిగా ఉన్నదా, లేదా అని ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు. స్కూల్స్, హాస్టల్లో బియ్యాన్ని పద్ధతి ప్రకారం భద్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా బియ్యం నాణ్యతలో లోపాలు ఉంటే జిల్లా మేనేజర్, సివిల్ సప్లై వారికి తెలిపి వాటిని వెంటనే మార్చి మంచి బియ్యం తీసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత మాట్లాడుతూ పద్ధతి ప్రకారం పుస్తకాలు పంపిణీ చేయాలన్నారు. మిగిలిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయాలని సంబంధిత స్కూల్ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ ను తనిఖీ చేసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు.పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రసాద్, డిఎస్ఓ రాజేశ్వర్, సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ సభ్యులు, ఇంచార్జ్ హెడ్మాస్టర్ సునీత, అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఓఆర్ ముసాయిదాపై సలహాలు ఇవ్వండి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, పాత్రికేయులు, నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించారు. నూతన రెవెన్యూ చట్టం-2024 బిల్లు అంశాలు, తీసుకురావడంలో ప్రభుత్వ ఉద్దేశాన్ని జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దీనిలో భాగంగానే నూతన రెవెన్యూ చట్టం 20 24 ముసాయిదా బిల్లు రూపొందించిందని కలెక్టర్ చెప్పారు. నూతన చట్టం రూపకల్పనలో రైతులను, ప్రజలను మేధావులను భాగస్వామ్యం చేయాలనె ఉద్దేశంతో ప్రభుత్వం వర్క్‌షాప్‌లు నిర్వహించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. రైతులు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చట్టంపై రైతుల అభిప్రాయాలు తీసుకొని చట్టం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సాదా బైనామా చేసే అధికారం డివిజన్ అధికారులకు ఇవ్వాలని, గిఫ్ట్ రిజిస్ట్రేషన్‌లో సర్టిఫికెట్స్ అన్ని అప్లోడ్ చేయాలని, జమాబందీ జరగాలని, ఏ రైతు అప్పిలైన జిల్లా లెవల్లో అయిపోవాలని, గ్రామాల వారీగా రికార్డులు చేపట్టాలని, భూ సమస్యల అప్పిలేటదారిటీ జిల్లా స్థాయిలో ఉండేలా చూడాలని, ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి నియమించాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశానికి రానివారు, నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే ror2024-rev@telangana.gov.in వెబ్సైట్లోనూ అప్లోడ్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, బార అసోసియేషన్ సభ్యులు సోమేశ్, తాసిల్దార్లు, న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బంది, అర్బిట్రేడ్ అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులు, ప్రజా ప్రతినిధులు ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీడీఓ అవార్డు ఒక్కరిది కాదు

- ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి

నవతెలంగాణతో ముఖాముఖి

నవతెలంగాణ-మద్దిరాల

ఉత్తమ ఎంపీడీఓ అవార్డు పొందడం ఒక్కరి కృషితో అయ్యింది కాదని, సమిష్టిగా పంచాయతీ కార్యదర్శులు చేసిన శ్రమతోనే సాధ్యమైందని ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాల్లో భాగంగా మద్దిరాల మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఎం సత్యనారాయణ రెడ్డి ఉత్తమ ఎంపీడీఓగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ ముఖాముఖిలో ఆయన పలు విషయాలు వెల్లడించారు.

ఉత్తమ ఎంపీడీఓగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడంలో మీ అనుభూతి ఎలా ఉంది.?

చాలా ఆనందంగా ఉంది. నాలో ఇంకా బాధ్యత పెరిగింది. ఈ అవార్డు నా ఒక్కరిదే కాదు మండలంలో పని చేస్తున్న మా కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల అందరిదీ.

మీ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలు పరిశుభ్రంగా కనిపిస్తున్నాయని ప్రజల మాట.

గ్రామాల పారిషుధ్యం పరిశుభ్రతలో మా పంచాయతీ కార్యదర్శుల తీవ్రంగా శ్రమిస్తున్నారు. నిరంతరం గ్రామంలో తిరుగుతూ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని భావిస్తూ నీటి గుంటలలో నీరు నిలువ లేకుండా దోమలు నివారణకు ఎప్పటికప్పుడు మందులను పిచికారి చేస్తూ గ్రామ ప్రజలు జబ్బుల బారిన పడకుండా అవగాహన కల్పిస్తున్నారు.

గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా..?

ప్రస్తుతం గ్రామాల్లో సీజనల్ వ్యాదులు వస్తున్నాయని దృష్టికి వచ్చింది, మా సిబ్బంది తో పాటు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో నిరంతరం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి తెలియజేస్తున్నాము.

మా నవతెలంగాణ పత్రిక పట్ల మీ అభిప్రాయం ?

ముందుగా మీకు నవ తెలంగాణ పత్రిక, యాజమాన్యానికి 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు. గ్రామాల్లో ఉన్న సమస్యలను వెతికి సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం పని చేస్తున్న పత్రిక, నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ ధన్యవాదాలు.

రుణమాఫీ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు

నవతెలంగాణ-హుజూర్ నగర్



రైతుల రుణమాఫీకి సంబంధించిన సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు విడుదలైనట్లు వ్యవసాయ అధికారి స్వర్ణ తెలియజేశారు. మండల పరిధిలో ఉన్న అన్ని బ్యాంకులు మరియు సొసైటీలకు సంబంధించి మండల పరిధిలోని ఉన్న మండల అగ్రికల్చర్ అధికారులు పరీక్షిస్తారన్నారు. రైతుల ఇచ్చిన అభ్యంతరాలు సంబంధించి మండల వ్యవసాయ అధికారి ఆ రైతు యొక్క సమాచార పత్రం సిఎల్ డబ్ల్యు పోర్టల్ నుండి రైతులకు అందజేస్తారన్నారు ఒకవేళ గ్రీవెన్స్‌లో ఆధార్ కార్డు తప్పుగా వస్తే వాళ్ల యొక్క ఆధార్ కార్డును తీసుకొని సిఎల్‌డబ్ల్యు పోర్టల్‌లో పొందుపరుస్తామన్నారు. రైతులకు ఆధార్ కార్డు లేకపోతే రేషన్ కార్డు ఓటర్ కార్డు వెహికల్ లైసెన్సు కార్డు ప్రామాణికంగా తీసుకుంటామన్నారు గ్రీవెన్స్ లో కుటుంబ సభ్యుల నిర్ధారణ కాకపోతే అందరి ఆధార్ కార్డు తీసుకొని సి ఎల్ డబ్ల్యు పోర్టల్ లో పొందుపరుస్తామన్నారు రైతు సమాచార పత్రం నందు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం లేదని వస్తే రైతు వద్ద పట్టాదారు పాస్ పుస్తకం తీసుకొని సి ఎల్ డబ్ల్యు లో నమోదు పరుస్తామన్నారు రైతు సమాచార పత్రం నందు ఆధార్ మిస్ మ్యాచ్ అయితే ఆధార్ కార్డులో ఉన్న పేరును పొందుపరుస్తామన్నారు గ్రీవెన్స్ నందు రైతు రుణమాఫీ ప్రిన్సిపల్ అమౌంట్ మరియు వడ్డీ తక్కువ పడినట్లయితే రైతు ఒక దరఖాస్తు ఫారం తీసుకొని వారి యొక్క లోన్ తేదీలను తీసుకొని సి ఎల్ డబ్ల్యులో పొందుపరుస్తామన్నారు. పైన తెలిపిన సమస్యలన్నింటినీ ప్రతిరోజు డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ హైదరాబాద్ వారికి పంపి పరీక్షించడం జరుగుతుందన్నారు.

ప్రయివేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రయివేట్ ఎలక్ట్రికల్ కార్మికుల ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో వారి సమస్యలను పరిష్కరించాలని మండల తహసిల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జే సత్యనారాయణ మండల అధ్యక్షుడు వై సైదారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల మంది ఈ వృత్తిలో ఉండగా జిల్లా వ్యాప్తంగా పదివేలకు పైగా వృత్తిలో పనిచేస్తున్నా రన్నారు ప్రతినిత్యం ఏదో ఒక మూల కార్మికులు ప్రమాదాలకు గురై చనిపోతున్నారని తెలియజేశారు ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వంద కోట్లు కేటాయించాలన్నార చనిపోయిన కార్మికులకు ప్రమాద భీమా ఆరు లక్షల నుండి 10 లక్షలు పెంచాలన్నారు సాధారణ మరణం చెందిన వారికి లక్ష రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు పెంచాలన్నారు పెళ్లి కానక మెటర్నటీ బెనిఫిట్స్ను 30 వేల నుండి 50 వేల వరకు వెంచర్ అన్నారు కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్వహించే వైర్ మాన్ సూపర్ వైజాగ్ పోస్టులకు ఉచిత శిక్షణ ఇవ్వాలన్నారు రెండు పడక గల గదుల ఇళ్లను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం సైదులు నరేష్ కోటయ్య వీరబాబు రవి మల్లయ్య శ్రీనివాసచారి జడ హుస్సేన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | ఆగస్టు 24, 2024 | www.navatelangana.com

జనగాం హైస్కూల్‌లో సీసీ కెమెరాలు ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని జనగాం ఉన్నత పాఠశాలలో, పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ఎస్ఐ జే.జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువకులు, ప్రజలు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. పాఠశాల ప్రాంగణంలో అసాంఘీక కార్య కలాపాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతోమంది మేధావులను అందించిన పాఠశాలను, భవిష్యత్ తరాల కోసం కాపాడుకోవాల్సిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉదయ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

జిల్లాలోని పలు అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో సన్నబియ్యం నాణ్యతను కమిషనర్, పౌరసరఫరాల ఆదేశానుసారం పౌరసరఫరాల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎస్.జగదీశ్‌కుమార్, సహాయపౌరసరఫరాల అధికారి రోజారాణి నేతృత్వంలో పౌరసరఫరాల సాంకేతిక సిబ్బంది పలు హాస్టళ్లు, అంగన్వాడీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు. ఆయాకేంద్రాలలో నిల్వ ఉన్న బియ్యాన్ని పరిశీలించి శాంపిల్స్ తీసుకున్నారు. ఈ పరిశీలన తర్వాత జిల్లాలో సరఫరా చేసిన బియ్యం నాణ్యంగానే ఉన్నాయని, వార్డెన్లు కూడా వాటిని వండేటప్పుడు శుభ్రపరిచి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని తగు సూచనలు చేశారు.



రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

వివిధ బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణాలను షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలో గ్రామీణ వికాస్‌బ్యాంక్ ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు సఫియోద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన మార్గదర్శకాలను తక్షణమే సవరించాలని అన్నారు. రేషన్ కార్డులు, ఐటీ రిటర్న్స్, రీ షెడ్యూల్ లాంటి వాటిని పరిగణలోకి తీసుకోవద్దన్నారు. రుణాలు పూర్తిగా చెల్లించిన వారికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంకులలో మీరు పడుతున్న టెక్నికల్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం చెప్పిన విధంగా 31 వేల కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలన్నారు. బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ అధికారుల చుట్టూ పనులు మానుకొని రైతులు తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు రైతు వేదికల ద్వారా కాకుండా, గ్రామ వేదికల ద్వారా రైతుల యొక్క టెక్నికల్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈనెల 27న భువనగిరి కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో రాజకీయాలకతీతంగా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వేములభిక్షం, డివిజన్ నాయకులు రచ్చగోవర్ధన్, పట్టణశాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణరెడ్డి ,రైతులు పల్లెర్ల బుచ్చయ్య, వాకంటి మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, మాధరవి, మత్స్యగిరి, పులిగిల్లచంద్రయ్య, మర్రి సిద్దయ్య, వెంకటయ్య, సుజాత, కృష్ణమ్మ, లక్ష్మి, పద్మ, సత్తయ్య, కనకయ్య, యాకూబ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎం)లో..

అధికారులు సమయపాలన పాటించాలి

గుండాల: మండలంలోని వివిధ కార్యాలయాల్లో పనిచేసే ఉన్నతాధికారులు,సిబ్బంది సమయపాలన పాటించి ఆయా పనుల కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో రుణమాఫీ కాని వివిధ గ్రామాల రైతులు ఫిర్యాదు చేయటానికి గుండాల రైతు వేదికకు వద్ద వచ్చి తాళం వేసి ఉండడంతో 11గంటల వరకు ఎదురుచూశారు. సీపీఐ(ఎం) గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ఆధ్వర్యంలో రైతు వేదిక ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా జిల్లా వ్యవసాయ అధికారితో మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన మండల వ్యవసాయ అధికారి బదిలీపై వెళ్లిపోగా, ప్రస్తుతం కొత్తగా వచ్చిన వారు, రాష్ట్ర ప్రభుత్వం ఫిర్యాదుల కోసం ప్రకటించిన నోడల్‌అధికారి విధుల్లో చేరలేదని తెలిపారు. అన్నదాతల కష్టాలను అర్థం చేసుకొని మండలంలో అన్ని క్లస్టర్లలలో పనిచేసే వ్యవసాయ సిబ్బందిని మండలకేంద్రంలోని రైతువేదిక వద్ద ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల పట్టాదారు పాసు బుక్కులు, ఆధార్‌కార్డులు, రేషన్ కార్డులలోని సాంకేతికలోపాలను సంబంధిత శాఖ అధికారులు సరిచేసి షరతుల్లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేయాలని విజ్ఞప్తి చేశారు.



గుండాలలో..



గ్రీన్‌గ్రోవ్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చంద్రుని దక్షిణధృవం దగ్గర గతేడాది ఆగస్టు 23న చంద్రయాన్-3 విక్రమ్ ల్యాండర్‌ను దింపిన ఘనత భారతదేశానికి దక్కింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల రాకెట్ల నమూనాలు, విక్రమ్ ల్యాండర్ నమూనాలను తయారుచేసి వాటి పనితీరును చక్కగా ప్రదర్శించి అందరికి వివరించారు. అనంతరం పాఠశాలచైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులు స్ఫూర్తి పొందుతారని తెలిపారు. అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కలుగుతుందన్నారు. పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

25న వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 25 తేదీన ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై భువనగిరి జిల్లా కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి స్మారక భవనంలో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సంఘం అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ కోరారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆవాజ్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై రాజకీయ పార్టీలు దళిత సంఘాలు, మైనారిటీ సంఘాలతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలోనే మూడవ అతిపెద్ద స్థిరాస్తి గలసంస్థగా ఉన్నటువంటి వక్ఫ్ బోర్డు ను పాలకులు ఇప్పటికే నిర్వీర్యం చేశారని , బిల్లు ద్వారా తీసుకువచ్చిన 40 సవరణలు, సంబంధిత వర్గాలతో గాని, మేధావులతో కానీ సంప్రదించకుండా ఏకపక్షంగానిర్ణయం తీసుకున్నారన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టిందని, ప్రధాన రాజకీయపక్షాలు అన్ని ఈ బిల్లును వ్యతిరేకించడం వలన కేంద్ర ప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కి అప్పజెప్పిందని అన్నారు. పేద మైనార్టీ వర్గాల సామాజిక అభివృద్ధి కోసం ఉపయోగించవలసిన ఆస్తులను కబ్జాకోరులకు అప్పజెప్పడం సరి కాదన్నారు.



బ్యాంకులో రైతు మృతి

నవతెలంగాణ-రామన్నపేట

బ్యాంకులో డబ్బులు డిపాజిట్ చేయడానికి వెళ్లి రైతు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండలంలోని మునిపంపుల గ్రామంలోకి శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ఇస్కిల్ల గ్రామానికి చెందిన రైతు పొలిమేర గోపాల్ (72) శుక్రవారం నగరంలోని మునిపంపుల గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంకులో తన ఖాతాలో ఉన్న రూపాయలను తన కొడుకు ఖాతాలోకి ట్రాన్స్ఫర్ చేయడానికి కుటుంబ సభ్యులతో వెళ్లారు. ఓచర్ నింపుతూ ఉండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయారు. గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు, కుటుంబ సభ్యులు సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.



భువనగిరి ఏడీఏగా వెంకటేశ్వర్‌రావు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ఏడీఏగా వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆలేరు ఏడీఏగా పనిచేసిన వెంకటేశ్వర్ రావు బదిలీపై భువనగిరికి వచ్చారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఏడీఏ దేవ్‌సింగ్ నల్లగొండ జిల్లా మిర్యాలగూడకు బదిలీ అయ్యారు.

భోపాల్‌లో మాసాయిపేట వాసి మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శుక్రవారం, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో తన కొడుకును ట్రిపుల్ ఐటీలో జాయిన్ చేసి గురువారం రాత్రి తిరిగి హైదరాబాద్‌కు వస్తుండగా ట్రావెల్స్ బస్సు బోల్తా పడి మాసాయిపేట వాసి బత్తి వెంకటనరసింహారెడ్డి మృతి చెందాడు. మృతుడు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు.



కెమికల్ కంపెనీల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని రామలింగపల్లి పరిధిలో విషపూరితమైన కెమికల్ కంపెనీలు ఉండడంతో గ్రామ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని, వాటి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. మండలంలోని రామలింగపల్లి శివారులో గల ఆప్టిమస్ కెమికల్ ల్యాబ్ అనే రసాయనిక కంపెనీ నుండి వ్యర్థ రసాయనాలతో కూడిన నీళ్లను బయటకు వదలడం వల్ల మూగజీవులు, మృత్యువాత పడుతున్నాయని. పంట పొలాలు నాశనమవుతున్నాయని కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఆప్టిమస్ కెమికల్ కంపెనీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న కెమికల్ వ్యర్థ రసానాలతో కూడిన నీళ్లను బయటికి వదలడంతో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. కెమికల్ కంపెనీల నుండి వెలువడే వ్యర్థ రసాయనిక నీరు చుట్టుపక్కల ఉన్న కుంటలోకి, చెరువులోకి చేరుతున్నాయన్నారు. ముఖ్యంగా రంగాపురం చెరువులోకి చేరి కలుషిత మైందన్నారు. దీంతో చెరువుల్లోని వేలాది చాపలు మృతి వాతో పడుతుందన్నారు. మొన్నటి మొన్న చనిపోయిన చేపలకు గను మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పరిసర ప్రాంతం ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. గతంలో కూడా మండలం చుట్టూ ఉన్నా రసాయనిక కంపెనీల నుండి వెలువడే కెమికల్ నీటిని సేవించిన పాడే గీతలు మృత్యువాత పడ్డాయని. విషయం తెలుసుకున్న రైతులు పలుమార్లు కంపెనీల ముందు మృత్యువాత పడిన మూగజీవాలను ఉంచి ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. ఆ సందర్భంలో కంపెనీ యజమాన్యం నష్టపోయిన రైతులకు ఎంతో కొంత ముట్ట చెప్పి రాజీ కుదుర్చుకుంటున్నారు. కొద్దిపాటి వర్షం కురిస్తేనే కూడా కిలోమీటర్ల మేర రసాయనిక గంధాలు వేస్తుండడంతో అనారోగ్యానికి గురైన ప్రజలు ఆసుపత్రులు పాలవుతున్నారు. పంట పొలాలు, పాడే రైతులు నష్టపోతున్నారని. ఇటువంటి సంఘటనలు ఎన్ని జరుగుతున్నా కూడా అధికారులు నిముక్కు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి బొమ్మలరామారం చుట్టూ ఉన్న రసాయనిక కంపెనీల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం, నాయకులు దేశెట్టి సత్యనారాయణ, ప్యారారం నర్సింహ, ముక్కర్ల పున్నమ్మ, మేకల మంగ, పండుగ భారతమ్మ, బోదాసు నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా నిర్వహణలో బీఎల్ఓల పాత్ర కీలకం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఓటరు జాబితా నిర్వహణలో బీఎల్ఓల పాత్ర చాలా కీలకమైనదని తహసీల్దార్, ఆలేరు అసెంబ్లీ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి పి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 లో భాగంగా శుక్రవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన బూత్ లెవెల్ ఆఫీసర్ల , సూపర్‌వైజర్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా తయారీలో, నిర్వహణలో బిఎల్వోలు తగుజాగ్రతలు పాటించాలన్నారు. స్వేచ్ఛ, నిష్పక్షపాత ఎన్నికల కోసం కచ్చితమైన తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. 18 ఏండ్లు నిండిన పౌరులు ఈ ఏడాది అక్టోబర్ 1 లోపు కొత్త ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ అధికారులు దూడల వెంకటేష్, బద్దం సంజీవరెడ్డి, ఎం.తిరుపతిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, ఆర్ఐ పూర్ణచందర్, రాంప్రసాద్, సూపర్వైజర్లు స్వామి, శ్రీకాంత్ మండలంలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

కేరళ వయనాడ్ వరద బాధితులకు చందన విరాళం అభినందనీయం

- సీఐ అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

కేరళ వయనాడ్ వరద బాధితులకు చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయుల విరాళాల సేకరణ అభినందనీయమని చౌటుప్పల్ సీఐ అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చందన పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సేకరించిన విరాళాల మొత్తం రూ.17వేలను సీఐ అశోక్‌రెడ్డి చేతులమీదుగా చీఫ్ మినిస్టర్ డిస్ట్రెస్ రిలీఫ్‌ఫండ్‌కు అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ వయనాడ్ ప్రాంత ప్రజలు వరదల ద్వారా కొంతమంది చనిపోయారని, కొంతమంది సర్వస్వం కోల్పోయిన వారికి చందన పాఠశాల వారి ఆధ్వర్యంలో తమ వంతుగా సామాజిక బాధ్యతగా విరాళాలు సేకరించినందుకు ప్రశంసించారు. పాఠశాల యాజమాన్యం ఇలాంటి సేవా కార్య క్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీ యమన్నారు. పిల్లలకు చిన్నతనం నుండే ఎదుటివారికి, ఆపదలో ఉన్న వారికి సాయం చేయడం వంటి నైతిక బాధ్యతలను పెంచుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, ఉపాధ్యాయినులు స్వప్న, పద్మ, గీత, రేణుక, జగదీశ్వరి, అర్చన, కవిత, శ్రీలత, రమ, దీప, లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపకారవేతనాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీడీ కార్మికుల కుటుంబాల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఉపకార వేతనాల కొరకు, ఈనెల 31వ తేదీ వరకు ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తులు చేసుకోవచ్చని కేంద్ర కార్మిక శాఖ ఆలేరు ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ ఎస్ నిఖిల తెలిపారు. శుక్రవారం నవ తెలంగాణతో మాట్లాడారు. బీడీ కార్మికులు , లైమ్‌స్టోన్ , డోల మైండ్ , మాంగనీస్ , సినీ పరిశ్రమ , మైకా ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు పిల్లల ఉపకార వేతనాలకు 2024 ,25 సంవత్సరానికి గాను ఉపకార వేతనాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల కోసం ఆగస్టు 31వ తేదీ వరకు, పోస్ట్ మెట్రిక్ ఉపకారణ వేతనాల కోసం అక్టోబర్ 15వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తల్లి ,తండ్రి కార్మిక రంగంలో పనిచేసి ఉండాలని, సంవత్సరాల ఆదాయం పదివేల లోపు ఉండాలని చెప్పారు. ప్రీ మెట్రిక్ విద్యార్థత ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు దరఖాస్తు అర్హులని, పోస్టుమెట్రిక్ 11వ తరగతి నుంచి విద్యా వృత్తి విద్య డిగ్రీ పిజి కోర్సులు ఉపకారం వేతనాల కోసం అనుమతించబడతాయన్నారు. నేషనల్ స్కాలర్షిప్ ఫోర్టల్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డుతో పాటు, బ్యాంక్ ఖాతా పుస్తకం సమర్పించాలన్నారు. ఉపకార వేతనాలని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీఎస్‌సీ సెంటర్ల సైతం దరఖాస్తు చేసుకోవచ్చారన్నారు. మరిన్ని వివరాలకు ఆలేరు కేంద్ర కార్మిక ఆసుపత్రిలో స్వయంగా కలవవచ్చన్నారు.



నేషనల్ స్కాలర్‌షిప్ కోసం

వికలాంగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

అర్హులైన వికలాంగ విద్యార్థిని విద్యార్థులు తమ తమ దరఖాస్తులను భారత ప్రభుత్వం వారు నేషనల్ స్కాలర్‌షిప్ ఫోర్టల్ ద్వారా ప్రీ మెట్రిక్, పోస్ట్‌మెట్రిక్, టాప్ క్లాస్లకు కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు, స్కాలర్షిప్ రెన్యువల్ చేసుకునేవారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ అధికారి కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. www.depwd. gov.in నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ వెబ్‌సైట్, www.scholarships.gov.in లో ఆన్‌లైన్ ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ కొరకు9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 31 ఆగస్టు2024లోపు, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ కొరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరములు చదువుతున్న విద్యార్థులు 31 అక్టోబర్, 2024 వరకు దరఖాస్తు చేసు కోవాలన్నారు. టాప్ క్లాస్ ఎడ్యుకేషన్(డిగ్రీ /పీజీ /డిప్లమా చదువుచున్న విద్యార్థులు టాప్ క్లాస్ స్కాలర్షిప్ కొరకు 31 అక్టోబర్,2024 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

వర్షాకాలంలో అంటువ్యాధులు సంక్రమించకుండా తగిన జాగ్రత్తలు భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. శుక్రవారం భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామంలో ఫ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని ఎంపీఓ దినాకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీస్థలాలు, నీటిగుంతలలో నీరు నిలవకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాతం ప్రదర్శన

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పట్టణకేంద్రంలో షియా ముస్లింసంఘం ఆధ్వర్యంలో ప్రవక్త మహమ్మద్ మనుమడు ఇమామ్ హుస్సేన్ ఆయన అనుచరులు 72 మంది బలిదానాన్ని స్మరిస్తూ పీర్ల పండుగ 40 రోజుల అర్బయిన్ పురస్కరించుకొని శుక్రవారం మాతం ప్రదర్శన ఖిల్లా పీర్లచవడి నుంచి జంఖానగూడెంలోని హజ్రత్ అబ్బాస్ పీర్ల కొట్టమీదుగా ఖాజీ మహల్ పీర్ల చావడి వరకు మాతం ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో యువత కత్తులతో ఎదను బాదుకుంటూ రక్తం చిందిస్తూ విషాధగీతాలను ఆలపిస్తూ ముందుకెళ్లారు. అనంతరం అబ్బాస్ నక్వి ధార్మిక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో షియా సంఘం అధ్యక్షులు సయ్యద్ రజాహుస్సేన్, ప్రధాన కార్యదర్శి కాల్బేహుస్సేన్, హైదర్‌అలీ, తఖీ, సజ్జాద్, అస్గర్, బాసిత్‌అలీ పాల్గొన్నారు.



స్వచ్ఛందసంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- సామాజిక కార్యకర్త కేతావత్ చిరంజీవి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, దాతలు అందించే ఆర్థికసాయానిన సద్వినియోగం చేసుకోవాలని సామాజిక కార్యకర్త కేతావత్ చిరంజీవి అన్నారు. శుక్రవారం భువనగిరి మండలపరిధిలోని ఆకుతోటబావితండా గ్రామంలో ఇటీవల మరణించిన కేతావత్ మంగ్త నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపి, కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ శ్రీ చరణ్ అందించిన రూ.5వేల ఆర్థికసాయాన్ని మృతిని భార్య కేతావత్ రాములమ్మకు అందించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ మురళి, కేతావత్ రాజు నాయక్, ధరావత్‌పాండు, ముడావత్ శ్రీనివాస్, కేతవత్‌మహేందర్, కేతావత్ సుధాకర్, కేతావత్ నరేందర్, కేతావత్ భాషానాయక్, మురళి, సురేష్, భాస్కర్, శివ, కృష్ణ,రవి, సుధాకర్, నాగి శ్రీనివాస్, కేతావత్ పూల్‌సింగ్, బీలు, కృష్ణ, రమేష్, రాజు పాల్గొన్నారు.



నూతన సినిమా పోస్టర్ విడుదల కార్యక్రమ ఆహ్వానపత్రిక అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 25న హైదరాబాదులోని ఫిలింనగర్ సొసైటీ ,రామానాయుడు బిల్డింగులో జరగబోయే నూతన సినిమా పోస్టర్ విడుదల కార్యక్రమానికి ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తాకు, ఉత్తమ నటుడుగా అవార్డు అందుకున్న డాక్టర్ వంగపల్లి ఆంజనేయ స్వామికి, బన్నీ అశ్విత్ బృందం ఆహ్వాన పత్రికను అందజేసింది. శాలువాతో ఘనంగా సన్మానించారు. శ్రీ జగన్మాత రేణుక క్రియేషన్స్ బృంద సభ్యులు. సినిమా డైరెక్టర్ బన్నీ అశ్వంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సినీ నిర్మాతలు లయన్ సామా శ్రీధర్‌గుప్తా, సర్దార్ పంజాల వెంకట్ గౌడ్ , గౌరిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, వెంకట్‌నాయుడు, జూనియర్ నటుడు సామానరేష్, వై .శశాంక్‌గౌడ్, ప్రముఖకవి దాచేపల్లి దేవేందర్‌గుప్తా, ఐవీఫ్ నాయకులు గుండా శ్రీనివాస్, బెలిదె రవికుమార్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



కొడుకు మరణాన్ని తట్టుకోలేక తల్లి మృతి

నవతెలంగాణ-రాజపేట

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కన్న కొడుకు మరణ వార్త తట్టుకోలేని తల్లి తనువు చాలించిన హృదయ విదారక సంఘటన రాజపేట మండలం బేగంపేట గ్రామంలో నెలకొంది. శుక్రవారం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల పెద్దోళ్ల శ్రీనుగౌడ్ (45) 20 రోజులకింద రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ వారం రోజుల కింద మృతి చెందాడు. కండ్లముందే కని పెంచిన కొడుకు కాటికి చేరుకోవడంతో దినదినం కృంగిపోయి మానసికంగా తీవ్ర ఆందోళనకు గురైన తల్లి పెద్దోళ్ల జనమ్మ (65) గురువారం మృతి చెందింది. ఒకే ఇంట్లో వారం రోజుల్లో ఇద్దరు తల్లి కొడుకులు అనుకోకుండా మరణించడం పట్ల గ్రామంలో అధిక సంఖ్యలో ప్రజలు చలించిపోయి కుటుంబానికి సానుభూతి తెలిపారు. జెల్ల పరమేష్‌గౌడ్ యువసేన ఆధ్వర్యంలో వేసి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థికసాయం చేసి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెల్లాపరమేష్ యువసేన సభ్యులు కరుణాకర్, నగేష్, ప్రసాద్, బాలస్వామి, నాగరాజు, భాస్కర్, గణేష్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజారామ్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల కొడంగల్ నుండి ఆలేరు డిగ్రీ కళాశాలకు బదిలీపై వచ్చేసిన ప్రిన్సిపాల్, డాక్టర్ జె రాజారామ్‌ను ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య శుక్రవారం కళాశాల ఆవరణలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు మురళి, చంద్రకుమార్, మని క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



రైతు రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రుణమాఫీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన భువనగిరి మండలం అనంతారం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల ఇచ్చిన హామీ ప్రకారం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు డిసెంబర్ 9 మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి 2 లక్షల రూపాయలు ఒకేసారి రుణమాఫీ చేస్తానని, చెప్పి చేయకపోవడం సరికాదన్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, సరిగ్గా కరెంటు రాకపోవడం వల్ల రైతుల ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పక్కదోవ పట్టిస్తుందని ఆరోపించారు. శాంతియుతంగా తిరుమలగిరిలో సంపూర్ణ రైతు రుణ మాఫీ కోసం ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్ ,దండమైన బాలరాజు, గాజులనవీన్, కావడి నవీన్, శ్రీశైలం, కట్టుకురినరేష్, నగరం నరేష్, మోతె మనోహర్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అంగన్వాడీ, ఆశాలు ఇంటింటి సర్వే

నవతెలంగాణ-పెద్దవూర



ఇంటింటా ఫీవర్ సర్వేలో భాగంగా శుక్రవారం మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు చలకుర్తి, పర్వేదుల, నాయిన వానికుంట తండా, పెద్దవూర, బట్టుగూడెం, గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలంటూ స్థానిక అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు ఇంటింటికి వెళ్లి జ్వర బాధితులు ఎంత మంది వున్నారో సర్వే చేస్తూ సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఈ కా ర్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సట్టు కనకేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-రాజపేట



బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ సోదరుడు సట్టు కనకేష్ ఇటీవల మృతి చెందడంతో కుటుంబాన్ని శుక్రవారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మనోధైర్యం అందించారు.ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరాంరెడ్డి, పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, యువజన అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్, ఆత్మ డివిజన్ చైర్మెన్ మేకవెంకటేశ్వరరెడ్డి, ముల్లగూడెం మాజీ సర్పంచ్ గొడుగురాజు, కొండేటి చెరువు మాజీ సర్పంచ్ చెరుకు విజయకనకయ్య, యువజన నాయకులు గజ్జెల రాజు, పిట్టల వెంకటేష్, మార్క శివ గౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ఆర్డీవో కార్యాలయం వేలంపాటకు హైకోర్టు ఉత్తర్వులు

- ఆర్డీవో విన్నపంతో నెల రోజులు గడువు ఇచ్చిన కోర్టు
- భూ పరిహారం చెల్లింపులో నిర్లక్ష్యంపై కోర్టును ఆశ్రయించిన బాధితుడు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



భూ పరిహారం కేసులో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై బాధితుడు హైకోర్టును ఆశ్రయించడంతో నల్లగొండ ఆర్డీవో కార్యాలయంలోని ఖాళీ స్థలాన్ని వేలం వేసి బాధితునికి నష్టపరిహారం చెల్లించాలని హైకోర్టు తీర్పునిచ్చింది. తమకు నెల సమయం ఇస్తే నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం కోర్టుకు అప్పీల్ చేయడంతో మన్నించిన కోర్టు నెల రోజుల్లో బాధితునికి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ పట్టణంలో పానగల్ బైపాస్ రోడ్డు నిర్మాణ సమయంలో పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ సింగం రామ్మోహన్ నుండి సర్వీస్ రోడ్డు కోసం ప్రభుత్వం 1500 గజాల స్థలాన్ని సేకరించింది. రోడ్డు కోసం స్థలం సేకరించిన సమయంలో ప్రభుత్వం యజమానికి గజానికి 2500 రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించింది. అయితే ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారం న్యాయంగా లేదని నష్టపరిహారాన్ని పెంచాలని బాధితుడు కోర్టుకు వెళ్లడంతో కోర్టు గజానికి 5000 రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే కోర్టు ఇచ్చిన ఆదేశాలను అధికారులు పట్టించుకోకపోవడంతో బాధితుడు తిరిగి కోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు బాధితుడికి నష్టపరిహారం చెల్లించని పక్షంలో ఆర్డీఓ కార్యాలయంలోని ఖాళీ స్థలాన్ని విక్రయించి బాధితునికి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో శుక్రవారం కార్యాలయ ఆవరణను వేలం వేసే క్రమంలో ఆర్డీవో కోర్టును వేడుకోవడంతో మన్నించిన కోర్టు నెల రోజులలో బాధితునికి నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్డీవో కార్యాలయం లోని ఖాళీ స్థలం వేలంపాట వేసే విషయం తాత్కాలికంగా వాయిదా పడింది.

వేలం వేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవమే ... రవి (నల్లగొండ ఆర్డీఓ)

రోడ్డు విస్తరణలో భాగంగా భూమిని కోల్పోయిన బాధితునికి నష్టపరిహారం చెల్లించకపోవడంతో ఆర్డీవో కార్యాలయంలోని ఖాళీ స్థలాన్ని వేలం వేసి బాధితునికి నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిన మాట వాస్తవమే. ఈ భూమిని సేకరించింది మున్సిపాలిటీ వారు. కోర్టు తీర్పు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని తాను స్వయంగా మున్సిపల్ కమిషనర్‌కు 18 సార్లు లేఖలు రాశానని అయినా మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో ఇలాంటి పరిస్థితి తలెత్తింది. సెప్టెంబర్ 23వ తేదీలోగా బాధితునికి నష్టపరిహారం చెల్లిస్తామని కోర్టును వేడుకోవడంతో కోర్టు అంగీకరించి గడువు ఇచ్చింది.

మునిపంపుల-లక్ష్మాపురం బీటీ రోడ్డును నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట



అస్తవ్యస్తంగా మారి కనీసం నడవలేని దుస్థితిలో ఉన్న మునిపంపుల నుండి లక్ష్మాపురం వెళ్లె మట్టి రోడ్డును బీటీరోడ్డుగా మార్చి ప్రజల సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ మునిపంపుల గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మునిపంపుల నుండి లక్ష్మాపురం వరకు వెళ్లే రోడ్డుకు శాశ్వతపరిష్కారం కోసం తార్ రోడ్డు నిర్మాణం చేయాలని చేపట్టిన రిలే నిరహారదీక్షను ఆయన ప్రారంభించారు. దీక్షలో కూర్చున్న నాయకులకు దండలు వేసి మాట్లాడారు.నిత్యం వేలాది మంది నడిచే ఈ ప్రదాన రహదారి మట్టి రోడ్డు వర్షాలకు దెబ్బతిని దశాబ్దాలుగా గుంతల మయంగా మారి ప్రయాణాలు నరకయాతనగా మారుతుందన్నారు. మునిపంపుల మధిర గ్రామమైన బోటిమీద గూడం ప్రజలు గ్రామంలోకి అవసరాల నిమిత్తం రావాలంటే బురదతో సావాసం చేయాల్సి వస్తుందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, గీత కార్మికులు, మత్స్యకారులు ప్రతిరోజు ఈ రహదారి లోనే వెళ్తారన్నారు. అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ రావాలన్నా, పాఠశాల విద్యార్థులకు బస్సు రావాలన్నా వచ్చే పరిస్థితి లేదన్నారు. అనేక ఏండ్లుగా ప్రజలు పోరాడుతున్నా పాలకులు పెడచెవిన పెడుతూ రోడ్డు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ విమర్శించారు. ప్రజలు ప్రశ్నించినప్పుడల్లా గుంతల్లో తాత్కాలికంగా మట్టి పోయించి చేతులు జరుపుకుంటున్నారు తప్ప బిటి రోడ్డు మాత్రం వేయడం లేదని విమర్శించారు.ప్రజా సమస్యపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని వెంటనే బీటీరోడ్డుకు నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కరించాలని, సంబంధిత అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో దీక్షా మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కల్లూరి నగేశ్, జంపాల అండాలు, శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, నాయకులు జోగుల శ్రీనివాస్, తాళ్ళపల్లిజితేందర్, నోములరమేష్, తొలుపునూరి చంద్రశేఖర్, గంటెపాక శివకుమార్, బూడిద భిక్షం, జంపాల ఉమాపతి, మేడి బాషయ్య, అప్పం సురేందర్, సిరిశాల యాదగిరి, తుర్కపల్లి నరేష్, ఆకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్.. నలుగురు నర్సులపై చర్యలు

- అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర
- కొనసాగుతున్న పూర్తిస్థాయి విచారణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



గురువారం రాత్రి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో కుర్చీలో ప్రసవం జరిగిన సంఘటనపై పూర్తి విచారణ జరుపుతున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు శుక్రవారం ఆయన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి కుర్చీలో ప్రసవించిన అశ్విని,వారి కుటుంబ సభ్యులతో ముఖాముఖి మాట్లాడి పూర్తి వివారాలు తెలుసుకున్నారు. అంతేకాక ఆసుపత్రి పర్యవేక్షకులు, ఆర్ఎంఓ, డ్యూటీ డాక్టర్‌లతో సంఘటన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గురువారం రాత్రి నల్గొండ ప్రధాన ఆసుపత్రిలో ప్రసవం జరిగినట్లు జిల్లా యంత్రాంగం దృష్టికి రాగానే ఆసుపత్రి డాక్టర్లను అప్రమత్తం చేశామని తెలిపారు.ప్రస్తుతం తల్లి,బిడ్డలు ఆరోగ్యంగా, క్షేమంగా ఉన్నట్టు తెలిపారు. నల్గొండ జిల్లా నెరేడుగొమ్ము మండలానికి చెందిన నల్లవెల్లి అశ్విని గురువారం రాత్రి 10 గంటల సమయంలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసవానికి వెళ్లిన సందర్భంలో అక్కడ డాక్టర్ లేనందున డ్యూటీలో ఉన్న నర్సులు అంబులెన్స్ ను ఏర్పాటు చేసి నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు తెలిసిందని వెల్లడించారు. గర్భిణీ అశ్విని అంబులెన్స్‌లో తన కుటుంబ సభ్యులతో నల్గొండ ప్రభుత్వాసుపత్రికి రాత్రి సుమారు 12:30 గంటలకు వచ్చిందని, ఆ సమయంలో డ్యూటీ డాక్టర్ నిఖిత, డ్యూటీలో ఉన్న నర్సులు అశ్వినిని పరీక్షించి ప్రసవానికి ఇంకా సమయం ఉందని గుర్తించడం, అంతేకాక నొప్పులు ఆగి ఆగి వస్తుండడాన్ని గమనించి లేబర్ రూమ్ కి తీసుకెళ్లి డ్రెస్ మార్చు కోమని చెప్పారని, 30 నిమిషాల తర్వాత రెండోసారి బిపి పరీక్షించి ప్రసవానికి ఇంకా సమయం ఉన్నందున వైద్య నిబంధనల ప్రకారం నడవమని చెప్పారని తెలిపారు. రాత్రి సుమారు రెండు గంటల సమయంలో అశ్విని మళ్ళీ నడుస్తున్న క్రమంలో లేబర్ రూమ్ ముందు నొప్పి రావడంతో అక్కడే ఉన్న కుర్చీలో కూర్చోగా వెంటనే ప్రసవం అయి బిడ్డ బయటకు వచ్చేసిందని, అక్కడే ఉన్న అశ్విని తల్లి బిడ్డను గట్టిగా పట్టుకుని వెంటనే డాక్టర్ను పిలువగా నర్సులు వచ్చి వైద్య సేవలు అందించారని, బిడ్డకు ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపారు. అయితే ఇలాంటి సందర్భాలలో అనుభవం ఉన్న వారి సహాయం లేకుండా నడవమని సలహా ఇచ్చిన నర్సు లేదా ఇతరుల ప్రోత్సాహంతో నే ఇలాంటి సంఘటన జరిగినట్లు గుర్తించామని, దీనికి బాధ్యులైన డ్యూటీ డాక్టర్ నిఖిత, స్టాఫ్ నర్సులు ప్రమీల, ఉమ, పద్మ ,సుజాతలకు సోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. దీనిపై వారి సమాధానం వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకొనున్నట్లు ఆయన వెల్లడించారు. అంతేకాక గురువారం రాత్రి డ్యూటీ లో ఉండాల్సిన దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ శాంతి స్వరూప డ్యూటీలో ఉండకపోగా, అందుబాటులో లేకపోవడం,ఈ విషయమై నర్సులు మాట్లాడగా అనస్తేసియా డాక్టర్ లేనందువల్ల గర్భిణీని ప్రసవం కోసం నల్గొండకు పంపించినట్లు తెలిపారని,ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన డ్యూటీ డాక్టర్ శాంతి స్వరూపతో పాటు, విధుల్లో ఉన్న స్టాఫ్ నర్సులు విజయలక్ష్మి ,సైదమ్మమౌనిక, సరితలను సస్పెండ్ చేయాలని డిసిహెచ్ ఎస్ ను ఆదేశించినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు తాను ప్రాథమిక నివేదికను సమర్పించామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్‌తో పాటు, నలుగురు నర్సులపై చర్యలకు ఆదేశాలు ఇచ్చామని ఆయన వెల్లడించారు.

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు...

ప్రభుత్వ ఆస్పత్రులలోనే పసవాలు జరగాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ప్రసవాల విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచే దిశగా ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేస్తున్నామని, ప్రైవేట్ ఆస్పత్రులలో 80 శాతం సిజేరియన్ ప్రసవాలవుతుండగా, ప్రభుత్వ ఆసుపత్రులలో 50 శాతం కన్నా తక్కువున్నాయని,ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలే ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. సాధారణ,సిజేరియన్ అన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అయితే డాక్టర్లు, అనెస్తీషియా ఇతర సర్జన్ ల కొరతను తీర్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలోని నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రులతో 24 గంటలు సేవలందించేలా చూస్తున్నామన్నారు. ఇటీవలి ట్రాన్స్‌ఫర్ల సందర్భంగా ఆరుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు జిల్లా ఆసుపత్రి నుండి బదిలీ కాగా, వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా తిరిగి భర్తీ చేసుకుంటున్నామని తెలిపారు.సంఘటన జరిగిన రోజు రాత్రి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మొత్తం 9 ప్రసవాలు జరిగాయని,నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోజువారి ఆరోగ్య సేవల పరిస్థితి పై ప్రత్యేక నిఘ ఉంచడం జరిగిందని,వైద్య సేవల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యల తీసుకుంటున్నామని వెల్లడించారు.

బీఆర్ఎస్ నాయకులపై ఎమ్మెల్యే సామేలు ఫైర్

- దాడిలో గాయపడిన పలువురికి పరామర్శ, ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తిరుమలగిరి



'త్యాగాల తెలంగాణలో భోగాలు అనుభవించిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే దివాలాకోరు తనంతో తిన్నదంతా కక్కిస్తారనే భయానికి లోనవుతూ చిల్లర కార్యక్రమాలు చేపట్టి శాంతియుతంగా ఉన్న తుంగతుర్తి నియోజకవర్గంలో అల్లర్లు సృష్టిస్తున్నారు' అని బీఆర్ఎస్ నాయకులపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్రంగా మండిపడ్డారు. తిరుమలగిరి చౌరస్తాలో గురువారం జరిగిన బీఆర్ఎస్-కాంగ్రెస్ పరస్పరదాడుల్లో గాయాలపాలైన కాంగ్రెస్ కార్యకర్తలను శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని స్వాతి హాస్పిటల్లో పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. తదనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారని ప్రశ్నించారు. దోసుకోవడం తప్ప.. చేసిన అభివృద్ధి ఏమిటో బహిరంగ చర్చకు వచ్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేశారన్నారు. మంత్రిగా పనిచేసిన జగదీశ్వర్ రెడ్డి సొంత నియోజకవర్గమైన తుంగతుర్తికి ఏమి అభివృద్ధి చేయించాడో తెలుపాలన్నారు. కాంగ్రెస్ పెద్దలపైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైన నోటికి వచ్చినట్టు మాట్లాడితే నాలుక చీరేస్తామని ఘాటుగా విమర్శించారు. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తప్పుడు అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. రైతులకు రుణమాఫీ పై ఎలాంటి అపోహలు వద్దని ఎవరికైనా రుణమాఫీ కాలేదంటే..కలెక్టర్ కు గానీ మండల వ్యవసాయ అధికారి కానీ దరఖాస్తు చేసుకొని ఏవైనా సాంకేతిక లోపాలతో జాప్యం జరిగివుంటే సరి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 401 కోట్ల 41 లక్షల 69,970 రూపాయల రుణమాఫీ జరిగిందని, తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 35వేల రైతాంగానికి రైతు రుణమాఫీ జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతని రైతుల పక్షాన నిలబడుతుందని ప్రజా పాలనలో సంక్షేమమే ధ్యేయంగా ముందుకు పోతుందని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు,పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్,కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల అధ్యక్షుడు వై. నరేష్,మూల అశోక్ రెడ్డి,సుంకరి జనార్ధన్,పాలకుర్తి రాజయ్య, వార్డు కౌన్సిలర్లు,ఆయా మండలాల అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఎవరూ రాకపోవడంతో గ్రామసభ వాయిదా

- గ్రామసభ సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శి
- పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీవో

నవతెలంగాణ-నాంపల్లి



గ్రామాలలో సమస్యలను పరిష్కరించడం కోసం విధిగా రెండు నెలలకు ఒకసారి గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించి ప్రజల నుండి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయవలసిన పంచాయతీ అధికారులు గ్రామసభలు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్ర గ్రామపంచాయతీలో గ్రామసభ ఉండగా గ్రామసభకు ముందస్తుగా గ్రామంలో డప్పు చాటింపు చేయించవలసిన పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతో చాటింపు చేయించకపోవడంతో గ్రామసభకు ఒక్కరు కూడా రాలేదు. ఉదయం 10:30 గంటల నుండి 11 గంటల వరకు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిని, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ రెడ్డి ప్రజలు వస్తారని ఎదురు చూసి ఎవరు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శి డప్పు డబ్బు చాటింపు వేయించలేదని గ్రామసభ ప్రజలకు సమాచారం ఇవ్వలేదని తెలుసుకొని పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు నెలల క్రితం నిర్వహించిన గ్రామసభకు కూడా కేవలం ఐదు మంది మాత్రమే హాజరైనట్లుగా గ్రామ సభ రిజిస్టర్ లో సంతకాలు ఉన్నాయి. అప్పుడు కూడా మరొక తేదీ ప్రకటించి గ్రామసభ నిర్వహించవలసి ఉండగా మళ్లీ గ్రామసభ నిర్వహించలేదు. ఒకటి రెండు రోజులలో గ్రామసభ తేదీ ప్రకటించి గ్రామసభలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకుని మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు గ్రామ సభకు పిలిపించాలని ఆదేశించారు.

విద్యార్థులకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- డీఎస్పీ రాజశేఖర్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచిగా చదువుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక కెఎంఎం డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మిషన్ పరివర్తన్ ప్రోగ్రాంపై ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. మాదకద్రవ్యాలను సేవించినా, అమ్మినా చట్టరిత్యా నేరమని, అట్టి వివరాలను పోలీసులకు సమాచారం అందిస్తే వారి పేర్లు వెల్లడించమన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా షీటీం, డయల్ 100 ప్రాముఖ్యత వంటి వాటి గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో టూటౌన్ సీఐ నాగార్జున, వన్ టౌన్ ఎస్ఐలు సుధీర్‌కుమార్, శేఖర్‌లు పాల్గొన్నారు.

యువత ముత్తు పదార్థాలు దూరంగా ఉండాలి

చండూరు: యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారం అవుతుందని సీఐ వెంకట్ తెలిపారు. శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్, అంతంపేట గ్రామంలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. యువత మత్తు మందు వాడడం వల్ల శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకుంటాయని , యువత బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఐత రాజు హనుమంతు ,ఐలయ్య, శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు జయప్రద తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

నవతెలంగాణ-పెద్దవూర



ఉద్యోగ, ఉపాధ్యాయులకు గుది బండగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు దింతిరెడ్డి పంకజ్ రెడ్డి అన్నారు. తెలంగాణ స్టేట్ సెంట్రల్ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం పెద్దవూర మండల ప్రజా పరిషత్,పెద్దవూరజెడ్పి హెచ్ ఎస్ పాఠశాల లో సీపీస్ కి వ్యతిరేకంగా భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి బ్లాక్ డే నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీపీస్ కి సంబంధించిన జీఓ ఎంఎస్ నంబర్ 28 ప్రతులను దహనం చేస్తూ నిరసనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మురళి, సూపరింటెండెంట్ హఫీజ్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, అనిల్ కుమార్, అరవింద్ రెడ్డి, రాము, రమాదేవి,ఏ.శ్రీనివాస్, హైమావతి, కలమ్మ చంద్రమని, పంచాయతి కార్యదర్శులు నాగిరెడ్డి,శ్యామసుందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు ,రజిత, మునీర్, తదితరులు పాల్గొన్నారు.

తడకమళ్ల పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



శిథిలావస్థలో ఉన్న మండలంలోని తడకమళ్ల ప్రాథమిక పాఠశాల తరగతి గదులను ఎంపీడీవో శేషగిరిశర్మ శుక్రవారం సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న నాలుగు తరగతి గదులను ఖాళీ చేయించి నిర్మాణంలో ఉన్న తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చొనే విధంగా చర్యలు తీసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో గ్రామపంచాయతీ సిబ్బంది నిల్వ నీటిని తొలగించాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న గదుల్లో విద్యార్థులను కూర్చొబెట్టకూడదని ప్రధానోపాధ్యాయునికి సూచించారు. వర్షాలు కురుస్తున్నందున ప్రహరీ గోడల వద్ద, విద్యుత్ స్తంబాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయనతోపాటు ఎంఈవో బాలాజీనాయక్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కరెంటు కోతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

- ప్రజలకు జవాబుదారీతనంగా లేని లైన్‌మెన్‌ల పట్ల చర్య తీసుకోవాలి
- నేరేడుచర్ల విద్యుత్ ఏఈకి సీపీఐ వినతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలు అడ్డూఅదుపూ లేని కరెంటు కోతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని కరెంటు కోతలు నివారించేందుకు విద్యుత్ ఏఈ చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన నేరేడుచర్ల విద్యుత్ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడారు. అసలే తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్నారని, విపరీతమైన దోమల వల్ల చికున్ గున్యా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఓ పక్క ప్రభుత్వ దవాఖానాల్లో సరైన వైద్యం మందులు ల్యాబ్ లు అందుబాటులో లేక ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటే టెస్టుల పేరిట మందుల పేరిట వేలాది రూపాయలు రోగుల నుంచి దోపిడి చేస్తున్నారని, మెడికల్ మాఫియా రింగ్ లా ఏర్పడి స్థానిక ఆర్ మ్ పి డాక్టర్ల ద్వారా పేషెంట్లను రప్పించుకుని వారి ఇల్లు, వళ్ళు గుల్ల చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అయినదానికి కానిదానికి చీటికిమాటికి కరెంటు కోతలు విధిస్తున్నారని, గత వారం రోజులుగా రోజుకు 20 నుంచి 25 సార్లు కరెంటు తీసివేస్తున్నారని, ముఖ్యంగా రాత్రి వేళలో కరెంటు పోతే తిరిగి ఎప్పుడోస్తుందో తెలియదని పరిస్థితి నేరేడుచర్లలో నెలకొని ఉన్నదని, జీతాలు తీసుకొని ప్రజలకు సర్వీసు అందించలేని ఉద్యోగులు ట్రాన్స్ఫర్ చేయించుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లాలని లేదా ఉద్యోగాలకు రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఊదర వెంకన్న, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, కటికోల వెంకన్న , కొండా నవీన్ పాల్గొన్నారు.

రాములు స్ఫూర్తితో ప్రజాఉద్యమాలు నిర్వహిస్తాం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



అమరజీవి కుర్లపల్లి రాములు 18వ వర్ధంతి నేలపట్ల గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాదేవీ సైదులు మాట్లాడుతూ కుర్లపల్లి రాములు చనిపోయి 18 ఏండ్లవుతున్నా ప్రజల గుండెల్లో ఇప్పటికీ బతికే ఉన్నారన్నారు. నేలపట్ల గ్రామంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ కూలి పోరాటాలు నిర్మించడంలో ప్రధాన భూమిక పోషించారని తెలిపారు.అంతకుముందు రాములు చిత్రపటానికి పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు బత్తులశంకర్, నాయకులు బుట్టి కృష్ణ,దబ్బటి బక్కయ్య,సంజీవ,పబ్బతి వెంకటేశం,తడక చంద్రశేఖర్,కుర్లపల్లి సైదులు,కుర్లపల్లి గంగాధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన వ్యక్తులను ఓటరుగా నమోదు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



అర్హులైన వ్యక్తులను ఓటరుగా నమోదు చేయాలని తహసీల్దార్, ఏఈఆర్ఓ హరిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక కెఎంఎం డిగ్రీ కళాశాలలో మిర్యాలగూడ పట్టణ, మండల పరిధిలోని ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, బీఎల్ఓ ఆప్ విషయాలపై బూత్ లెవెల్ ఆఫీసర్స్, బూత్ లెవెల్ సూపర్వైజర్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని అధికరణ 324, 325, 326 ప్రకారం ,ఎన్నికల సంఘ నియమావళిని అనుసరించి 01/01/2025 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అందుకే స్పెషల్ సమ్మరీ రివిజన్) ఏర్పాటు చేసి బీఎల్ఓలకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు. ప్రతి బీఎల్ఓ మీ ప్రాంతంలో ఉన్న అన్ని విషయాలపై సమగ్రమైనటువంటి అవగాహన కలిగి ఉండి ఫామ్ 6,7,8 లకు సంబంధించిన ఓటర్ల నమోదు పై అవగాహన ఏర్పరచుకొని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నాయబ్ తహసీల్దార్ కల్పన జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, పోలెబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, చింతకాయల రామచంద్రు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, రామకృష్ణ, భాష, ఫణి, సూపర్వైజర్లు, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందందరికీ రుణ మాఫీ



నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీలక్ష్మి శుక్రవారం చింతపల్లి ప్రాధమిక సహకార కేంద్రం, ఎస్‌బీఐబ్యాంకులను సందర్శించి రైతుల రుణమాఫీ,రెన్యువల్స్ గురించి వివరాలు తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి 2 లక్షల రుణాలు దాటిన రైతులదరికి రుణమాఫీ జరుగుతుందని దానికి సంబందించిన నిబంధనలు ప్రభుత్వం నుండి త్వరలో వస్తాయని తెలిపారు.అనంతరం రైతువేదికను సందర్శించారు. మండలంలో రైతులకు సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నాయని సూచించారు. ఆమె వెంట ఎంఏఓ శ్రావణ కుమారి, ఏఈఓ మౌనిక వున్నారు.

పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నిరుపేదలకు, అంధులకు, అనారోగ్యంతో భారిన పడిన వారికి, మానసిక వికలాంగులకు, వితంతువులకు మొత్తం 67 మందికి స్థానిక విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో పాస్టర్, సామాజిక కార్యకర్త ధీరావత్ హన్యా నాయక్ శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రార్ధన మందిరం నిర్వాహకులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి కంచర్ల భూపాల్ రెడ్డికి లేదు



- ఓటమితో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు
- వ్యక్తిగత విమర్శలు చేస్తే ఉరికిచ్చి కొడతాం
- విలేకరుల సమావేశంలో గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి,అర్హత నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి లేదని నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకూరి రమేష్,నల్లగొండ, తిప్పర్తి, కనగల్ మాజీ జడ్పీటీసీలు వంగూరి లక్ష్మయ్య, పాశం రామ్ రెడ్డి, నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఆయన చేసిన వ్యక్తిగత విమర్శనులను తీవ్రంగా ఖండించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై మరోసారి వ్యక్తిగత దూషణలు చేస్తే కంచర్ల భూపాల్ రెడ్డిని ఉరికిచ్చి కొడతామని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు, అదేవిధంగా క్లాక్ టవర్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ధర్నా కార్యక్రమంలో కంచర్ల భూపాల్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై నోటి దురుసుతో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడాడన్నారు. పట్టణంలో అక్రమంగా కట్టిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం సంగతి ప్రభుత్వ అధికారులు చూసుకుంటారని అన్నారు. ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు, ధర్నాలు చేసుకునే హక్కు ఉంటుంది కానీ స్థాయిని మరిచి మంత్రి కోమటిరెడ్డిని విమర్శిస్తే బట్టలూడదీసి కొడతామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్లు వేయించింది.. సబ్ స్టేషన్లు నిర్మించింది.. కాలువలు నిర్మించింది మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డేనని స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 54 వేల ఓట్ల మెజార్టీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డిని గెలిపించి భూపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పిన ఇంకా సిగ్గు రాలేదని విమర్శించారు. ఆయన నోటి దుర్భువలన ప్రజలు, ఎంతోమంది పార్టీ నేతలు దూరమైన ఇంకా తన వైఖరి మార్చుకోలేదని వ్యాఖ్యానించారు.ఇప్పటికైనా ఆయన తన భాష మార్చుకోవాలని హితువు పలికారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ ఎంపీపీ మనిమద్దే సుమన్, కౌన్సిలర్లు ఖయ్యూం బేగ్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, ఏర్పుల రవి, నాయకులు కత్తుల కోటి, వంగాల అనిల్ రెడ్డి, గురిజ వెంకన్న, నాగేశ్వర్ రావు, జూలకంటి సైదిరెడ్డి,గాలి నాగరాజు, వెంకన్న, గణేష్, మామిడి కార్తీక్, పోలే జయకుమార్, గిరి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కావొద్దు

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

రాష్ట్ర ముఖ్యమంత్రి జూలై నెలలో పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేస్తామని రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని ప్రకటనలు చేసిన ఆచరణలో శూన్యంగా ఉన్నాయని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లాకేంద్రంలోని శ్రీ చైతన్యజూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై సంక్షేమహాస్టల్‌లో సంరక్షణకై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే సమరభేరి సైకిల్ యాత్ర ప్రారంభ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన విద్యార్థుల సమస్యలు తీరుతలేవనిన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో రూ.8000 కోట్ల స్కాలర్‌షిప్‌లు,ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భావనాలు లేక, కాలమెళ్లదీస్తున్నారని విమర్శించారు.ఏ ప్రభుత్వమైనా ప్రకటనలకే పరిమితం అవుతున్నది తప్ప ఆచరణలో శూన్యంగా కనిపిస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్కాలర్షిప్ష విడుదల చేస్తామని చెప్పిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని వారు కోరారు. జిల్లా కేంద్రంలో అనేక విద్యార్థులు చదువుకోవటానికి వస్తున్నారని కనీసం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల లేకపోవడం శోచనీయమన్నారు.దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగిపోయాయన్నారు. కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన దాడిని విద్యార్థులు లోకమంతా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనంరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియా రాజు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుకుట్ల శివాని, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి ఈర్లరాహుల్, జిల్లా కమిటీ సభ్యులు తిగుళ్ల శ్రీనివాస్, ధీరావత్ జగన్, మైసొల్ల నరేందర్, పుట్టల ఉదయ్, కందుల నాగరాజు, కంతి విక్రమ్ విగ్నేష్, సురేష్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని 12వ వార్డుకు చెందిన అనంతుల వినయ్ కుమార్ గౌడ్ శుక్రవారం అకాల మృతి చెందారు. మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, కొండ నాగయ్య గౌడ్ ట్రస్టు చైర్మన్ కొండ శ్రీను వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండ నాగయ్య గౌడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట కౌన్సిలర్ బానోత్ వెంకన్న, నాయకులు మాచర్ల సైదులు, గుడుగుంట్ల బుచ్చిరాములు గౌడ్, యేషబోయిన కొమరయ్య యాదవ్, వంటేపాక వెంకన్న ఉన్నారు.

'మంత్రిని విమర్శించే స్థాయి వారికి లేదు'



నవతెలంగాణ-తిరుమలగిరి

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత గ్రామంలో ఏం చేయలేదని పత్రికలలో ఆరోపణలు చేసే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్ర యాదగిరి అన్నారు. శుక్రవారం మండలంలోని తాటిపాముల గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తంకుమార్ రెడ్డి దేశానికి సేవ చేసిన వ్యక్తి అని తన సొంత నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన మంత్రి అన్నారు. కమిషన్‌లకు కక్కుర్తి పడి సంపాదన కోసం ఆరాటపడే వ్యక్తి కాదని, అది బీఆర్ఎస్ నాయకులు గుర్తు ఎరగాలని చెప్పారు. తాటిపాముల గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించింది ఉత్తంకుమార్ రెడ్డి అని, విద్యుత్ సమస్య ఉంటే ఇప్పటికే 25కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను గ్రామంలో ఇటీవలనే బిగించారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ, నాయిని నర్సయ్య కాల్ కృష్ణయ్య, వీరస్వామి, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జెండా విద్యార్థులకు అండ



- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు

నాగార్జునసాగర్:ఏఐఎస్ఎఫ్ జెండా విద్యార్థులకు అండ అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు.శుక్రవారం ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల సందర్భంగా నాగార్జున సాగర్ మున్సిపల్ కేంద్రంలోని హిల్ కాలనీ బస్ స్టాండ్ దగ్గర ఆ సంఘంనాగార్జున సాగర్ మండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 89వ వార్షికోత్సవాల వేడుకలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. శాస్త్రీయ విద్య విధానం అమలు, విద్యా కాషాయకరణ కు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ శోభన్ బాబు,డివిజన్ ఆఫీస్బేరర్స్ జటావత్ పవన్, రూపావత్ విష్ణు, రామావత్ శ్రీకాంత్,విజయ్, శివశంకర్, నాయకులు వరప్రసాద్, శివ, సిద్ధు, రవి, జయ, మానస, అక్షయ, శిరీష, ఉమామహేష్ తదితరులు ఉన్నారు.



రాచకొండ రైతులకు కొత్త పాస్‌బుక్కులు ఇవ్వాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

తరతరాలుగా రాచకొండ ప్రాంతంలో సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు వెంటనే కొత్త పాస్‌బుక్కులు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలోని అమరవీరుల స్మారకభవనంలో చింతకాయల నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.భూ ప్రక్షాళన పేరుతో నూతన పాసుబుక్కులు ఇవ్వకుండా ఎంతకాలం ఆపుతారని ప్రశ్నించారు.కేంద్రం 70,80 ఏండ్లుగా రాచకొండ ప్రాంతంలోని సర్వే నంబర్ 273,106,192 లోని భూములను నారాయణపురం,చౌటుప్పల్, రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఆరుట్లమండలాలకు సంబంధించి అనేక గ్రామాలకు చెందిన గిరిజనులు,దళితులు,పేదలు వేలాదిఎకరాల వేలాదిమంది పోరాటం చేసి సాధించుకున్న భూములకు నాటి ప్రభుత్వం పట్టాలు, పాస్‌బుక్కులు ఇచ్చి పహాణీలు ఇచ్చిందన్నారు.కేసీఆర్ ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన పేరుతో రాచకొండ రైతులకు నూతన పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వలేదన్నారు.రాచకొండ ప్రాంతంలో 30 వేల ఎకరాల్లో పదివేల ఎకరాలకు పైగా భూమి సాగులో ఉన్నదని అందులో గత ప్రభుత్వాలు 1000 ఎకరాలకు పైగా పేదలకు పట్టాలిచ్చారని బీఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిందని ఇప్పటికైనా తిరిగి వారందరికీ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నూతన పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆయా గ్రామాలకు సంబంధించిన భూ సాగుదారులను సమీకరించి పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు, సీఐటీయూ జిల్లా కోశాధికా దోనూరి నర్సిరెడ్డి, సంఘం జిల్లా సహాయకార్యదర్శి గుంటోజు శ్రీనివాస్‌చారి,జిల్లా కమిటీ సభ్యులు పిట్ట రాములు, మండల కమిటీ సభ్యులు జనిగల నర్సింహ, గాజులఅంజయ్య, సిలువేరు గాలయ్య, బొడ్డుపల్లి లాలయ్య, ఉడత గాలయ్య, కుక్కల అంజయ్య, కోల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

భవనం కూల్చివేతకు ఆదేశాలు

నవతెలంగాణ-మునగాల

మండల కేంద్రంలోని పురాతన ప్రభుత్వ వైద్యశాలను కూల్చివేయాలని ఆర్అండ్‌బి అధికారులు వైద్య ఆరోగ్య శాఖకు సిఫారసు చేశారు. ఈ విషయమై సామాజిక కార్యకర్త గంధం సైదులు రెండు రోజుల క్రితం కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ శుక్రవారం బిల్డింగ్ కూల్చివేతకు అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు సైదులు చెప్పారు. తన వినతిని స్వీకరించి భవన కూల్చివేతకు చర్యలు చేపట్టిన సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

యాదగిరిగుట్ట దేవస్థానంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.చింతల శివ,లావుడియా రాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర. శుక్రవారం యాదగిరిగుట్టకు చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రపంచ పుణ్య క్షేత్రాల్లో ఒకటిగా పేరు గాంచిన యాదగిరిగుట్ట దేవస్థానంలో స్థానికులకు ఉద్యోగ అవకశాలివ్వకుండా, స్థానికులు డిగ్రీలు,పీజీలు జీలు ఎంత చదివినా ప్రభుత్వ ఉద్యోగులు రాకున్నా, పక్కనే ఉన్న పుణ్యక్షేత్రంలో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. యాదగిరిగుట్టలో ఉన్న సంక్షేమహాస్టల్ పూర్తిగా శిథిలావస్థకు చేరిందన్నారు.సంక్షేమహాస్టల్‌లో రెగ్యులర్‌గా కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న రూ.8200 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృంద సభ్యులు శివాని,రాహుల్,శ్రీనివాస్,జగన్ నాగరాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలించాలని ర్యాలీ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

గంజాయి మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలుద్దాం అని నినాదంతో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో శుక్రవారం గంజాయికి వ్యతిరేకంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశ్వరరావు ఇన్చార్జ్ ఎంపీడీవో బి సుధాకర్ డిపిఎం ఏపీఎం శ్రీదేవి, ఉపాధి హామీ పథకం ఏపీఓ యాదయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంజలి, సరిత, సీసీలు, వివోలు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-పెద్దవూర

రుణ మాఫీ గాని రైతులకు వెంటనే మాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దుబ్బరామచంద్రయ్యఅన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ అహర్నిశలు పనిచేసే రైతన్న ఆరుగాలం కష్టపడి పంటను తీసి అందరికీ అన్నం పెట్టే రైతన్న లా కష్టసుఖాలను తెలుసుకొని ప్రభుత్వము వారికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతే రాజు అని పేరు గల రైతు ఒడిదునుకుల పాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిలాగా వ్యవహరిస్తుస్తూ రుణమాఫీ అయిన రైతులకు కూడా సకాలంలో అమౌంటు వారికి ఇవ్వకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా రైతుబంధు సకాలంలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు దోరేపల్లి మల్లయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గయ్య, దత్తు, శివాజీ, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

జీవో 28 ప్రతుల దహనం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణలో సిపిఎస్ విధానాన్ని కొనసాగిస్తూ గత ప్రభుత్వంలో కేసీఆర్ కేంద్రంతో రహస్యంగా అగ్రిమెంట్ చేసుకుని జీవో 28ని జారి చేసిన ఆగస్టు 23ను ఉద్యోగుల పాలిట చీకటి దినంగా భావిస్తూ తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట 28 జీవో ప్రతులను దహనం చేశారు. ఆ సంఘం జిలా అధ్యక్షులు శిరందాసు రామదాసు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ టీఎస్ సిపిఎస్‌ఈయు ఆధ్వర్యంలో గత దశాబ్ద కాలంగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకుని పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళా కన్వీనర్ వల్లపుదాసు భూలక్ష్మి, కొరివి కృష్ణ, ప్రవీణ్ సోమనాథ్, అనిల్,శరత్,మచ్చ రఘు,రేణుక,జ్యోతి భద్రయ్య, శ్రీనివాస్, శివకుమార్ సంతోష్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : 28 జీవో ను రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆగస్టు 23ని బ్లాక్ డేగా భావిస్తున్నామని,28 జీవోని రద్దుచేసి ఓపీఎస్ ను అమలుపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, అభిలాష్, విజయలక్ష్మి, సతీష్ రాజ్, వెంకటేశ్వర్లు, శ్రీను, మీనాకుమారి, విజయ్ కుమార్, నస్రీన్ పాల్గొన్నారు.

త్రిపురారం :ఉద్యోగ,ఉపాధ్యాయులకు శాపంగా వున్న జీఓ 28ను వెంటనే రద్దు చేయాలని పీఆర్టియు అధ్యక్షులు సత్యనారయణ, బంజారా ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ లు డిమాండ్ చేశారు.శుక్రవారం సిపిఎస్ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు మండలంలోని చెన్నైపాలెం ఉన్నత పాఠశాలలో జీఓ28 కాపీలను దహనం చేసి నిరసన తెలిపారు.నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి,ఉపాధ్యాయులు సైదయ్య, శ్రీనివాస్,లక్ష్మి,ఝాన్సి, నరేందర్,విజయలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు ఉపాధ్యాయులు శ్రీను,తిరుపతమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్‌ఓఆర్ చట్టం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

- చట్టాలు మారడం వల్ల వ్యవస్థలు కూలిపోవద్దు
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రస్తుత 2020 రెవెన్యూ (ఆర్ ఓ ఆర్) చట్టం వల్ల కలిగే ఇబ్బందులను తొలహించి రైతులకు ఉపయోగకరమైన చట్టాన్ని తీసుకొచ్చేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్‌ఓఆర్ 2024 చట్టం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు- 2024 ముసాయిదా పై ఏర్పాటు చేసిన సదస్సు, చర్చ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు కలిగే ఇబ్బందులను పరిష్కరించే అవకాశం చట్టంలో ఉండాలని, అలాగే తప్పులు సవరించే అవకాశం చట్టం కల్పించాలని, 2020 లో ఏర్పాటు చేసిన చట్టంలో అప్పీళ్లకు అవకాశం లేదని, కొత్త చట్టంలో వాటికి స్థానం కల్పించడం జరుగుతున్నదని, ఎక్కడైనా పొరపాటు జరిగితే సవరించే అవకాశం సైతం నూతన ప్రతిపాదిత చట్టంలో ఉందని, రానున్న అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలలో కొత్త చట్టాన్ని ప్రవేశపెట్టి అమలులోకి తీసుకొచ్చేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం వేల సంఖ్యలో బోగస్ పాస్ పుస్తకాలు ఉన్నాయని, పాసు పుస్తకాలు ఉన్నవాళ్లకి భూములు లేవని, ఇలాంటివన్ని తొలగించి పారదర్శక చట్టాన్ని తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలట్ మండలం ఎంపిక చేయడం జరిగిందని, చట్టాలు మారడం వల్ల వ్యవస్థలు కూలిపోకూడదని ఆయన అన్నారు. నూతన రెవెన్యూ చట్టంపై అన్ని జిల్లాలలో రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించి కొత్త చట్టం తెచ్చేందుకు కృషి చేయడం జరుగుతున్నదని, కొత్త చట్టం పట్ల చాలామంది అభినందిస్తున్నారని, మార్పులు ,చేర్పులు సూచిస్తున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ



రైతులకు ఇంకా మెరుగైన భూ రికార్డుల విధానాన్ని తీసుకువచ్చేందుకు 2020 చట్టం స్థానంలో 2024 చట్టం తెచ్చే క్రమంలో భాగంగా ఆగస్టు 3 నుండి క్షేత్ర స్థాయిలో సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతున్నదని, రైతులకు నష్టం కలగకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, అందుకే బహిరంగ చర్చను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు, తదితరులతో సూచన సలహాలు తీసుకున్న ఈ సమావేశంలో ముందుగా అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ప్రతిపాదిత రైట్స్ ఆఫ్ రికార్డ్ (ఆర్ ఓ ఆర్)చట్టంపై సమావేశానికి హాజరైన వారందరికీ వివరించారు. అంతేకాక 2020 ఆర్వోఆర్ చట్టం, 2024 ప్రతిపాదిత చట్టాల లోని తేడాలను సైతం వివరించారు. ఈ చర్చా వేదిక లో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత చట్టంలో ఇబ్బందులను సులభంగా పరిష్కరించే పరిష్కారం కొత్త చట్టం ద్వారా అమలవుతుందన్న నమ్మకం తనకుందని, రైతులకు ఇబ్బందులు లేనప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.భూములకు పహానితో సహా కార్డుదారుల జాబితా రూపొందించాలని, కొత్త చట్టంలో భూ సమస్యల పరిష్కారానికి ఒక సమయాన్ని నిర్దేశించాలని, ముసాయిదా చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని, అవసరమైతే కళాజాత బృందాలను ఏర్పాటు చేయాలని విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ సూచించారు.మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపాదిత రెవెన్యూ చట్టంపై సోషల్ మీడియా ద్వారా విస్తృత పరిచయం కల్పించాలని, చట్టం అమలయ్యే లోపు సాధ్యమైనంతగా క్షేత్రస్థాయికి చట్టంలోని విషయాలను తీసుకువెళ్లాలని సూచించారు. ఇంకా పలువురు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. స్థానిక సంస్థల టీ. పూర్ణచంద్ర, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, వివిధ వర్గాల ప్రతినిధులు ఈ చర్చలో పాల్గొన్నారు.

బాలిశెట్టిగూడెంలో డ్రై డే

నవతెలంగాణ-శాలిగౌరారం

గ్రామ పరిధిలోని బాలిశెట్టిగూడెంలో విష జ్వరాలు వస్తున్నాయన్న సమాచారంతో గురువారం డ్రై డే -డ్రై డే సందర్భంగా మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లు గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆయా కాలనీలు తిరుగుతూ పగిలిన కుండలల్లో, టైర్స్ లలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఈ కార్యక్రమం ఎంపీవో పద్మ,, పంచాయతీ కార్యదర్శి విజయ్, ఆరోగ్య సిబ్బంది మొలుగూరి భాస్కర్,టి ఎ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పాడి రైతులకు 75 శాతం సబ్సిడీ పై 120 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాలు జిల్లాలోని పశు సంవర్ధక శాఖకు చెందిన అన్ని సెంటర్ల లో అందుబాటులో ఉన్నాయని జిల్లా పరిషత్ వైద్యాధికారి డాక్టర్ సదానందం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 కిలోల ప్యాక్ పూర్తి ధర రూ.455 కాగా 75 శాతం సబ్సిడీ తో రూ.144 లకు లబిస్తాయని పేర్కొన్నారు. కావున జిల్లాలోని పశుసంపద కలిగిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలోని గుమ్మకొండ కొండల్ రెడ్డి గార్డెన్ లో జరిగిన దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగాల్ రెడ్డి కుమార్తె వివాహానికి,అదేవిధంగా మండల కేంద్రంలోని భారతి గార్డెన్ లో లో జరిగిన ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన బచ్చనగోని లక్ష్మయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనిల్ రెడ్డి,ఎలిమినేటి రవీందర్ రావు,కుంభం శ్రీనివాస్ రెడ్డి,జమ్ముల వెంకటేష్ గౌడ్,బేత వెంకటేష్ యాదవ్,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

దూరవద్యను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఓపెన్ టెన్త్ పాఠశాల దూర విద్యను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమావత్ నాగేశ్వరరావు నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో ప్రవేశం కొరకు అడ్మిషన్లు ప్రారంభమైనమని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో అనేక కారణాలవల్ల ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకోనటువంటి వారందరూ కూడా తిరిగి చదువుకోవడానికి ఓపెన్ స్కూల్ దూర విద్య ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చదువుపై ఆసక్తి ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు పొంది విద్యను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నేనావత్. జాన్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంతరిక్షంలో సైంటిస్టుల ప్రయోగాలు గొప్పవి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

సైన్స్ టెక్నాలజీ అభివృద్ధిలో అంతరిక్షంలో సైంటిస్టులు ప్రవేశపెట్టినటువంటి ప్రయోగాల ఘనత ఎంతో గొప్పదని కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేనావత్, నాగేశ్వరరావు నాయక్ అన్నారు. శుక్రవారం జాతీయ అంతరిక్ష మొదటి సంవత్సర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో భారతదేశం అంతరిక్షంలో సాధించినటువంటి ప్రగతికి సంబంధించినటువంటి ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి వారన్నారు, అనంతరం పాఠశాల విద్యార్థులకు అంతరిక్షంలో భారతదేశం సాధించినటువంటి ప్రగతి పైన విద్యార్థులకు వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలను నిర్వహించిప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులకు అంతరిక్షంలో భారతదేశం సాధించినటువంటి విజయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు రుచికరమైన వంటలు అందించాలి

- చండూరు హైస్కూల్‌లో మధ్యాహ్నం భోజనం తనిఖీ

నవతెలంగాణ-చండూరు

విద్యార్థులకు,రుచికరమైన,సంతృప్తికరమైన భోజనాన్ని అందించాలని నల్లగొండ జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి రాజశేఖర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులుకి సూచించారు. శుక్రవారం చండూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజనానికి తనిఖీ చేశారు. అనంతరం భోజనం చేసి అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. కోడిగుడ్ల పంపిణీ, భోజనం నిర్వహణ,ఇతర వసతుల వివరాలను హెడ్మాస్టర్ ఎడ్ల బిక్షం, ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి సెంటర్ ను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. కూరగాయలు శుభ్రత పాటించాలి అన్నారు. వంట చేసే



సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల సివిల్ సప్లై అధికారులు జ్యోత్స్న,స్వామి, టెక్నికల్ అధికారి పులిసింగ్ పాల్గొన్నారు.



జ్వర సర్వేపై పునర్ సమీక్ష

నవతెలంగాణ-నల్లగొండక్లాక్‌టవర్

జ్వర సర్వేపై జిల్లా వైద్య , ఆరోగ్య అధికారి పుట్ల శ్రీనివాస్ శుక్రవారం వైద్య అధికారులకు పునర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రోగ్రాం అధికారులకు, మెడికల్ అధికారులకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసారు. అదే విధంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ రక్త పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వైద్య అధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-పెద్దవూర

విద్యుత్ షాక్‌తో గేదె మృతిచెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల లోని కుంకుడు చెట్టు పంచాయతీ పరిధిలో ని తూర్పు పూలగూడెం గ్రామానికి చెందిన కట్ల చంద్రయ్య గేదే మేసుకుంటూ వెళ్లి పొలం వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్‌కు తగిలింది.కరెంటు సప్లై కావడం తో గేదే మృతి చెందినది.అప్పు చేసి రూ.70వేలకు గేదెను ఈ మధ్య కొన్నట్టు రైతు తెలిపాడు. విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్ వేయకే ఈ ఘటన జరిగిందని రైతు తెలిపాడు.



రాళ్లతో దాడులు సరికావు

నవతెలంగాణ-నల్లగొండ క్లాక్‌టవర్

నల్గొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీను మాట్లా డుతు... గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పార్టీ తలపెట్టిన రైతు ధర్నాకు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ రైతుల పక్షాన నిలబడి ప్రతి రైతుకు షరతుల్లేకుండా లేకుండా రుణమాఫీ చేయాలని ప్రసంగిస్తుండగా ఒక్కసారి కాంగ్రెస్ అల్లరి మూకలు బిఆర్ఎస్ ధర్నా శిబిరంపై రాళ్లతో దాడి చేయడం సరికాదు. అదే మాదిరిగా ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు తావులేదు అని తెలిపారు ఈ దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో చల్ల కోటేష్ యాదవ్ సురేష్,,సతీష్,శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ మట్టచెన్నయ్యగౌడ్‌కు గురుబ్రహ్మ అవార్డు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

శ్రీకృష్ణ వేణి హై స్కూల్ ఎల్లారెడ్డిగూడెం కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నయ్యగౌడ్‌ని సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు విద్యారంగంలో చేస్తున్న విశిష్ట సేవలకుగాను గురుబ్రహ్మ అవార్డును శుక్రవారం ప్రధానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సేమ్స్ ప్రెసిడెంట్ ఆర్ సి రెడ్డి, ట్ర స్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


బిజినెస్

హ్యుందాయ్ నుంచి అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్

న్యూఢిల్లీ : హ్యుందాయ్ మోటార్ ఇండియా అల్కజార్‌లో సరికొత్త ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను సెప్టెంబర్ 9న విడుదల చేయనున్నట్లు తెలిపింది. 1.5 టర్బో జీడీఐ పెట్రోల్, 1.5 యూ2 సీఆర్‌డీఐ డీజిల్ ఇంజిన్ వేరియంట్లలో అల్కజార్ ఫేస్‌లిఫ్ట్ లభించనుందని తెలిపింది. ఈ ఇంజిన్ గరిష్టంగా 158 బిహెచ్‌పీ విద్యుత్, 253 ఎన్‌ఎం టార్క్ వెలువరిస్తుందని పేర్కొంది. ఈ వాహనానికి ముందస్తు బుకింగ్‌లను స్వీకరిస్తున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. రూ.25,000 చెల్లించి కొనుగోలుదార్లు కొత్త అల్కజార్‌ను బుక్ చేసుకోవచ్చని పేర్కొంది.

తప్పు పట్టకుండా ఉక్కుకు లోహపు పూత

మార్కెట్‌లోకి ఏఎం, పీఎస్ ఆప్టిగల్



హైదరాబాద్ : ప్రముఖ ఉక్కు తయారీదారులైన ఆర్సెలార్ మిట్టల్ (ఎఎం), నిప్పన్ స్టీల్ (ఎన్ఎస్) సంస్థలు సంయుక్తగా కలర్ కోటెడ్ స్టీల్ బ్రాండ్ 'ఆప్టిగల్‌ను ఆవిష్కరించాయి. జింక్, అల్యూమినియం, మెగ్నీషియం లోహ పూతతో దీన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నాయి. ఈ హై-ఎండ్ వాల్యూ యాడెడ్ స్టీల్ 'ఆప్టిగల్' - ఆర్సెలర్ మిట్టల్ యూరోప్ పేటెంట్ బ్రాండ్ అని తెలిపాయి. దేశంలో తొలిసారి ఎఎం, ఎన్ఎస్ ఇండియా ద్వారా పంపిణీ చేయబోతున్నట్లు ఆ సంస్థ సీఈఓ దిలీప్ ఊమెన్ తెలిపారు. మేక్ ఇన్ ఇండియా నినాదానికి అనుగుణంగా దీనిని తీర్చిదిద్దామన్నారు.

హైదరాబాద్ కనెక్ట్ నిర్వహించిన పేఓనీర్

హైదరాబాద్ : ఫైనాన్షియల్ టెక్నాలజీ కంపెనీ పేఓనీర్ తన ఐదో పేఓనీర్ వీఐపీ కనెక్ట్‌ను హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో నిర్వహించింది. ప్రపంచంలోని చిన్న మధ్యతరహా వ్యాపార సంస్థలు (ఎస్‌ఎంబిలు) లావాదేవీలు నడపడానికి, వ్యాపారం చేయడానికి, అంతర్జాతీయంగా ఎదిగేందుకు తాము మద్దతునిస్తున్నట్లు పేఓనీర్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ సిసోడియా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 60 మంది తమ నెట్‌వర్క్ పెంచుకుని, ఇన్‌సైట్లు పొంది, తమ వ్యాపారాలను అంతర్జాతీయంగా విస్తరించేందుకు వ్యూహాలు నేర్చుకున్నారన్నారు. గ్లోబల్ స్టార్టప్‌ల్లో హైదరాబాద్ 19వ స్థానంలో నిలిచిందన్నారు.

జీఆర్‌ఎం ఓవర్సీస్‌కు సల్మాన్ ప్రచారం



న్యూఢిల్లీ : ఎఫ్‌ఎంసీజీ కంపెనీ జీఆర్‌ఎం ఓవర్‌సీస్ లిమిటెడ్ తన బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను నియమించుకున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. తమ సంస్థ 10ఎక్స్ బాస్మతి రైస్, 10ఎక్స్ వీట్ ఫ్లోర్ (అట్టా)కు సల్మాన్ ప్రచారం కల్పించనున్నారని జీఆర్‌ఎం ఓవర్‌సీస్ ఎండీ అతుల్ గార్గ్ తెలిపారు. సల్మాన్‌తో ప్రచారం దేశంలోని అన్ని ప్రాంతాల వరకు, మధ్యప్రాచ్యం వంటి కీలక ఎగుమతి మార్కెట్‌లను మరింత అందిపుచ్చుకోవడానికి వీలుందన్నారు.

గ్రేసియాతో పటిష్టంగా మిరప మొలకలు

గోద్రెజ్ ఆగ్రోవెట్ వెల్లడి

నవతెలంగాణ : గ్రేసియాతో శుద్ధి చేసిన మిరప మొలకలు పటిష్టంగా, ఆరోగ్యంగా ఉంటాయని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్‌కె తెలిపారు. సరైన సమయంలో, సరైన పరిమాణంలో గ్రేసియాను వినియోగించటం ద్వారా, నర్సరీ యజమానులు పొలాల్లో మెరుగైన నాట్ల కోసం తెగులు లేని నారును పొందవచ్చన్నారు. దేశం మొత్తం సుగంధ ద్రవ్యాల ఎగుమతుల్లో 42శాతంగా ఉన్న మిరప పంటలు రైతుల అభ్యున్నతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. గ్రేసియా తెగుళ్ళ, పర్యావరణ ఒత్తిళ్లకు మరింత నిరోధకతను కలిగి ఉన్న ఆరోగ్యకరమైన నారును అందిస్తుందన్నారు.

జడ్చర్లలో పిడిలైట్ రాఫ్ కొత్త తయారీ కేంద్రం

నవతెలంగాణ : పిడిలైట్ ఇండస్ట్రీస్ నుండి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలోని జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలిపింది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఈశాన్య కర్నాటక మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుందని పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియం ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకోనున్నామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

సామ్‌సంగ్ నుంచి

పది ఏఐ శ్రేణి వాషింగ్ మెషీన్‌లు

గూర్‌గావ్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఏఐ ఆధారిత 10 రకాల వాషింగ్ మెషీన్‌లను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఈ నెలాఖరులో విడుదల చేయబోతున్న దాని రాబోయే ఫ్రంట్-లోడ్ ఎఐ పవర్డ్ వాషింగ్ మెషీన్ కోసం ఇటీవల టీజర్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. అద్భుతమైన మేడ్ ఇన్ ఇండియా శ్రేణి దేశీయ లాండ్రీ మార్కెట్‌లో గేమ్ ఛేంజర్‌గా ఉంటుందని భావిస్తున్నామని ఆ సంస్థ పేర్కొంది.

క్లారిటీ సిరీస్ ను లాంచ్ చేసిన బౌల్ట్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో నెంబర్ వన్ రేటెడ్ ఆడియో బ్రాండ్ గా గుర్తింపు తెచ్చుకున్న కంపెనీ బౌల్ట్, ఇప్పటికే ఎన్నో అద్భుతమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించిన బౌల్ట్... ఆడియ టెక్నాలజీలో అందరికంటే ముందంజలో ఉంది. దీంతో ఇప్పుడు మరోసారి తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు సిద్ధమైన బౌల్ట్.... తాజాగా టైలర్ మేడ్ టీడబ్ల్యూఎస్ క్లారిటీ 1 మరియు 3 ని లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ లాంచ్ ద్వారా డిజైన్ మరియు ఆడియో టెక్నాలజీలో సరికొత్త బెంచ్ మార్క్ ని సెట్ చేయాలని భావిస్తోంది.

68వ సంవత్సరాల అనుభవాన్ని ప్రదర్శిస్తున్న డ్యూరోప్లై

నవతెలంగాణ-హైదరాబాద్ : డ్యూరోప్లై, ప్రముఖ ప్లైవుడ్ ప్లేయర్‌లలో అత్యంత గొప్ప వారసత్వం గలది, రాబోయే మేట్ సియ 2024లో తన అద్భుతమైన 68వ సంవత్సరం వారసత్వాన్ని అందిస్తూ అందమైన ఇంటి ఇంటీరియర్‌లను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది. డ్యూరోప్లై దాని అగ్రశ్రేణి ప్లైవుడ్, వెనీర్లు, డోర్లు బ్లాక్‌బోర్డ్‌ల శ్రేణితో కస్టమర్-కేంద్రీకృతఆవిష్కరణకు సంబంధించిన గొప్ప వారసత్వాన్ని ప్రదర్శిస్తోంది. మేట్ సియ అనేది భారతదేశపు అతిపెద్ద నిర్మాణ సామగ్రి ప్రదర్శన, ఆగస్ట్ 22-25, 2024న యశోభూమి ద్వారక, న్యూఢిల్లీలో జరుగుతుంది, బిల్డింగ్ మెటీరియల్స్ పరిశ్రమలోని సంస్థలన్నింటినీ ఒకే పైకప్పు క్రిందకు తీసుకువస్తుంది. అత్యుత్తమ నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందిన డ్యూరోప్లై, ప్రదర్శనలో ప్రసిద్ధి చెందిన, గౌరవప్రదమైన అత్యంత ప్రజాదరణ గల సంస్థగా ఎదిగింది, టాప్ ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు, బిల్డర్లు ఛానెల్ భాగస్వాములు దీన్ని సందర్శిస్తారు.

ఆపరేషన్ హైడ్రా

- దూకుడుగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలు
- వణికిపోతున్న రియల్టర్లు, అక్రమార్కులు
- చిన్న, మధ్యతరగతిపైనా కొరడా !
- సత్ఫలితాలిచ్చేనా ?

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

హైడ్రా...హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్..రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సంస్థ. ప్రభుత్వ చెరువులు, నాళాలు, రోడ్లు, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణే లక్ష్యంగా రేవంత్ ప్రభుత్వం రంగంలోకి తీసుకొచ్చిన వ్యవస్థ. దీనికి సీనియర్ ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్‌ను కమిషనర్‌గా సర్కారు నియమించింది. అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం చట్టం రూపంలో బయటకొచ్చిన ఈ హైడ్రా ఇప్పుడు హైదరాబాద్ రాజధానితోపాటు హెచ్‌ఎండీఏ పరిధిలోనూ సంచలనాలను సృష్టిస్తున్నది. ఏండ్లుగా అక్రమార్కులు, కబ్జాదారుల చెరలో చిక్కుకున్న చెరువులు, నాళాలు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కవచంగా హైడ్రా అడుగులేస్తున్నది. వీరు, వారు కాదు ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తే కొరడా తప్పదని ఆ సంస్థ చర్యలే స్పష్టం చేస్తున్నాయి. వచ్చిరాగానే దూకుడును ప్రదర్శిస్తున్నది. చిన్న , పెద్దా అని లేకుండా వేగంగా చర్యలు తీసుకుంటున్నది. చెరువులు, నాళాలను ఆక్రమించినా, బఫర్ జోన్‌ను అతిక్రమించి భవనాలు కట్టినా హైడ్రా నుంచి తప్పించుకోలేరని కమిషనర్ రంగనాథ్ అంటున్నారు. ఆయన గ్రేటర్ హైదరాబాద్, హెచ్‌ఎండీఏ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పటికే ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, రియల్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న హైడ్రా, రానురాను తన విశ్వరూపాన్ని ప్రదర్శించే అవకాశం లేకపోలేదని సమాచారం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, రెవెన్యూ, పోలీసు అధికారుల సమన్వయంతో హైడ్రా పనిచేస్తున్నది. ఇప్పటికే గండిపేట, మణికొండ, అమీన్‌పూర్, ఉప్పల్, రాజేంద్రనగర్, శివరాంపల్లి, శాస్త్రిపురం, గురు బ్రహ్మనగర్, మదీనగూడ, గాజులరామారం తదితర ప్రాంతాల్లో హైడ్రా కొరడా ఝులిపించింది. అక్రమంగా నిర్మించిన భవనాలను ప్రత్యేకమైన భారీ యంత్రాలతో నేలమట్టం చేస్తున్నది. ఎఫ్‌టీఎల్ పరిధి దాటి చెరువుల్లో చేసిన నిర్మాణాలను కుప్పకూలుస్తున్నది. ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులను సైతం లెక్కచేయకుండా చట్టమే పరమావధిగా ముందుకు నడుస్తున్నది. అడ్డుతగిలిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, మహ్మద్ మెహబీన్‌పై కేసులు పెట్టింది. తద్వారా అక్రమార్కులను వదిలేది లేదని స్పష్టం చేసింది.



శివారుల్లో..

రాజధాని శివారు ప్రాంతాల్లో గత 10 నుంచి 15 సంవత్సరాలుగా ఫాంహౌజ్ సంస్కృతి భారీగా పెరిగింది. వీటి నిర్మాణం కోసం పక్కనున్న సర్కారు భూమి, లేదా అసైన్డ్ భూములను తమలో కలిపేసుకున్న పలుకుబడి కలిగిన ఎంతో మంది పెద్దలు ఉన్నారు. అంతెందుకు శివారుల్లోని ప్రతి ఇంజినీరింగ్ కాలేజీలో అసైన్డ్ భూములను నిబంధనలకు విరుద్ధంగా కోనేసుకోవడం, ఎస్సీ, ఎస్టీలను బెదిరించడం, కొంత మొత్తం చెల్లించి కలిపేసుకోవడం జరిగాయి. ఇందులో పెద్దపెద్ద నేతల ప్రమేయం ఉందనేది కాదనలేని సత్యం. వీటిపై హైడ్రా ఏం చేస్తుందనేది వేచి చూడాల్సిందే.

జన్వాడ..

ఒకవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుకు జన్వాడలో మార్గదర్శకాలకు విరుద్ధంగా ఫాంహౌజ్ ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండించారు. తాను లీజుకు తీసుకున్నానని చెప్పారు. అయితే కేటీఆర్ భార్య శైలీమ పేరుతో ఆ ఫాంహౌజ్ ఉందనే ధృవపత్రాలు సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. మరోవైపు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీద విమర్శలు వచ్చాయి. దానికి ఆయన స్పందిస్తూ తన ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించలేదన్నారు .అది నా ఇల్లు కాదనీ, తన కుమారుడిదనీ, అయినా నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే హైడ్రా అధికారులు కూల్చేయవచ్చని స్పష్టం చేశారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరుతో ఎమ్మెల్యే దానం నాగేందర్ అసహనానికి గురయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతానని చెబుతున్నారు. వీరే కాకుండా అంతర్గతంగా హైడ్రా కూల్చివేతల విషయంలో సీఎం రేవంత్‌ను కలిసేందుకు సెలబ్రిటీలు, బడా పారిశ్రామిక వేత్తలు ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. సీఎం అపాయింట్‌మెంట్ కోసం ప్రతిరోజూ ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. కాగా హైడ్రా విషయంలో తామేమీ చేయలేమనే సంకేతాలను సీఎం పేషీ పంపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం.

ఇబ్బందుల్లో పేద, మధ్యతరగతి

హైడ్రా లక్ష్యం సరైనదే అయినా పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర రాజధానితోపాటు శివారు ప్రాంతాల్లో ఉపాధి, ఇతర అవసరాల కోసం నగరానికి వలస వచ్చిన పేదలు, మధ్యతరగతి ప్రజలు భారీగానే ఉన్నారు. అక్కడక్కడా ఇండ్లు కట్టుకుని పనిచేసుకుంటూ బతుకు తున్నారు. ప్రస్తుతం హైడ్రా దూకుడు మూలంగా చిన్న, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతున్నది. వీరి పట్ల కఠినంగా వ్యవహరించొద్దని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షులు పద్మనాభయ్య సర్కారుకు విజ్ఞప్తి చేశారు. చట్టం మంచిదేననీ, అక్రమంగా వ్యవహరించిన బడా బిల్డర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల పట్ల కొరడా వేయాల్సిందేనని అంటున్నారు. చెరువులు, నాళాలు, రోడ్లను ఆక్రమించిన వారిని వదలకూడదని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుండా గతంలో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అనుమతులిచ్చిన ఇండ్లనూ కూల్చివేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీనిపై సర్కారు అప్రమత్తంగా ఉండాలనే డిమాండ్ ముందుకు వస్తున్నది.

ప్రత్యేక వ్యవస్థ

హైడ్రాను ప్రత్యేక వ్యవస్థగా తీర్చిదిద్దే ఆలోచనతోనే సర్కారు చట్టం చేసింది. 2500 చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పనిచేస్తున్నది. 3500 మంది సిబ్బందిని సర్కారు కేటాయించింది. 72 ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. భారీ యంత్రాలను హైడ్రాకు సమకూర్చింది. 259 మంది అధికారులు బాధ్యతల్లో ఉన్నారు. త్వరలో హైడ్రా కోసం ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజధానితోపాటు చుట్టుతా దాదాపు 1728 చెరువులు ఉండాలి. ఇందులో 1000 చెరువులు మాయమయ్యాయి. కేవలం 700 చెరువులు మిగిలాయి. వీటిపై హైడ్రా ప్రత్యేక దృష్టిని సారించింది. నాళాలు, చెరువుల ఆక్రమణకు సంబంధించి సుప్రంకోర్టు తీర్పులు సైతం ఉన్న సంగతి తెలిసిందే. పరిపాలనా సంస్కరణలో భాగంగా రేవంత్ సర్కారు హైడ్రాను ఉనికిలోకి తెచ్చింది.

'ఫార్మా'లో మరో ప్రమాదం

విశాఖ కలెక్టరేట్ : అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో ఘోర ప్రమాదం జరిగి 48 గంటల గడవక ముందే ఇదే జిల్లాలోని పరవాడ మండలంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలో మరో ప్రమాదం గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత చోటుచేసుకుంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ కెమికల్ లీకవడంతో మంటల వ్యాపించి నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు, విజయనగరం జిల్లాకు చెందిన ఒకరు తీవ్ర ఉన్నాయి. వారిని విశాఖలోని ఇండస్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తోటి కార్మికుల కథనం ప్రకారం... సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ ఫార్మా కంపెనీలోని బి-బ్లాక్ ఒకటో ఫ్లోర్‌లో ఆరు కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన రియాక్టర్ ఉంది. దీనిలోకి కెమికల్ నింపి ఛార్జింగ్ చేస్తున్నప్పుడు మ్యాన్‌హోల్ నుంచి కెమికల్ లీకవడంతో మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో సి-షిప్టు డ్యూటీలో ఉన్న షిఫ్టు ఇన్‌ఛార్జి విజయనగరానికి చెందిన కొవ్వాడ సూర్యనారాయణ, జార్ఖండ్‌కు చెందిన హెల్పర్లు రొయా అంగారియా, వైబన్ కొరా, లాలొసింగ్ తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కోరాకు 90 శాతం గాయాలవ్వడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉంది. ప్రస్తుతం వీరంతా విశాఖలోని ఇండస్ ఆస్పతిలో చికిత్స పొందుతున్నారు. వరుస ప్రమాదాల నేపథ్యంలో ఫార్మా కార్మికులు, ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. సినర్జిన్ యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్స్ కంపెనీ ఎటువంటి భద్రతా చర్యలూ కార్మికులకు కల్పించకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. పరవాడ సిఐ బాలసూర్యారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలాన్ని అనకాపల్లి ఎంపీ సిఎం.రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్‌పి దీపిక, పెందుర్తి ఎమ్మెల్యే పంచర్ల రమేష్ బాబు పరిశీలించారు.


ఇండస్ ఆస్పత్రిలో క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న హోం మంత్రి అనిత

బాధితులకు మెరుగైన చికిత్స : హోం మంత్రి అనిత

ప్రమాదంలో గాయపడి ఇండస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తామన్నారు. పరిశ్రమల నిర్వాహకులతో, అధికారులతో త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

సమగ్ర విచారణ జరపాలి : సీపీఐ(ఎం), సీఐటీయూ

ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, కోశాధికారి వివి.శ్రీనివాస రావులతో కలిసి ఘటనాస్థలాన్ని సందర్శించారు. లోకనాథం మాట్లాడుతూ గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. 24 గంటల్లో రెండు ఘటనలు జరిగాయంటే కంపెనీల యాజమాన్యాలు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయో అర్థమవుతోందని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటించడంలో ఫార్మా కంపెనీలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు.

అమెరికా అధ్యక్ష నామినేషన్‌ను ఆమోదించిన కమలాహారిస్

వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ డెమోక్రటిక్ పార్టీ 2024 అధ్యక్ష నామినేషన్‌ను అధికారికంగా ఆమోదించారు.



వయోభారంతో వచ్చిన సమస్యల కారణంగా సతమతమవుతున్న ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ సొంత పార్టీ నుంచి వ్యతిరేకత రావడంతో పోటీ నుంచి తప్పుకుని, కమలా హారిస్‌ను తన వారసురాలిగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కమలా హారిస్ గెలుపొందితే.. అమెరికా అధ్యక్షురాలిగా ఎన్నికైన మొదటి మహిళ కానున్నారు.

చికాగోలో సోమవారం నుండి ప్రారంభమైన డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్ గురువారంతో ముగిసింది. పార్టీ ప్రతినిధులు, అధికారుల హర్షధ్వానాల మధ్య .. పార్టీ, లింగం, జాతితో సంబంధం లేకుండా ప్రతి అమెరికన్ తరఫున అమెరికా అధ్యక్షురాలిగా మీ నామినేషన్‌ను తాను ఆమోదిస్తున్నానని అన్నారు. అమెరికన్లందరినీ ఏకం చేస్తానని, అమెరికా భవిష్యత్తు కోసం పోరాడతానని ప్రతిజ్ఞ చేశారు.

ఈ ఎన్నికలు.. మన దేశానికి గతంలోని ద్వేషం, విభజన యుద్ధాలను అధిగమించడానికి అమూల్యమైన, అనూహ్యమైన అవకాశాలను అందించాయని అన్నారు. ఏదైనా పార్టీ లేదా వర్గానికి చెందిన సభ్యులుగా కాకుండా అమెరికన్లుగా కొత్త మార్గాన్ని రూపొందించడానికి ఒక అవకాశమని హారిస్ అన్నారు.

తన ప్రత్యర్థి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్‌పై విరుచుకుపడ్డారు. దేశాన్ని వెనక్కు తీసుకువెళ్లేందుకు యత్నిస్తున్నారని అన్నారు.

కుర్స్క్ ప్రాంతంపై

ఉక్రేనియన్ దాడి 'తప్పు'

నాటో సభ్యదేశం

రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ చొరబాటును హంగేరీ ఆమోదించదు. ఎందుకంటే బుడాపెస్ట్‌లోని ప్రభుత్వం "శాంతికి అనుకూలమైనది" అని హంగేరియన్ ప్రధాన మంత్రి కార్యాలయ అధిపతి గెర్గెలీ గులియాస్ చెప్పాడు. గురువారం మీడియాతో మాట్లాడున్న సందర్భంగా కొనసాగుతున్న ఉక్రేనియన్ దాడిపై హంగేరియన్ అధికారి గులియాస్ అలా వ్యాఖ్యానించాడు. "ఉక్రెయిన్ డిఫెండింగ్ మాత్రమే కాదు, దాడి కూడా చేస్తోంది. మేము కాల్పుల విరమణ, శాంతిని కోరుకుంటున్నాము" అని గులియాస్ అన్నాడు. మాస్కో, కీవ్‌ల మధ్య వివాదం దౌత్యపరమైన పరిష్కారానికి మార్గంలో ఎటువంటి అడ్డంకినైనా హంగరీ అంగీకరించదని ఆయన చెప్పాడు.

కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రేనియన్ చొరబాటుపై గులియాస్ ప్రకటన యూరోపియన్ యూనియన్ మరియు నాటోలోని ఇతర అధికారుల వైఖరికి పూర్తి విరుద్ధంగా ఉంది. నాటో కూటమి అగ్ర దౌత్యవేత్త, జోసెప్ బోరెల్, అతను గత వారం ఉక్రేనియన్ విదేశాంగ మంత్రి డిమిత్రి కులేబాతో సమావేశమైనప్పుడు "ఉక్రేనియన్ ప్రజల పోరాటానికి యూరోపియన్ యూనియన్ పూర్తి మద్దతును పునరుద్ఘాటించారు" అని చెప్పాడు. "ఉక్రెయిన్‌కు ఆత్మరక్షణ హక్కు ఉంది, వారు కుర్స్క్‌లో తమ ఆపరేషన్ చేయగలరని స్పష్టంగా ఉంది" అని ఫిన్నిష్ ప్రధాన మంత్రి పెట్టెరి ఓర్పో నొక్కిచెప్పాడు. అయితే ఎస్టోనియన్ ప్రధాన మంత్రి క్రిస్టెన్ మిచల్ దాడిలో పాల్గొన్న ఉక్రేనియన్ దళాలకు శుభాకాంక్షలు తెలిపాడు.

ఫిబ్రవరి 2022లో రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం తీవ్రతరం అయినప్పటి నుంచి హంగేరీ తటస్థ వైఖరిని అవలంబించింది. ఇది కీవ్‌కు మానవతా సహాయం అందించింది. కానీ



ఆయుధాలను పంపడానికి నిరాకరించింది. ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలను తన భూభాగం ద్వారా సైనిక సామాగ్రిని రవాణా చేయడానికి లేదా ఉక్రేనియన్ దళాలకు శిక్షణ ఇవ్వడానికి నిరాకరించింది. వాషింగ్టన్, బ్రస్సెల్స్ నుంచి బలమైన ఒత్తిడి ఉన్నప్పటికీ విక్టర్ ఓర్బన్ ప్రభుత్వం యూరోపియన్ యూనియన్ ఆంక్షలను విమర్శించింది. అవి రష్యా కంటే కూటమిని ఎక్కువగా దెబ్బతీశాయని విక్టర్ ఓర్బన్ వాదించాడు. మాస్కో వివాదం అంతటా కీవ్‌తో సంభాషణకు సంసిద్ధతను పదేపదే వినిపించింది. అయితే, కుర్స్క్ ప్రాంతంలోకి చొరబాటు ప్రారంభించిన కొద్దిసేపటికే ఉక్రెయిన్‌తో చర్చల గురించి మాట్లాడలేమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నొక్కి చెప్పాడు.

ఆగస్టు 6న కుర్స్క్ ప్రాంతంలో చొరబాటు ప్రారంభమైనప్పటి నుంచి ఉక్రెయిన్ ఇప్పటికే 4,700 మంది సైనికులను, 68 ట్యాంకులు, 53 సాయుధ సిబ్బంది క్యారియర్‌లతో సహా అనేక వందల యూనిట్ల సైనిక పరికరాలను కోల్పోయిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది.

ఈజిప్ట్ హమాస్-ఇజ్రాయిల్ కాల్పుల విరమణ చర్చల

కొత్త రౌండ్‌ను నిర్వహిస్తోంది

రాయిటర్స్

గాజా కాల్పుల విరమణ ప్రతిపాదనపై చర్చల కోసం ఈజిప్ట్ అమెరికా, ఇజ్రాయిల్ ప్రతినిధులకు ఆతిథ్యం ఇస్తోందని రాయిటర్స్ గురువారం నివేదించింది. గాజాలో పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్‌ను నిర్మూలించేందుకు ఇజ్రాయిల్ అక్టోబర్ నుంచి పోరాడుతోంది. చర్చలు గురువారంనాడు ఈజిప్ట్ రాజధాని కైరోలో ప్రారంభమయ్యాయి. మే నుంచి ఇజ్రాయిల్ దళాలు ఆక్రమించిన గాజాతో ఈజిప్ట్ సరిహద్దు వెంబడి భద్రత కల్పించే ప్రణాళికలపై అధికారులు రాజీ కోరుతున్నారు. గాజా రెండు ఈజిప్టు భద్రతా వనరులను ఉదహరించింది. "తాకట్టు మార్పిడి ఒప్పందం కోసం చర్చలను కొనసాగించే లక్ష్యంతో ఇజ్రాయిల్ భద్రతా ప్రతినిధి బృందం కైరోకు చేరుకుంది" అని ఇజ్రాయిల్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్ కాన్ కూడా నివేదించింది.

అక్టోబర్‌లో దక్షిణ ఇజ్రాయిల్‌లోకి హమాస్ ఆకస్మిక చొరబాటును ప్రారంభించిన తర్వాత శత్రుత్వాలు చెలరేగాయి. ఆ ఘర్షణలో దాదాపు 1,200 మంది ఇజ్రాయిలీ పౌరులు మరణించారు. హమాస్ మిలిటెంట్లు మరో 200 మందిని బందీలుగా పట్టుకున్నారు. పాలస్తీనా ఆరోగ్య అధికారులు ప్రకారం గాజాలో ఇజ్రాయిల్ సైన్యం క్రూరమైన ప్రతిస్పందన ఫలితంగా 40,000 మందికి పైగా పాలస్తీనా ప్రజలు



మరణించారు. 92,000 మందికి పైగా గాయపడ్డారు. పోరాడుతున్న వర్గాలను ఒక సంధి ఒప్పందానికి తీసుకు రావడానికి, ఇజ్రాయిల్ బందీలు, పాలస్తీనా ఖైదీలను విడుదల చేయడానికి చర్చలలో ఈజిప్ట్, యునైటెడ్ స్టేట్స్, ఖతార్‌లతో పాటు నెలల తరబడి మధ్యవర్తిగా పనిచేసింది.

గత వారం ఖతార్ రాజధాని దోహాలో చర్చలు ముగిసిన తర్వాత కొత్త రౌండ్ సమావేశాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయి. ఇక్కడ అమెరికా పది నెలల సంఘర్షణను ముగించడానికి "చివరి వంతెన ప్రతిపాదన" అని పిలిచింది. పశ్చిమ జెరూసలేంలో సోమవారం ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో గంటల తరబడి చర్చలు జరిపిన తర్వాత ఇజ్రాయిల్ నాయకుడు ఈ ప్రతిపాదనను ఆమోదించినట్టు విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ప్రకటించాడు. చర్చలకు హాజరుకాని హమాస్, "నెట్జారిమ్ జంక్షన్, రఫా క్రాసింగ్, ఫిలడెల్ఫీ కారిడార్ ఆక్రమణను కొనసాగించాలని అతని పట్టుదలతో సహా" నెతన్యాహు షరతులకు అనుగుణంగా ఉందని పేర్కొంటూ ప్రణాళికను తిరస్కరించింది.

ఈజిప్ట్, గాజాలను కలిపే ఫిలడెల్ఫీ కారిడార్ నుంచి ఇజ్రాయిల్ దళాలు ఉపసంహరించుకోవాలని కైరో, హమాస్ డిమాండ్ చేస్తున్నాయి. ఇజ్రాయిల్ ఉత్తర ఆఫ్రికా దేశం నుంచి ఆయుధాలను అక్రమంగా రవాణా చేయడానికి మిలిటెంట్ గ్రూప్ ఉపయోగిస్తుందని పేర్కొన్న కీలక మార్గం. ముట్టడి చేయబడిన పాలస్తీనియన్ గాజా ఎన్‌క్లేవ్‌లోకి మానవతా సహాయం అందించటానికి ఇది ఒక ప్రధాన ప్రవేశ స్థానం. స్మగ్లింగ్ మార్గాలను మూసివేసినట్టు ఈజిప్టు ప్రభుత్వం చెబుతోంది. అయితే నెతన్యాహు అక్కడ దళాలను కొనసాగించాలని పట్టుపడుతున్నాడు. శాంతి చర్చలలో పాల్గొన్న ఒక అనామక దౌత్యవేత్తను ఉదహరిస్తూ, మధ్యవర్తులు "నెతన్యాహుపై ఒత్తిడి తీసుకువస్తేనే ఒక ఒప్పందానికి రావటానికి కుదురు తుందని గురువారం ఆలస్యంగా కాన్ న్యూస్ పేర్కొంది.